మన సమగ్ర ప్రజావాణి

RNI NO:TGTEL/25/A5443

తెలుగు డైలీ

MANA SAMAGRA PRAJAVANI TELUGU DAILY

| రాజన్న సిరిసిల్ల | శనివారం | 25.04.2026 | సంపుటి : 01 | సంచిక : 109 | పేజీలు : 12 | వెల : 2/- |
|---|---|---|---|---|---|---|
| RAJANNA SIRICILLA | SATURDAY | 25.04.2026 | Volume : 01 | Issue : 109 | Pages : 12 | Cost : 2/- |







# చర్చలతోనే పరిష్కారం..

## ప్రాణాలు తీసుకోవద్దు: ఆర్టీసీ నేతలతో భట్టి విక్రమార్క

**మంత్రుల బృందంతో జేఏసీ నేతల భేటీ**

**డ్రైవర్ శంకర్ గౌడ్ మృతి పట్ల సంతాపం వ్యక్తం చేసిన మల్లు భట్టి**

**ఆర్టీసీ కార్మికుల సమస్యలను పరిష్కరిస్తామని హామీ**



**హైదరాబాద్,ఏప్రిల్24 :** ఆర్టీసీ డ్రైవర్ శంకర్ గౌడ్ మృతి పై తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. సచివాలయంలో మంత్రుల బృందంతో కలిసి జేఏసీ నేతలతో భేటీ అయిన ఆయన, సమస్యలు ఎంత క్లిష్టమైనా చర్చల ద్వారానే పరిష్కరించుకోవాలని, ప్రాణాలు తీసుకోవడం సరైన నిర్ణయం కాదని హితవు పలికారు. ఇది మనందరి 'ప్రజా ప్రభుత్వం' అని, ఎవరినీ శత్రువులుగా చూసే స్వభావం తమకు లేదని స్పష్టం చేశారు. **మిగతాది 2లో...**

# హుగ్లీ నదిలో ప్రధాని విహారం

## బెంగాలీల్లో గంగానదికి ప్రత్యేకత ఉంది

## ఎక్స్ వేదికగా ఫోటోలు పంచుకున్న మోడీ



**కోల్‌కతా,ఏప్రిల్24 :** ప్రధాని నరేంద్ర మోదీ పశ్చిమ బెంగాల్లో పర్యటిస్తున్నారు. శుక్రవారం కోల్‌కతాలోని హుగ్లీ నదిలో బోట్ రైడ్‌కు వెళ్లారు. ఈ సందర్భంగా కెమెరాను చేతపట్టి నది అందాలను క్లిక్‌మనిపించారు. దీనికి సంబంధించిన ఫొటోలను ఆయన ఎక్స్‌లో పంచుకున్నారు. హుగ్లీ నది బెంగాల్ సంస్కృతితో ముడిపడి ఉందని మోదీ పేర్కొన్నారు. బెంగాలీల జీవితాల్లో గంగానదికి ఒక ప్రత్యేక స్థానం ఉందని, దాని జలాలు ఒక ప్రాచీన నాగరికత స్ఫూర్తిని మోసుకెళ్తాయన్నారు. ఉదయం హుగ్లీ నది తీరంలో కొంత సమయం**మిగతాది 2లో...**

# బీజేపీలోకి రాఘవ్ చద్దా

## ఆమ్ ఆద్మీ పార్టీకి గట్టి ఎదురుదెబ్బ..

**మూడింట రెండొంతుల మంది ఆప్ రాజ్యసభ ఎంపీలతో కలిసి బీజేపీలో విలీనం!**

**పార్టీ తన ఆశయాలకు దూరమైందంటూ చద్దా విమర్శలు**

**రాజ్యసభ ఉపనేత పదవి నుంచి తొలగింపే కారణమని ప్రచారం**



**న్యూఢిల్లీ:** ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్)కి భారీ రాజకీయ ఎదురుదెబ్బ తగిలింది. పార్టీ వ్యవస్థాపక సభ్యుల్లో ఒకరు, కీలక నేత, రాజ్యసభ సభ్యుడు రాఘవ్ చద్దా బీజేపీలో చేరనున్నట్లు సంచలన ప్రకటన చేశారు.

మిగతాది 2లో...

# ఆర్టీసీ కార్మికులకు రేవంత్ తీరని ద్రోహం

## రేవంత్ నిర్లక్ష్యమే శంకర్ గౌడ్‌ను బలితీసుకుంది

## బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

**హైదరాబాద్,ఏప్రిల్24 :**

వరంగల్ జిల్లా నర్సంపేట ఆర్టీసి డ్రైవర్ శంకర్ గౌడ్‌ది ఆత్మహత్య కాదు.. అది ముమ్మాటికీ రేవంత్ సర్కారు చేసిన హత్యే అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. రెండున్నరేళ్లుగా సీఎం రేవంత్ ఆర్టీసి కార్మికులకు చేస్తున్న తీరని ద్రోహాన్ని తట్టుకోలేకే శంకర్ గౌడ్ బలవన్మరణానికి పాల్పడ్డారని అన్నారు. ఆర్టీసీ సంస్థ పరిరక్షణకు, తోటి కార్మికుల హక్కుల సాధనకు ప్రాణత్యాగానికి సిద్ధపడ్డ శంకర్ గౌడ్ పార్థివదేహాన్ని నర్సంపేట డిపో వద్దకు తీసుకెళ్లి నివాళులు అర్పించేందుకు కూడా అనుమతించకపోవడం అత్యంత దుర్మార్గమైన చర్య అని కేటీఆర్ మండిపడ్డారు. పు÷-టటెడు దుఖంలో ఉన్న శంకర్ గౌడ్ కుటుంబ సభ్యులకు అండగా నిలిచిన బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డితోపాటు, బీఆర్ఎస్ నేతలు, ఆర్టీసీ కార్మికులు, కార్మిక సంఘాల నేతలను నర్సంపేటలో అరెస్టుచేయడం చాలా దారుణమని అన్నారు. **మిగతాది 2లో...**



# ఆర్టీసీ సమ్మెకు బలయిన శంకర్‌గౌడ్

**పెట్రోల్ పోసుకుని ఆత్మహత్యాయత్నం**

**చికిత్స పొందుతూ హైదరాబాద్‌లో మృతి**

**సిఎం రేవంత్ సంతాపం, మంత్రి పొన్నంల సంతాపం**



**హైదరాబాద్,ఏప్రిల్24 :**

ఆర్టీసీ సమ్మెపై ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిరసనగా పెట్రోల్ పోసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డ నర్సంపేట డిపో ఆర్టీసీ డ్రైవర్ శంకర్ గౌడ్ మృతి చెందారు. హైదరాబాద్ అపోలో ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందారు. అపోలో ఆస్పత్రిలో శంకర్ గౌడ్ మృతదేహానికి పోస్టుమార్టం పూర్తైంది. **మిగతాది 2లో...**

# మహిళా బిల్లుపై అసెంబ్లీలో చర్చ

## వ్యతిరేకించిన పార్టీల తీరును ఎండగతాం

## ఎన్‌డిఏ నేతలతో చంద్రబాబు టెలి కాన్ఫరెన్స్

**అమరావతి,ఏప్రిల్24**

చట్టసభల్లో మహిళ రిజర్వేషన్ బిల్లుపై ఇండియా కూటమి వైఖరిని ప్రజలకు ముఖ్యంగా మహిళలకు వివరించాలని ఎన్డీయే కూటమిలోని పార్టీల నేతలకు సీఎం చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. శుక్రవారం అమరావతిలో ఎన్డీయే నేతలు, ఆయా పార్టీలకు చెందిన ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో ఆయన టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు. అందులో ఏపీ బీజేపీ చీఫ్ పీవీఎన్ మాధవ్ పాల్గొన్నారు. మహిళ రిజర్వేషన్ బిల్లును వ్యతిరేకించిన కాంగ్రెస్ పార్టీతోపాటు ఇతర భాగస్వామ్య పక్షాల వైఖరిని ప్రజలకు వివరించాలని సీఎం చంద్రబాబును పీవీఎన్ మాధవ్ కోరారు. అందుకు సీఎం చంద్రబాబు సానుకూలంగా స్పందించారు. రాబోయే 10 రోజుల్లో **మిగతాది 2లో...**



# ఏడుగురు ఐపిఎస్‌ల బదిలీలు

**హోంశాఖ ముఖ్య కార్యదర్శిగా శిఖాగోయల్**

**ఫ్యూచర్ సిటీ కమిషనర్‌గా తరుణ్ జోషి**



2లో.

# నేడు పార్టీపేరును ప్రకటించనున్న కవిత

**కార్యకర్తల సమక్షంలో జెండా, ఎజెండా వెల్లడి**

**తెలంగాణ ప్రజా జాగృతి అంటూ ప్రచారం**

**హైదరాబాద్,ఏప్రిల్24 :**

తెలంగాణలో మరో కొత్త పార్టీ పురుడుపోసుకుంటుంది. శనివారం కవిత కొత్త పార్టీ ప్రకటించబోతున్నారు. పార్టీ పేరు ప్రకటన విడుదల కాబోతున్నది. శనివరాం ఉదయం 10 గంటలకు.. కవిత తన పార్టీ పేరును ప్రకటించబోతున్నారు. జెండా, ఎజెండా విడుదల చేయబోతున్నారు. **మిగతాది 2లో...**



# ప్రజాపాలన ప్రత్యేక కార్యక్రమాలు అమలు

## 10 థీమ్ లపై శాఖల వారీగా కార్యక్రమాలు -డ్రగ్స్ అడ్డుకట్టకు పిల్లలు, యువతలో చైతన్యం

**హైదరాబాద్,ఏప్రిల్24:**

ప్రజా పాలన- ప్రగతి ప్రణాళిక 99 రోజుల ప్రత్యేక కార్యక్రమంలో భాగంగా శాఖల వారీగా 10 థీమ్ లతో రాష్ట్ర వ్యాప్తంగా ప్రజల్లో విస్తృత స్థాయిలో కార్యక్రమాలు జరుగుతున్నాయి. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆకాంక్షలకు అనుగుణంగా ప్రజలను ఆయా కార్యక్రమాల్లో భాగస్వాములను చేసి, థీమ్ ల పట్ల అవగాహన కల్పిస్తున్నారు. మార్చి 6 నుంచి జూన్ 12 వరకు నిర్వహిస్తున్న 99 రోజుల ప్రజా పాలన- ప్రగతి ప్రణాళిక కార్యాచరణలో ఇప్పటివరకు పరిశుభ్రత-ఫైళ్ల పరిష్కారం, ఆరోగ్యం, ఆరైవ్- ఆలైవ్ కార్యక్రమాలు విజయవంతంగా జరిగాయి. **మిగతాది 2లో...**



శనివారం, ఏప్రిల్ 25, 2026
ప్రజావాణి తెలుగు డైలీ



# ఆర్టీసీ సమ్మెకు బలయిన శంకర్‌గౌడ్

(మొదటి పేజీ తరువాయి)

బంధువులకు శంకర్ గౌడ్ మృతదేహాన్ని అప్పగించారు. స్వస్థలానికి శంకర్ గౌడ్ మృతదేహం తరలించారు. గురువారం ఆర్టీసీ డ్రైవర్ పెట్రోల్ పోసుకొని నిప్పంటిచుకున్న విషయం తెలిసిందే. గత రెండ్రోజులుగా ఆర్టీసీ కార్మికులు సమ్మెకు దిగిన విషయం తెలిసిందే. ఈ సమ్మెలో భాగంగా గురువారం రాష్ట్రంలోని అనేక చోట్ల కార్మికులు నిరసనలు చేపట్టారు. ఈ క్రమంలోనే వరంగల్ జిల్లా నర్సంపేట ఆర్టీసీ డిపో ఎదుట కార్మికులు నిరసన చేపట్టారు. ఈ సమ్మెలో పాల్గొన్న శంకర్‌గౌడ్(55) పెట్రోల్ పోసుకుని ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డారు. ఆయనను వెంటనే వరంగల్ ఎంజీఎం ఆసుపత్రికి తరలించారు. అప్పటికే 80 శాతం కాలినగాయాలు కావడంతో హైదరాబాద్‌కు తరలించారు. చికిత్స పొందుతూ శుక్రవారం తెల్లవారు జామున మృతి చెందారు. అత్యక్రియలకు ప్రముఖ రాజయకీయ నాయకులు హాజరుకానున్నారు. మరోవైపు.. ఆర్టీసీ డ్రైవర్ శంకర్ గౌడ్ బలవన్మరణం పట్ల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. శంకర్ గౌడ్ కుటుంబానికి అండగా ఉంటామని, ప్రభుత్వం తరపున అన్ని విధాలుగా ఆదుకుంటామని ముఖ్యమంత్రి హామీ ఇచ్చారు. శంకర్ గౌడ్ ఆత్మకు శాంతి చేకూరాలని, కుటుంబ సభ్యులకు ధైర్యం, మనోబలం కలగాలని ప్రార్థించారు. క్షణికావేశంలో తీసుకున్న నిర్ణయం ఆ కుటుంబాన్ని దు:ఖసాగరంలో ముంచిందని తీవ్ర విచారం వ్యక్తం చేశారు. ఆర్టీసీ కార్మికులతో ప్రభుత్వం చర్చలు జరుపుతుందని, వారి సమస్యలను పరిష్కరించేందుకు చిత్తశుద్ధితో ప్రయత్నాలు చేస్తుందని గుర్తు చేశారు. ఆర్టీసీ డ్రైవర్ శంకర్ గౌడ్ మృతి పట్ల మంత్రి పొన్నం ప్రభాకర్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. శంకర్ గౌడ్ కుటుంబానికి ప్రభుత్వం అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. శంకర్ గౌడ్ ఆత్మకు శాంతి చేకూరాలని, కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్ని ప్రసాదించాలని ప్రార్థించారు. ఆర్టీసీ కార్మికులు ఆందోళన చెందవద్దని క్షణికావేశంలో ఎలాంటి నిర్ణయాలు తీసుకోవద్దని విజ్ఞప్తి చేశారు.

# బీజేపీలోకి రాఘవ్ చద్దా

(మొదటి పేజీ తరువాయి)

తనతో పాటు మూడింట రెండొంతుల మంది ఆప్ రాజ్యసభ సభ్యులు కూడా బీజేపీలో విలీనం కానున్నారని చెప్పడం సంచలనం సృష్టించింది. ఈరోజు ఢిల్లీలో సీనియర్ ఎంపీలు అశోక్ మిట్టల్, సందీప్ పాఠక్‌లతో కలిసి నిర్వహించిన విలేకరుల సమావేశంలో రాఘవ్ చద్దా ఈ ప్రకటన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "15 ఏళ్లుగా ఆప్‌కు అంకితభావంతో పనిచేశాను. కానీ ఒకప్పుడు అవినీతి నిర్మూలన నినాదంతో అధికారంలోకి వచ్చిన పార్టీ ఇప్పుడు నిజాయతీ రాజకీయాలకు దూరమైంది. నేను సరైన వ్యక్తినే, కానీ తప్పుడు పార్టీలో ఉన్నాను. అందుకే పార్టీకి దూరమై ప్రజలకు దగ్గరవుతున్నాను" అని వ్యాఖ్యానించారు. ఆప్‌కు రాజ్యసభలో మొత్తం 10 మంది సభ్యులు ఉండగా, వారిలో మూడింట రెండొంతుల మంది తనతో పాటు బీజేపీ వైపు వస్తున్నారని చద్దా పేర్కొన్నారు. వీరిలో ప్రముఖ క్రీడాకారుడు హర్భజన్ సింగ్, స్వాతి మాలివాల్ వంటి వారు కూడా ఉన్నట్లు తెలుస్తోంది. గత కొంతకాలంగా పార్టీలో రాఘవ్ చద్దా అసంతృప్తితో ఉన్నట్లు ప్రచారం జరుగుతోంది. ఇటీవల ఆయన్ను రాజ్యసభలో ఆప్ ఉప నాయకుడి పదవి నుంచి తొలగించి, ఆ స్థానంలో అశోక్ మిట్టల్‌ను నియమించారు. ఈ పరిణామం పార్టీ అంతర్గత విభేదాలను బహిర్గతం చేసింది. ఈ నేపథ్యంలోనే చద్దా ఈ కఠిన నిర్ణయం తీసుకున్నట్లు రాజకీయ వర్గాలు విశ్లేషిస్తున్నాయి. ఇప్పటికే పలు సవాళ్లను ఎదుర్కొంటున్న కేజ్రీవాల్ నాయకత్వానికి ఈ పరిణామం మరింత ఇబ్బందికరంగా మారింది.

# మహిళా బిల్లుపై అసెంబ్లీలో చర్చ

(మొదటి పేజీ తరువాయి)

ఏపీ అసెంబ్లీ సమావేశాలు నిర్వహిస్తామని సీఎం చంద్రబాబు ప్రకటించారు. ఈ సమావేశాల వేదికగా 'ఈ అంశం' పై చర్చిద్దామన్నారు. మహిళ రిజర్వేషన్ బిల్లుపై కాంగ్రెస్ మినహా అన్ని పక్షాలు సమర్థించాయని ఆయన గుర్తు చేశారు. మహిళ రిజర్వేషన్ బిల్లును మొదటి నుంచి కాంగ్రెస్ పార్టీ వ్యతిరేకిస్తుందని వివరించారు. 2023లో మహిళా రిజర్వేషన్ బిల్లుపై మోదీ ప్రభుత్వం చట్టం చేసిందన్నారు. ాష్ట్రవ్యాప్తంగా ఈ కార్యక్రమాలు నిర్వహించేందుకు ఒక కమిటీని నియమించినట్లు సీఎం చంద్రబాబు నాయుడు ప్రకటించారు. ఏపీ టీడీపీ అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు, బీజేపీ అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్, జనసేన పార్టీ నేత, మంత్రి నాదెండ్ల మనోహర్ ఈ కమిటీలో ఉంటారని పేర్కొన్నారు. ఈ టెలి కాన్ఫరెన్స్‌లో పీవీఎన్ మాధవ్ మాట్లాడుతూ.. ఇప్పటికే నిడదవోలులో నిరసన ర్యాలీ నిర్వహించిన విషయాన్ని పీవీఎన్ మాధవ్ ప్రస్తావించారు. ప్రతి ఎమ్మెల్యే.. తన అసెంబ్లీ నియోజకవర్గంలో ప్రెస్ మీట్ పెట్టి ఈ అంశాన్ని వివరించాలని నేతలకు సూచించారు. అదే విధంగా త్వరలో ఆ అంశాన్ని ప్రజలకు వివరించేందుకు మూడు ప్రాంతాలు.. విశాఖపట్నం, విజయవాడ, తిరుపతిలో బహిరంగ సభలు ఏర్పాటు చేయాలని ఈ టెలి కాన్ఫరెన్స్‌లో కూటమి నేతలు నిర్ణయించారు.

# హుగ్లీ నదిలో ప్రధాని విహారం



(మొదటి పేజీ తరువాయి)

గడిపినట్లు వెల్లడించారు. ఈ క్రమంలో నదిలో పడవ నడిపేవారితో పాటు, ఉదయపు నడకకు వచ్చిన వారితో కాసేపు ముచ్చటించినట్లు తెలిపారు. పడవ నడిపేవారి శ్రామిక శక్తిని ఈసందర్భంగా మోదీ కొనియాడారు. ఎన్నికల్లో గెలిపిస్తే.. పశ్చిమ బెంగాల్ అభివృద్ధికి, ప్రజల శ్రేయస్సు కోసం తమ ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. హుగ్లీ నది ఒడ్డున తాను వెచ్చించిన సమయం చాలా ప్రత్యేకమైనదని మోదీ మరో పోస్టులో పేర్కొన్నారు. చరిత్రాత్మక విద్యాసాగర సేతు, హౌవ్‌డా వంతెనను దగ్గరగా చూడటం ఆనందంగా ఉందన్నారు.

-------------------

# ఏడుగురు ఐపిఎస్‌ల బదిలీలు

**హోంశాఖ ముఖ్య కార్యదర్శిగా శిఖాగోయల్**

**ఫ్యూచర్ సిటీ కమిషనర్‌గా తరుణ్ జోషి**

**హైదరాబాద్,ఏప్రిల్24**

రాష్ట్రంలో ఏడుగురు సీనియర్ ఐపీఎస్‌లు బదిలీ అయ్యారు. ఈ మేరకు సీఎస్ రామకృష్ణా రావు ఉత్తర్వులు జారీ చేశారు. హోంశాఖ ముఖ్య కార్యదర్శిగా శిఖాగోయల్ నియమితులయ్యారు. విజిలెన్స్ డీజీగా డీఎస్ చౌహాన్ బదిలీ అయ్యారు. మల్టిజోన్ 2 ఐజీగా షానవాజ్ ఖాసిం నియిమితులయ్యారు. ఆయన పోలీసు పర్సనల్ ఐజీగా అదనపు బాధ్యతలు నిర్వహిస్తారు. ఫ్యూచర్ సిటీ కమిషనర్‌గా తరుణ్ జోషి నియమితులయ్యారు. డ్రగ్స్ కంట్రోల్ డీజీగా అవినాష్ మొహంతిని నియమిస్తూ, ఆయనకు ఏసీబీ డైరెక్టర్‌గా అదనపు బాధ్యతలు అప్పగించారు. ఇకపోతే మల్కాజిగిరి పోలీసు కమిషనర్‌గా బి.సుమతి, ఐజీ కార్తికేయకు ఎస్ఐబీ ఐజీగా అదనపు బాధ్యతలు అప్పగించారు.

# ఆర్టీసీ కార్మికులకు రేవంత్ తీరని ద్రోహం

(మొదటి పేజీ తరువాయి)

రాష్ట్రంలోని అనేక ప్రాంతాల్లో అక్రమంగా అరెస్టు చేసిన వారందరినీ బేషరతుగా విడుదల చేయడంతోపాటు, శంకర్ గౌడ్ కుటుంబసభ్యులు, ఆర్టీసి కార్మికుల విజ్ఞప్తిమేరకు ఆర్టీసి డిపో వద్ద నివాళులు అర్పించే అవకాశం కల్పించాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ సర్కారు రాక్షసత్వం వల్ల కుటుంబ పెద్దను కోల్పోయి పుట్టెడు దుఖంలో ఉన్న శంకర్ గౌడ్ కుటుంబానికి ప్రభుత్వం కోటి రూపాయల పరిహారం చెల్లించాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. అలాగే శంకర్ గౌడ్ గారి కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం కల్పించి అన్నివిధాలా ఆదుకోవాలని బీఆర్ఎస్ పార్టీ పక్షాన డిమాండ్ చేశారు. ఆర్టీసీ కార్మికులు సమ్మె చేస్తున్నా, కనీసం సోయి లేని సర్కారు అంతులేని నిర్లక్ష్యం వల్లే ఇవాళ ఉద్యమం నాటి దృశ్యాలు, ఆత్మబలిదానాలు చేసుకునే పరిస్థితులు చూస్తున్నామని మండిపడ్డారు. అసెంబ్లీ ఎన్నికల వేళ సవాలక్ష హామీలిచ్చిన రేవంత్ రెడ్డి కనీసం ఒక్కటంటే ఒక్కటి కూడా ఇప్పటికీ నెరవేర్చకపోవడంతోనే ఆర్టీసీ కార్మిక లోకం ఇవాళ తీవ్ర నిరాశ నిస్పృహల్లో కొట్టుమిట్టాడుతోందని కేటీఆర్ అన్నారు. ఆర్టీసీని నిర్వీర్యం చేసే కుట్రలను ఇకనైనా మానుకుని ఆర్టీసీ కార్మికులతో చర్చలు జరిపి, ఇచ్చిన హామీలను, న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం నెరవేర్చాలన్నారు. రాష్ట్రంలో ఒకేరోజు ముగ్గురు ఆర్టీసీ డ్రైవర్లు ఆత్మహత్య ప్రయత్నాలు చేసిన సంఘటన తెలంగాణ చరిత్రలో ఓ చీకటి రోజుగా మిగిలి ఉంటుందని కేటీఆర్ అన్నారు. తెలంగాణలో ఏకకాలంలో ఇన్ని బాధాకరమైన సంఘటనలు జరిగినా మానవత్వం లేని కాంగ్రెస్ సర్కారులో కనీసం చలనం లేకపోవడం సిగ్గుచేటు అని విమర్శించారు. ఆర్టీసీ కార్మిక సోదరుల్లారా.. దయచేసి మనోధైర్యాన్ని కోల్పోకండి. మీ పోరాటాలకు బీఆర్ఎస్ పార్టీ పూర్తిస్థాయిలో అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ నిరంకుశ కాంగ్రెస్ సర్కారు, ఈ అసమర్థ ముఖ్యమంత్రి మెడలు వంచి ఆర్టీసీ కార్మికుల న్యాయమైన హక్కులను సాధించే వరకూ మనమంతా కలిసి సంఘటితంగా ఉద్యమిద్దామని పిలుపునిచ్చారు.

------------------

# నేడు పార్టీపేరును ప్రకటించనున్న కవిత

(మొదటి పేజీ తరువాయి)

తెలంగాణ రాజకీయాల్లో కీలక మలుపు కాబోతున్నది. కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీ, కామ్రేడ్ పార్టీలకు ధీటుగా పోరాటానికి సిద్ధం అవుతున్న కవిత పార్టీ ప్రకటన ఎలా ఉండబోతుంది అనేది ఉత్కంఠ రేపుతోంది. కవిత పార్టీకి సంబంధించి పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి. మేడ్చల్ అద్వయ కన్వెన్షన్ సెంటర్ వేదికగా బహిరంగ సభలో కవిత తన పార్టీ పేరును ప్రకటించబోతున్నారు. ఈ సభకు సుమారు 30 వేల మంది జన సమీకరణ చేస్తున్నట్లు జాగృతి శ్రేణులు తెలిపారు .మేడ్చల్ సభలోనే కవిత పార్టీ పేరు జెండా, ఎజెండాను ప్రకటించనున్నారు. కవిత పార్టీ పేరు 'తెలంగాణ ప్రజా జాగృతి', 'తెలంగాణ ప్రజా వికాస సమితి' అంటూ జోరుగా ప్రాచారం సాగుతోంది. ఈమేరకు ఇప్పటికే రాష్ట్రవ్యాప్తంగా ఫ్లెక్సీలు, బ్యానర్లు ఏర్పాటు చేశారు. గన్ పార్క్ లోని అమరవీరుల స్థూపం వద్ద నివాళులతో కవిత కార్యక్రమానికి శ్రీకారం చుట్టనున్నారు. తెలంగాణ జాగృతి పేరుతోనే ఇప్పటికే చేరికలు ప్రారంభమయ్యాయి. బోథ్ మాజీ ఎమ్మెల్యే రాథోడ్ బాబురావు, పలువురు కార్యకర్తలు కవిత సమక్షంలో పార్టీలో చేరారు. జాగృతి జనం బాట కార్యక్రమంతో పార్టీకి సంబంధించిన గ్రౌండ్ వర్క్‌ను ఆమె పూర్తి చేశారు. అటు అధికార పార్టీ కాంగ్రెస్, ఇటు బీఆర్ఎస్ పార్టీ నీ ,మరోవైపు బిజెపిని టార్గెట్ చేస్తూ కామెంట్స్ చేస్తున్నారు కవిత. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో పోటీకి లక్ష్యంగా అడుగులు వేస్తున్నారు కవిత. కవిత పార్టీ ప్రకటనతో తెలంగాణ రాజకీయాల్లో కొత్త సమీకరణాలకు నాంది పలకనున్నారు. ఇంటిపార్టీతో బంధం తెంచుకున్న ఆమె తెలంగాణ రాజకీయాల్లో కొత్త జెండా పాతబోతున్నారు. తనకున్న పరిచయాలు, వాక్చాతుర్యంతో ఆమె ముందుకు నడవాలని చూస్తున్నారు. ప్రధానంగా మహిళలను, ఎస్సీ, బిసి వర్గాలను అక్కున చేర్చుకోవడం ద్వారా పార్టీని బలోపేతం చేసేందుకు నిర్ణయించినట్లు తెలుస్తోంది.

# ప్రజాపాలన ప్రత్యేక కార్యక్రమాలు అమలు

(మొదటి పేజీ తరువాయి)

ఈ నెల 26 వరకు సంక్షేమం పై కార్యక్రమాలు జరుగుతున్నాయి. ఏప్రిల్ 27 నుండి మే నెల 2 వ తేదీ వరకు పిల్లల భద్రత లో భాగంగా డ్రగ్స్ కు అడ్డుకట్ట వేయుటకు ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలపై విద్యార్థులు, యువత, తల్లిదండ్రులకు అవగాహన కల్పిస్తారు. మే 4 నుంచి 10 వరకు ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న రైతు సంక్షేమం, వ్యవసాయాభివృద్ధి, రెవెన్యూ, విద్యుత్, నీటి పారుదల అంశాలపై ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తారు. అభివృద్ధికి విద్య దిక్సూచిగా నిలుస్తుందనే సంకల్పంతో మే నెల 11 నుంచి 16 వరకు విద్య యొక్క ప్రాధాన్యత, ప్రామాణిక విద్యను అందించేందుకు ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు పై విద్యార్థులు, తల్లిదండ్రులను చైతన్య వంతం చేస్తారు. ఆరోగ్యవంతమైన తెలంగాణ నిర్మాణంలో యువత కీలకపాత్ర పోషిస్తుంది. అందులో భాగంగా క్రీడలకు ప్రభుత్వం కల్పిస్తున్న మౌలిక వసతుల ను ఎలా సద్వినియోగం చేసుకోవాలో స్పష్టం చేసేందుకు మే 18 నుంచి 23 వరకు క్రీడా కార్యక్రమాలు నిర్వహిస్తారు. అలాగే మే 25 నుంచి 30 వరకు రాష్ట్రంలో ఒక కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయుటకు చేపట్టిన పథకాలపై కార్యక్రమాలు నిర్వహిస్తారు. జూన్ 1 నుంచి 12 వరకు పర్యావరణం థీమ్ పై కార్యక్రమాలు నిర్వహిస్తారు. రాష్ట్ర భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని , అభివృద్ధి సంక్షేమ పథకాల అమలులో ప్రజల భాగస్వామ్యాన్ని మరింత పెంచుటకు ప్రజా పాలన– ప్రగతి ప్రణాళిక 99 రోజుల ప్రత్యేక కార్యక్రమనీ ను ప్రభుత్వం నిర్వహిస్తున్నది.

# చర్చలతోనే పరిష్కారం..

(మొదటి పేజీ తరువాయి)

గత పదేళ్లలో ఆర్టీసీ చిన్నాభిన్నమైందని, అప్పట్లో కార్మికుల పట్ల పాలకులు కఠినంగా వ్యవహరించారని అన్నారు. తాము అలా చేయబోమని భరోసా ఇచ్చారు.
వివిధ రాష్ట్రాల ఎన్నికల ప్రచారం, ఇతర ప్రభుత్వ పనుల వల్ల తాము బిజీగా ఉన్న సమయంలో అకస్మాత్తుగా సమ్మె నిర్ణయం తీసుకోవడం వల్లే శంకర్ గౌడ్ ను కోల్పోవాల్సి వచ్చిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఆర్టీసీని బలోపేతం చేసి, కార్మికుల సమస్యలను సానుకూల దృక్పథంతో పరిష్కరిస్తామని ఆయన హామీ ఇచ్చారు.
తెలంగాణలో ఆర్టీసీ కార్మికులు చేపట్టిన సమ్మె మూడవ రోజుకు చేరుకుంది. ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అధ్యక్షతన సచివాలయంలో ఆర్టీసీ జేఏసీ నేతలతో మంత్రుల బృందం భేటీ అయింది. ఈ సమావేశంలో మంత్రులు పొన్నం ప్రభాకర్, శ్రీధర్ బాబు, వివేక్, అడ్లూరి లక్ష్మణ్ పాల్గొన్నారు. ఈ భేటీకి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణరావు, ప్రత్యేక సీఎస్ వికాస్ రాజ్ కూడా హాజరయ్యారు.
వరంగల్ జిల్లా నర్సంపేట డిపోకు చెందిన డ్రైవర్ శంకర్ గౌడ్ మృతి పట్ల మంత్రులు, జేఏసీ నేతలు సంతాపం ప్రకటించారు. ఈ సందర్భంగా ఆయన కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటామని మంత్రులు భరోసా ఇచ్చారు. ఏ కార్మికుడు కూడా ఆవేశంతో అనాలోచిత నిర్ణయం తీసుకోవద్దని విజ్ఞప్తి చేశారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో ఆర్టీసీ కార్మికులకు ఇచ్చిన హామీలన్నింటిని తక్షణమే అమలు చేయాలని జేఏసీ నేతలు పట్టుబట్టారు.
కార్మికులు లేవనెత్తిన 32 డిమాండ్లలో 29 అంశాలకు ప్రభుత్వం సానుకూలంగా ఉందని మంత్రులు తెలిపారు. మిగిలిన మూడు అంశాలపై అధ్యయనం కోసం కొంత సమయం కావాలని అన్నారు. అయితే ఏయే డిమాండ్లు ఎప్పటిలోగా అమలు చేస్తారో లిఖితపూర్వక హామీ ఇవ్వాలని జేఏసీ నేతలు డిమాండ్ చేశారు.

**శంకర్ గౌడ్ కుటుంబానికి రూ.10 లక్షలు, ఉద్యోగం**

ఆత్మహత్య చేసుకున్న డ్రైవర్ శంకర్ గౌడ్ కుటుంబానికి ప్రభుత్వం రూ.10 లక్షల పరిహారం ప్రకటించింది. స్థానిక ఆర్డీవో ఉమారాణి ఆయన మృతదేహానికి ఈరోజు నివాళులర్పించారు. అనంతరం ఈ ప్రకటన చేశారు. పరిహారంతో పాటు కుటుంబ సభ్యుల్లో ఒకరికి ఆర్టీసీలో ఉద్యోగం ఇస్తామని హామీ ఇచ్చారు. మరోవైపు, నర్సంపేట కాంగ్రెస్ ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి వ్యక్తిగతంగా రూ.5 లక్షల ఆర్థిక సాయం అందజేస్తున్నట్లు ప్రకటించారు.

# నర్సంపేటకు వెళుతుండగా, సబితా ఇంద్రారెడ్డి, వినోద్ కుమార్ అరెస్టు

**అరెస్టు చేసి రఘునాథపల్లి స్టేషన్‌కు తరలించిన పోలీసులు**

**పోలీస్ స్టేషన్‌కు చేరుకున్న బీఆర్ఎస్ కార్యకర్తలు**

**ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు**

**నర్సంపేట**

వరంగల్ జిల్లా నర్సంపేటకు చెందిన ఆర్టీసీ డ్రైవర్ శంకర్ గౌడ్ ఆత్మహత్యాయత్నం చేసి, ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందిన విషయం తెలిసిందే. శంకర్ గౌడ్ మృతదేహానికి నివాళులర్పించి, వారి కుటుంబాన్ని పరామర్శించేందుకు వెళుతున్న బీఆర్ఎస్ నాయకులను పోలీసులు వివిధ పోలీస్ స్టేషన్ల పరిధిలో అరెస్టు చేశారు.
మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి, మాజీ ఎంపీ వినోద్ కుమార్, జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి, మండలి ప్రతిపక్ష నాయకుడు మధుసూదనాచారిని



రఘునాథపల్లి పోలీసులు అడ్డుకుని పోలీస్ స్టేషన్‌కు తరలించారు. పోలీస్ స్టేషన్‌కు పెద్ద ఎత్తున చేరుకున్న బీఆర్ఎస్ కార్యకర్తలు ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. బీఆర్ఎస్ నాయకులను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.
నర్సంపేట వెళుతున్న మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్‌ను స్టేషన్ ఘనపూర్ పోలీసులు మార్గమధ్యంలో ఆపి, అరెస్టు చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు.
ఇదిలా ఉండగా, నర్సంపేటలో శంకర్ గౌడ్ మృతదేహాన్ని డిపో వరకు తీసుకువెళ్లడానికి కార్మికులు ప్రయత్నించారు. డిపో వద్ద ఆయనకు నివాళులు అర్పిస్తామని వారు తెలిపారు. అయితే అందుకు పోలీసులు నిరాకరించారు. దీంతో పోలీసులు, కార్మికుల మధ్య వాగ్వాదం, తోపులాట జరిగింది. శంకర్ గౌడ్ మృతదేహాన్ని డిపోకు తరలించి, కార్మికులు ఆయనను కడసారిగా చూసి నివాళులు అర్పిస్తామని చెబుతుంటే పోలీసులకు వచ్చిన ఇబ్బంది ఏమిటని కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ ప్రశ్నించారు. ఆయన వరంగల్ పోలీస్ కమిషనర్‌కు ఫోన్ చేసి మాట్లాడారు. శంకర్ గౌడ్ కుటుంబ సభ్యులు, కార్మికుల విజ్ఞప్తిని పరిగణనలోకి తీసుకోవాలని సూచించారు. 22 ఏళ్లకు పైగా నర్సంపేట ఆర్టీసీ డిపోలో పనిచేస్తున్న శంకర్ గౌడ్ మృతదేహానికి కార్మికులు డిపో వద్ద నివాళులు అర్పిస్తేనే ఆయన ఆత్మకు శాంతి చేకూరుతుందని అన్నారు.

# యువత గెలుపు స్ఫూర్తితో ముందుకు సాగాలి

**● బీసీ జేఏసీ జిల్లా చైర్‌పర్సన్ దాసరి ఉష**



**ప్రజావాణి జిల్లా ప్రతినిధి పెద్దపల్లి, ఏప్రిల్ 24:** యువత వ్యసనాలకు దూరంగా ఉండి, క్రీడల ద్వారా శారీరక దారుఢ్యంతో పాటు మానసిక ఉల్లాసాన్ని పెంపొందించుకోవాలని బీసీ జేఏసీ జిల్లా చైర్‌పర్సన్ శ్రీమతి దాసరి ఉష పిలుపునిచ్చారు. గత పది రోజులుగా పెద్దపల్లి నియోజకవర్గవ్యాప్తంగా ఆమె ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న "జ్యోతిబా పూలే -- అంబేద్కర్ జై యుగం" క్రికెట్ టోర్నమెంట్‌లో భాగంగా శుక్రవారం ఎలిగేడు మండల కేంద్రంలో మ్యాచ్ వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన దాసరి ఉష టాస్ వేసి మ్యాచ్‌ను ప్రారంభించారు. అనంతరం క్రీడాకారులను ఉద్దేశించి మాట్లాడుతూ, మహనీయులైన జ్యోతిబా పూలే, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ఆశయాల స్ఫూర్తితో యువత అట్టడుగు స్థాయి నుంచి ఎదగాలని లక్ష్యంగా ఈ టోర్నమెంట్‌ను నిర్వహిస్తున్నామని తెలిపారు. గెలుపోటముల కంటే క్రీడాస్ఫూర్తితో పాల్గొనడం ముఖ్యమని పేర్కొంటూ, నియోజకవర్గంలోని గ్రామీణ క్రీడాకారుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికితీసేందుకు తమ వంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని ఆమె తెలిపారు. అనంతరం జరిగిన ఉత్కంఠభరిత పోటీలో ఎలిగేడు జట్టు విజేతగా నిలవగా, శివపల్లి జట్టు రన్నరప్‌గా నిలిచింది. విజేతలకు రూ. 10,000 నగదు బహుమతితో పాటు షీల్డ్‌ను, రన్నరప్ జట్టుకు రూ. 5,000 నగదు బహుమతి మరియు షీల్డ్‌ను ఆమె అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎలిగేడు సర్పంచ్ కప్పల ప్రవీణ్, ఉప సర్పంచ్ ముంజం నరేష్, నర్సాపూర్ సర్పంచ్ పల్లెర్ల వెంకటేష్, టీఆర్ఎస్ మండల అధ్యక్షుడు బైరెడ్డి రాంరెడ్డి, అసెంబ్లీ కోఆర్డినేటర్లు అబ్దుల్ మాలిక్, బొల్లం భూమేష్, మొలుమూరి శేఖర్, ఆర్గనైజర్లు బి. వినోద్, ఎ. రమేష్, జి. అక్షయ్, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ లక్ష్మీనరసింహస్వామి గుట్టకి కరెంటు మంజూరు.

**● డిప్యూటీ సీఎంకు కృతజ్ఞతలు తెలిపిన ముదిగొండ, సువర్ణపురం, లక్ష్మీపురం నాయకులు, గ్రామస్తులు.**



**ముదిగొండ ఏప్రిల్ 24 ప్రజావాణి:** మండల పరిధిలోని సువర్ణపురం రెవెన్యూ ముదిగొండ శివారులో ఉన్న ఎన్నో ఏళ్ల నాటి శ్రీ లక్ష్మీనరసింహస్వామి గుట్టకి కాంగ్రెస్ పార్టీ ముదిగొండ, సువర్ణపురం, లక్ష్మీపురం నాయకుల అభ్యర్థన మేరకు తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ఆదేశాలతో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చెర్మన్ రాయల నాగేశ్వరావు కృషి తో సుమారు మూడు లక్షల రూపాయలతో నూతన కరెంటు పోల్ ఏర్పాటు చేసి, కరెంట్ ట్రాన్స్ఫారం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా భట్టి విక్రమార్కకు, రాయల నాగేశ్వరావు కు కృతజ్ఞతలు తెలియజేశారు. జరుగుతున్న పనులను ముదిగొండ మాజీ జడ్పీటీసీ లు మందరపు నాగేశ్వరావు, పసుపులేటి దేవేంద్రం, సర్పంచ్ పసుపులేటి నసారయ్య, ఉపసర్పంచ్ జెట్టి అశోక్, గ్రామశాఖ అధ్యక్షులు మందరపు ఉపేందర్ రావు నాయకులు అస్గర్, మీగడ శ్రీనివాస్, కొమ్ము నరసింహారావు, జెట్టి వినోద్, కందుకూరు రాకేష్, వేల్పుల హరికృష్ణ, మాణిక్యం అఖిల్ దాస్, తదితరులు పరిశీలించారు.

# డిసిసి పార్టీ కార్యలయంలో డిసిసి అధ్యక్షులు, మరియు గడ్డం చంద్రశేఖర్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో భారీ చేరికలు.




**ప్రజావాణి ఏప్రిల్ :24 కామారెడ్డి జిల్లా ప్రతినిధి** ఈరోజు కామారెడ్డి పట్టణ కేంద్రంలోని జిల్లా డీసీసీ ఆఫీస్ కార్యాలయంలో భారీ చేరికలు, బిజెపి బిఆర్ఎస్ నుండి, కాంగ్రెస్ పార్టీలో చేరిన భారీ సంఖ్యలో యువత మరియు కార్యకర్తలు జిల్లా అధ్యక్షులు ఏలే మల్లికార్జున్ గారి ఆధ్వర్యంలో (టిపిసిసి ) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడ్డం చంద్రశేఖర్ రెడ్డి గారి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలోకి వలసల జోరు కొనసాగుతోంది. రాష్ట్ర ప్రభుత్వ ప్రజా సంక్షేమ పథకాలకు మరియు గడ్డం చంద్రశేఖర్ రెడ్డి 24వ వార్డ్ ఇంద్రనగర్ కాలనీ నుండి 40మంది కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. డిసిసి జిల్లా అధ్యక్షులు, మరియు గడ్డం చంద్రశేఖర్ రెడ్డి (టిపిసిసి ప్రధాన కార్యదర్శి). పార్టీలో చేరిన వారికి కాంగ్రెస్ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించిన నాయకులు. ఈ సందర్భంగా గడ్డం చంద్రశేఖర్ రెడ్డి గారు మాట్లాడుతూ, కార్యకర్తలే పార్టీకి బలమని, కొత్తగా చేరిన ప్రతి ఒక్కరికీ పార్టీలో సముచిత గౌరవం లభిస్తుందని పేర్కొన్నారు. నియోజకవర్గ అభివృద్ధికి మరియు ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రతి కార్యకర్త సైనికుడిలా పనిచేయాలని ఆయన పిలుపునిచ్చారు. కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం అంకితభావంతో పనిచేస్తామని, రాబోయే రోజుల్లో పార్టీ విజయానికి కృషి చేస్తామని కొత్తగా చేరిన కార్యకర్తలు ఈ సందర్భంగా ప్రతినబూనారు. ఈ కార్యక్రమంలో,



కాంగ్రెస్ సేవాదళ్ జిల్లా అధ్యక్షుడు గడ్డమీద మహేష్, సుదర్శన్, రాజు, శ్రీను, చంద్రం, రామకోటి, నందు, ప్రశాంత్, రఘు, రాజలింగం, గుడ్ల శీను, బ్రహ్మం, సంజయ్, దినేష్, అక్షయ్, మనోజ్, వరుణ్, బబ్లు, వసంత్, సూర్య, శశి, ప్రకాష్, శ్రీకాంత్, నవీన్, గణేష్, అజయ్, మల్లయ్య, ప్రకాష్, బన్నీ ఉన్నారు.

# గ్రామ ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని పలు పరిశుద్ధ చర్యలు చేపట్టిన సర్పంచ్



**ప్రజావాణి శాయంపేట :** మండలంలోని తహరాపూర్ గ్రామంలో గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో శుభ్రత కార్యక్రమాలు విస్తృత స్థాయిలో కొనసాగుతున్నాయని సర్పంచ్ శ్రీమతి కుక్కల సరోజన తెలిపారు. గ్రామ ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని పలు పారిశుద్య చర్యలు చేపట్టినట్లు ఆమె వెల్లడించారు. గ్రామ పంచాయతీ పరిధిలోని వాటర్ ట్యాంకులను ప్రతి 15 రోజులకు ఒకసారి శుభ్రపరచి బ్లీచింగ్ చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. అలాగే మురికి కాలువలను కూడా ప్రతి 15 రోజులకు ఒకసారి శుభ్రం చేసి చెత్త తొలగించి బ్లీచింగ్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు డ్రైనేజీల నుంచి తీసిన మురికిని మరుసటి రోజే పూర్తిగా తొలగించే చర్యలు తీసుకుంటున్నట్లు, రోడ్లకు ఇరువైపులా పేరుకుపోయిన చెత్తను తొలగిస్తూ గ్రామ పారిశుద్యాన్ని, మెరుగుపరుస్తున్నట్లు చెప్పారు. ఈ చర్యల ద్వారా రాబోయే రోజుల్లో డెంగ్యూ, మలేరియా వంటి వ్యాధులను నివారించవచ్చని, గ్రామ పంచాయతీ నోటీసు బోర్డులో ఈ విధి విధానాలు పొందుపరిచినట్లు సర్పంచ్ పేర్కొన్నారు. గ్రామ ప్రజలందరూ సహకరించి గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచాలని ఆమె కోరారు. "మన గ్రామం -- మన బాధ్యత" అనే నినాదంతో ఈ కార్యక్రమాలు కొనసాగించాలని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి అజయ్, చలివాగు ప్రాజెక్ట్ డైరెక్టర్ కుక్కల తిరుపతి, బడుగు సునీల్, తక్కల్ల సారయ్య, పిండి రవి, పూజారి సారయ్య, నిమ్మల యాదయ్య, లక్కర్స్ మొగిలి తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ వెంకటేశ్వర స్వామి వారి త్రుతీయ వార్షికోత్సవాలు

**● చౌదరిపాలెంలో ఆధ్యాత్మిక శోభ**
**● మూడు రోజులపాటు జరగనున్న ఉత్సవాలు..**



**రాయపోల్.ఏప్రిల్ 24:( ప్రజావాణి):** సిద్దిపేట జిల్లా రాయపోల్ మండలంలోని చౌదరి పాలెం గ్రామంలో శ్రీ వెంకటేశ్వర స్వామి వారి త్రుతీయ వార్షికోత్సవాలు ఈ నెల 27 నుంచి 29 వరకు మూడు రోజులపాటు ఉత్సవాలు నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ నిర్వాహకులు తెలిపారు. ఉత్సవాల్లో భాగంగా మొదటి రోజు ఉదయం 8 గంటల నుంచి గణపతి పూజ, పుణ్యాహవచనం, అఖండ దీపారాధన, మృత్యుంజయ హోమం, నవగ్రహ, క్షేత్రపాలక, సర్వతోభద్ర, వాస్తు హోమాలు, యాగశాల కార్యక్రమాలు ఉంటాయని తెలిపారు. అలాగే అష్టదిక్పాలక పూజలు, వేదపారాయణం, అగ్నిప్రతిష్ట, ప్రత్యేక లక్ష్మీ అభిషేకం, స్వామివారి వాహన సేవలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. రెండో రోజు ఏప్రిల్ 28 ఉదయం నుంచి స్వామివారి పంచామృత అభిషేకం, అర్చనలు, అఖండ దీపారాధన, పురుషసూక్త, లక్ష్మీసూక్త, దుర్గాసూక్త పారాయణాలు, రుద్రహోమం, మృత్యుంజయ హోమం, వాహన సేవలు, తీర్థప్రసాద వితరణ నిర్వహించడం జరుగుతుందని కమిటీ సభ్యులు తెలిపారు. మూడో రోజు ఏప్రిల్ 29న అవభృథ స్నానం, ఆంజనేయ స్వామి అభిషేకం, చందనార్చన, బలి ప్రదానం, పూర్ణాహుతి, స్వామివారి కళ్యాణోత్సవం, తీర్థప్రసాద వితరణ కార్యక్రమాలు జరుగుతాయి. ఈ సందర్భంగా భక్తులకు అన్నదానం కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి అనుగ్రహం పొందాలని ఆలయ కమిటీ కోరింది. కాగా మూడు రోజుల పాటు జరిగే వెంకటేశ్వర స్వామి తృతీయ వార్షికోత్సవల సందర్భంగా ఆలయాన్ని సర్వంగ సుందరంగా తీర్చిదిద్దారు. ఆలయ ప్రాంగణంలో చల్లువ పందిళ్లు. నీటి సౌకర్యం. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని ఆలయకమిటీ నిర్వాహకులు పేర్కొన్నారు. ఉత్సవాలకు భక్తులు పెద్ద సంఖ్యలో హాజరుకావాలని తెలిపారు.



# ఆర్టీసీ కార్మికుడి మృతి పట్ల దిగ్భ్రాంతి ప్రభుత్వం కక్ష సాధింపు విధానం మానుకోవాలి

**● బీజేపీ యువ నాయకుడు లాడే శివ**



**ప్రజావాణి శాయంపేట :** నర్సంపేట డిపోకు చెందిన ఆర్టీసీ కార్మికుడు శంకర్ గౌడ్ మృతి చెందడం తీవ్రంగా బాధాకరమని బీజేపీ జిల్లా యువ నాయకుడు లాడే శివ ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రంలో ఆర్టీసీ కార్మికులపై ప్రభుత్వం కక్ష సాధింపు ధోరణి అవలంబించడం దురదృష్టకరమని విమర్శించారు. ఆర్టీసీ కార్మికుల న్యాయబద్ధమైన డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని ఆయన డిమాండ్ చేశారు. ఇప్పటికే కార్మికులు అనేక సమస్యలతో ఇబ్బందులు పడుతున్నారని, వారి సమస్యలను ప్రభుత్వం సానుభూతితో పరిగణించాల్సిన అవసరం ఉందన్నారు. ఇక ఆర్టీసీ కార్మికులు సమన్మయంతో వ్యవహరించాలని, సమస్యల పరిష్కారానికి శాంతియుత మార్గాలను అనుసరించాలని ఆత్మహత్యలు పరిష్కారం కాదని విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే కార్మికుల డిమాండ్లపై చర్యలు తీసుకోవాలని కోరారు.

# అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లు

**● రాయపోల్ మండల కాంగ్రెస్ అధ్యక్షులు తప్పెట సుధాకర్.**
**● వీరారెడ్డిపల్లిలో ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశాలు.**



**రారపోల్ ఎప్రిల్ 24., ( ప్రజావాణి):** సిద్దిపేట జిల్లా రాయపోల్ మండలంలోని వీర రెడ్డి పల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా అర్హులైన ప్రతి కుటుంబానికి గృహ సౌకర్యం కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని రాయపోల్ మండల కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు తప్పటి సుధాకర్, వీరారెడ్డిపల్లి సర్పంచ్ రొయ్యల సుగుణ శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం రాయపోల్ మండలం వీరారెడ్డిపల్లి గ్రామంలో గొల్ల వెంకటేశం--మంగమ్మ, తిరుడి మల్లేశం--భాగ్యమ్మల ఇందిరమ్మ ఇళ్లను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేదలకు సొంత ఇల్లు కల్పించడం ప్రభుత్వ ప్రాధాన్య కార్యక్రమమని తెలిపారు. అర్హులైన ప్రతి కుటుంబానికి పారదర్శకంగా ఇళ్లు మంజూరు చేస్తూ గృహహీనుల సమస్యను పరిష్కరించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. లబ్ధిదారులు నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ ఇళ్ల నిర్మాణాన్ని సకాలంలో పూర్తి చేసుకోవాలని సూచించారు. గ్రామాల్లో మౌలిక వసతుల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారిస్తోందని పేర్కొన్నారు.
కార్యక్రమంలో ఉప సర్పంచ్ విష్ణువర్ధన్, పంచాయతీ కార్యదర్శి భాగ్యలక్ష్మి, వార్డు సభ్యులు గొల్ల వసంత, రాగి పోచమ్మ, గిరిపల్లి మహిపాల్, రేషన్ డీలర్ గొల్ల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# కొత్తపేటలో ఘనంగా జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవం

**● గ్రామంలోకి ఐస్‌క్రీమ్ బండ్లను నిషేధించిన సర్పంచ్ మహేందర్ రెడ్డి**





**జగిత్యాల స్టాఫ్ రిపోర్టర్, ఎండపల్లి ఏప్రిల్ 24 (ప్రజావాణి):** జగిత్యాల జిల్లా ఎండపల్లి మండలం కొత్తపేట గ్రామంలో శుక్రవారం రోజున జాతీయ పంచాయతీరాజ్ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన గ్రామ సభలో స్థానిక సర్పంచ్ జీరెడ్డి మహేందర్ రెడ్డి పాల్గొని ప్రజలకు శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ఏప్రిల్ 24, 1993 న దేశంలో పంచాయతీరాజ్ వ్యవస్థ అమలులోకి వచ్చిందని గుర్తు చేశారు. గ్రామ పంచాయతీల పరిధిలో ప్రజలు తమను తాము స్వయంగా పరిపాలించుకోవడమే ఈ వ్యవస్థ ప్రధాన ఉద్దేశమని ఆయన వివరించారు. గ్రామ సభలో ప్రజలు ఎదుర్కొంటున్న పలు సమస్యలను స్థానికులు సర్పంచ్ దృష్టికి తీసుకువచ్చారు. ముఖ్యంగా వేసవి కాలంలో తాగునీటి ఎద్దడి కలగకుండా చూడాలని కోరగా. దీనిపై ఆయన స్పందిస్తూ.... ఎస్సీ కాలనీ వద్ద ఉన్న బావిని తక్షణమే శుభ్రం చేయించి, రెండు మూడు రోజుల్లోనే ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తామని హామీ ఇచ్చారు. అంతేకాకుండా ఈ సమావేశం లో గ్రామస్తుల ఆరోగ్యం, భద్రత దృష్ట్యా కొన్ని కఠిన నిర్ణయాలు తీసుకున్నారు. వేసవిలో గ్రామంలోకి ఐస్‌క్రీమ్ బండ్లు రాకుండా నిషేధించారు, ఐస్‌క్రీమ్‌లు తినడం వల్ల పిల్లలకు గొంతు నొప్పి, జలుబు, దంత సమస్యలు, నోటి పూత (అల్సర్లు), ఐస్ క్రీమ్ తయారీలో వాడే రంగుల వల్ల వాంతులు, జీర్ణక్రియ దెబ్బతినడం వంటి సమస్యలతో పాటు దీర్ఘకాలంలో క్యాన్సర్ వంటి ప్రమాదా లు పొంచి ఉన్నాయని సర్పంచ్ హెచ్చరించారు. గ్రామంలో 18 ఏళ్లలోపు పిల్లలు వాహనాలు నడపడాన్ని పూర్తిగా నిషేధిస్తున్నట్లు ప్రకటించారు. పిల్లల భద్రత దృష్ట్యా తల్లిదండ్రులు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ పాలకవర్గం, వివిధ శాఖల అధికారులు, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఇంటర్ ఫలితాల్లో ఆవునూర్ అమ్మాయి ప్రభంజనం..

**● ఎంపీసీ లో 1000/995 మార్కులతో రాష్ట్ర స్థాయిలో ద్వితీయ ర్యాంక్.**
**● గ్రామపంచాయతీ లో హారిక ను సన్మానించిన సర్పంచ్, గ్రామస్తులు.**



**రాజన్న సిరిసిల్ల /ప్రజావాణి**
రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండలం ఆవునూర్ గ్రామానికి చెందిన అతికం హారిక ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సర ఫలితాల్లో అద్భుత ప్రతిభ కనబరిచి గ్రామానికి గర్వకారణంగా నిలిచింది. గీత కార్మిక కుటుంబానికి చెందిన హారిక ఎంపీసీ విభాగంలో 995/1000 మార్కులు సాధించి రాష్ట్ర స్థాయిలో ద్వితీయ ర్యాంక్ దక్కించుకుంది. సాధారణ కుటుంబం నుంచి వచ్చిన హారిక కష్టపడి చదివి రాష్ట్ర ర్యాంకర్‌గా నిలవడం గ్రామ ప్రజలను ఆనందానికి గురిచేసింది. ఆమె విజయంతో ఆవునూర్ గ్రామం పేరు రాష్ట్రవ్యాప్తంగా మార్మోగింది. ఈ సందర్భంగా జాతీయ పంచాయతీ రాజ్ దినోత్సవం సందర్భంగా గ్రామ పంచాయతీ కార్యాలయంలో హారికతో పాటు ఆమె తల్లిదండ్రులను గ్రామ సర్పంచ్ ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ మొహమ్మద్ వాజీద్, ఏపీఓ ఆనంద్, గ్రామ సెక్రటరీ, వార్డ్ సభ్యులు, వివోలు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొని హారికను అభినందించారు.

# సందీప్ జ్ఞాపకార్థం ముత్తారం గ్రామానికి ఫ్రీజర్ బాక్స్ విరాళం

● సేవభావం చాటుకున్న సందీప్ బ్రదర్స్



**ముదిగొండ ప్రతినిధి ఏప్రిల్ 24 ప్రజావాణి:** నేత్రదానం అనంతరం ముత్తారం గ్రామ పంచాయతీకి సేవా కార్యక్రమం సందీప్ జ్ఞాపకార్థం దశదిన కార్యక్రమం సందర్భంగా కుటుంబ సభ్యులు గ్రామ ప్రజలు వాడుకొనేలా ముత్తారం గ్రామ పంచాయతీకి 80 వేల రూపాయలు విలువ గల మృతదేహ ఫ్రీజర్ బాక్స్‌ను సందీప్ అన్నదమ్ములు విరాళంగా అందజేశారు. అంతకుముందు సందీప్ మరణించిన రోజే అతని నేత్రాలను దానం చేసి మరో ఇద్దరి జీవితాల్లో వెలుగు నింపిన కుటుంబ సభ్యులు, ఈసారి కూడా తమ సేవాభావాన్ని చాటుకున్నారు. అత్యవసర సమయాల్లో గ్రామ ప్రజలకు ఉపయోగపడేలా ఈ నిర్ణయం తీసుకోవడం ద్వారా కుటుంబ సభ్యులు మరోసారి మానవత్వాన్ని ప్రదర్శించారు. ఈ సందర్భంగా గ్రామ పెద్దలు, స్థానికులు కుటుంబ సభ్యులను అభినందిస్తూ వారి నిర్ణయాన్ని ప్రశంసించారు. ఇలాంటి సేవా కార్యక్రమాలు సమాజానికి ఆదర్శంగా నిలుస్తాయని తెలిపారు. యువకుడి మరణం ఒకవైపు తీవ్ర విషాదాన్ని మిగిల్చినా, అతని పేరుతో కొనసాగుతున్న సేవా కార్యక్రమాలు గ్రామంలో మానవత్వానికి నిదర్శనంగా నిలుస్తున్నాయి. ఒకవైపు బాధాకరం , మరోవైపు గర్వభావంతో గ్రామం మొత్తం సందీప్‌ను స్మరించుకుంటోంది.

# వడదెబ్బ నివారణ హోమియోపతి చుక్కల మందు పంపిణి

● సదాశయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఎస్ ఎం ఎస్ ప్లాంట్ లో మెడికల్ క్యాంపు.





**గోదావరిఖని,మన సమగ్ర ప్రజావాణి ఏప్రిల్ 24:** సింగరేణి రామగుండం ఎస్ ఎం ఎస్ ప్లాంట్ ఉద్యోగులకు వేసవి జాగ్రత్తలు వివరిస్తూ, వడదెబ్బ నివారణకు హోమియోపతి చుక్కల మందును ఉచితంగా పంపిణీ చేశారు. శుక్రవారం ఉదయం ప్లాంట్ ఆవరణలో సదాశయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మెడికల్ క్యాంపు నిర్వహించారు. ఉపరితల గనిలో ఎండలో బ్లాస్టింగ్ కోసం డ్రిల్ హోల్స్ లో మందు నింపే పనులు చేసే కార్మికులు తీవ్ర ఎండకు వడదెబ్బకు గురికాకుండా ముందస్తు జాగ్రత్తగా ఈ క్యాంపు ఏర్పాటు చేశారు. ప్లాంట్ లో పనిచేసే సుమారు 90 మంది కాంట్రాక్టు,శాశ్వత ఉద్యోగులకు హోమియో చుక్కల మందు వేశారు. ఈ కార్యక్రమంలో సదాశయ ఫౌండేషన్ జాతీయ కార్యదర్శి చౌడవరపు లింగమూర్తి, సలహాదారు నూక రమేష్, ఎస్ ఎం ఎస్ ప్లాంట్ మేనేజర్ శరవరన్,కొలిపాక సారయ్య, ప్లాంట్ ఉద్యోగులు పాల్గొన్నారు.

# ఆర్టీసీ కార్మికులారా ఆత్మహత్యలు వద్దు--తెగించి పోరాడుదాం

● సిపిఐ నేత రూపేష్ పిలుపు



**బెజ్జంకి, ఏప్రిల్ 24(ప్రజావాణి):** ఆర్టీసీ కార్మికుల న్యాయమైన డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని కోరుతూ కొనసాగుతున్న సమ్మెకు భారత కమ్యూనిస్ట్ పార్టీ (సిపిఐ) బెజ్జంకి సమితి పూర్తి మద్దతు ప్రకటించింది. సిపిఐ మండల కార్యదర్శి బోనగిరి రూపేష్ మాట్లాడుతూ,సమ్మె మూడవ రోజుకు చేరుకున్నప్పటికీ ప్రభుత్వం సానుకూలంగా స్పందించడం లేదని విమర్శించారు. ఇటీవల శంకర్ గౌడ్ ఆత్మహత్య రాష్ట్రవ్యాప్తంగా తీవ్ర విషాదాన్ని కలిగించిందని ఆయన పేర్కొన్నారు. కార్మిక సంఘాలపై పాలకులకు ఎందుకు భయం ఉందని ప్రశ్నిస్తూ, సమ్మె చేసే హక్కును అణగదొక్కడం సరికాదని అన్నారు. ప్రజా రవాణాను ప్రైవేటీకరణ వైపు నడిపించడం ఆందోళనకరమని పేర్కొన్నారు. ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయాలని, అలాగే శంకర్ గౌడ్ కుటుంబానికి రూ.50 లక్షల పరిహారం అందించాలని డిమాండ్ చేశారు. కార్మికులు ఆత్మహత్యలకు పాల్పడకుండా, తమ హక్కుల కోసం ఐక్యంగా పోరాడాలని రూపేష్ తెలిపారు.

# ఐకెపి సెంటర్లో ఓ ఆర్ ఎస్ పాకెట్స్ పంపిణీ



**గరిడేపల్లి ప్రజావాణి ఏప్రిల్ 24:** ప్రాథమిక ఆరోగ్య కేంద్రం గరిడేపల్లి డాక్టర్ వి నరేష్ ఆధ్వర్యంలో ఐకెపి సెంటర్ గరిడేపల్లి యందు ఓఆర్ఎస్ ప్యాకెట్స్ పంపిణీ చేయడం జరిగినది ఈ సందర్భంగా వడదెబ్బ గురిశీచి వివరించడం జరిగినది ఉదయం 11 గంటల లోపు మధ్యాహ్నం మూడు గంటల తర్వాత పని చేసుకోవాలని సూచించారు ఒకవేళ తప్పని పరిస్థితుల్లో బయటకు వెళితే గొడుగు చెప్పులు ధరించాలని కాటన్ దుస్తులు ధరించాలని టోపీ పెట్టుకోవాలని సూచించారు రోడ్లపై దొరికే పానీయాలు తీసుకోవద్దని తెలిపారు మజ్జిగ నిమ్మ రసాలు కొబ్బరి నీళ్లు తీసుకోవాలని సూచించారు ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ తీగల నరసింహ వెంకటరమణ కవిత హమాలీలు తదితరులు పాల్గొన్నారు

# ప్రతిభ రత్న అవార్డును అందుకున్న డాక్టర్ బాలు



**ప్రజావాణి ఏప్రిల్:24 కామారెడ్డి జిల్లా ప్రతినిధి** హైదరాబాద్ లోని రవీంద్రభారతిలో అవార్డు ప్రధానం కామారెడ్డి జిల్లా కేంద్రానికి చెందిన ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్,రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు ప్రతిభా రత్న టాలెంట్ అవార్డు 2026 ను ఈ రోజు హైదరాబాద్ లోని రవీంద్రభారతిలో అందుకోవడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఐవిఎఫ్ జాతీయ సీనియర్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఉప్పల శ్రీనివాస్ గుప్త,హ్యూమన్ రైట్స్ పబ్లిక్ ప్రొటెక్షన్ సర్వీస్ నేషనల్ చైర్మన్ కొంపల్లి సత్యనారాయణ,నేషనల్ ఇన్ చార్జ్ బీరెల్లి చంద్రశేఖర్ గుప్త లు సంయుక్తంగా అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా అవార్డు గ్రహీత డాక్టర్ బాలు మాట్లాడుతూ ఆపదలో ఉన్నవారికి సకాలంలో రక్తాన్ని అందజేయడానికి ఎల్లవేళలా కృషి చేస్తానని, మానవ జీవితానికి సార్థకత సేవా మార్గమే నని అన్నారు. తలసేమియా బాధిత చిన్నారుల ప్రాణాలను కాపాడడం కోసం మరిన్ని రక్త దాన శిబిరాలను రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తామని అన్నారు.

# గ్రామాల అభివృద్ధిలో శాఖ కీలకం

● రాయపోల్ సర్పంచ్ మాసంపల్లి రాజు.

**రాయపోల్ ఎప్రిల్ 24.( ప్రజావాణి):** ప్రజాస్వామ్యానికి గ్రామ పంచాయతీ పునాది లాంటిదని. ఆ వ్యవస్థ బలంగా ఉన్నప్పుడే అన్ని రంగాల్లో అభివృద్ధి సాధ్యపడుతుందని సిద్దిపేట జిల్లా రాయపోల్ సర్పంచ్ మాసంపల్లి రాజు. ఉప సర్పంచ్ హనుమంతు రాజు అన్నారు. జాతీయ పంచాయతీ రాజ్ దినోత్సవం సందర్భంగా శుక్రవారం గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన గ్రామ సభను నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంతాల పాలనకు స్థానిక సంస్థలు ఎన్నికలను పంచాయతీ రాజ్ వ్యవస్థగా పేర్కొనడం జరిగిందన్నారు. గ్రామీణ స్వయం పాలనకు పునాది పల్లెలను శక్తివంతం చేయడంలో పంచాయతీరాజ్ వ్యవస్థ ఎంతో కీలకంగా పనిచేస్తుందని పేర్కొన్నారు. గ్రామాల్లో ప్రజా సమస్యల



పరిష్కారంతోపాటు గ్రామాన్ని అభివృద్ధి చేయడానికి ప్రజల భాగస్వామ్యం ఎంతో అవసరం అన్నారు. గ్రామాలు పచ్చదనం ఉండాలంటే ప్రతి ఒక్కరు చెట్లు నాటే కార్యక్రమానికి శ్రీకారం చుట్టాలన్నారు. వీధులన్నీ పరిశుభ్రంగా ఉంటే గ్రామం మరింత అభివృద్ధిలో ముందుకు సాగుతుందన్నారు. పంచాయతీరాజ్ ద్వారా వస్తున్న నిధులను గ్రామాభివృద్ధికి సక్రమంగా వినియోగించి గ్రామాభివృద్ధిలో పార్టీలకు అతీతంగా ముందుకు రావాలన్నారు. గ్రామంలో నెలకొన్న సమస్యలను దశలవారీగా పరిష్కారానికి కృషి చేస్తున్నామని. ముఖ్యంగా పరిసరాల పరిశుభ్రత. మురికి కాల్వల నిర్మాణం. సిసి రోడ్లు. రోడ్ల విస్తరణ. విదీపాలు తదితర అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి మండలంలో రాయపోల్ గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా అభివృద్ధి చేయడమే లక్ష్యమన్నారు. కాగా రాయపోల్ మండలంలోని ఆయా గ్రామాల్లో పంచాయతీ కార్యాలయం వద్ద సర్పంచ్ ల అధ్యక్షతన పంచాయతీరాజ్ దినోత్సవం ఘనంగా జరుపుకున్నారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి. ఎంపీ ఓ శివకుమార్. పంచాయతీ వార్డు సభ్యులు గౌరీ గారి పరుశురాములు. జోగు నరసింహులు. మాసంపల్లి యాదగిరి. సమర్ రాములు ఆశ వర్కర్లు . అంగన్వాడి టీచర్లు. వెలుగు సిబ్బంది. గ్రామ ప్రజలు యువకులు తదితరు పాల్గొన్నారు.

# శ్రీశైలం దేవస్థానంలోని భక్తుల సదుపాయాలపై కార్యాచరణ ప్రణాళిక

- సదుపాయాల కల్పనకై కార్యాచరణ ప్రణాళిక
- మెరుగైన సౌకర్యాలపట్ల ప్రత్యేకశ్రద్ధ
- ఎప్పటికప్పుడు సౌకర్యాల పర్యవేక్షణ
- భక్తుల సంతృప్తే ప్రధానధ్యేయం
- యం. శ్రీనివాసరావు, కార్యనిర్వహణాధికారి

**నంద్యాల జిల్లా శ్రీశైలం ఏప్రిల్ 24 (ప్రజావాణి):** క్షేత్రాన్ని సందర్శించే భక్తులకు కల్పించాల్సిన సౌకర్యాలపట్ల అన్ని విభాగాలు కూడా ప్రణాళికలను రూపొందించుకుని, తదనుగుణంగా కార్యాచరణ చేపట్టాలని కార్యనిర్వహణాధికారి శ్రీ యం. శ్రీనివాసరావు అధికారులను ఆదేశించారు. ఈ రోజు ( 24.04.2026) భక్తులకు కల్పించాల్సిన సౌకర్యాల కార్యాచరణకు సంబంధించి కార్యనిర్వహణాధికారి అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వసతి, ఆలయం, దర్శనాలు, అన్నప్రసాదవితరణ, ఇంజనీరింగ్, పారిశుద్ధ్యం మొదలైన విభాగాలన్నీ కూడా తగు కాలపరిమితిని నిర్ధారించుకుని తదనుగుణంగా సౌకర్యాలను మెరుగుపర్చాలన్నారు. పది రోజుల వ్యవధితో స్వల్పకాలిక ప్రణాళిక, 3 మాసాల వ్యవధితో మధ్యకాలిక ప్రణాళిక, ఒక సంవత్సర కాలపరిమితితో దీర్ఘకాలిక ప్రణాళికతో ఆయా విభాగాలు కార్యాచరణను రూపొందించుకోవాలని పేర్కొన్నారు. ఈ సందర్భంగా విభాగాల వారిగా చేపట్టవలసిన ఆయా పనుల గురించి అధికారులకు దిశానిర్దేశం చేశారు. దేవస్థానంలోని ప్రతీ ఉద్యోగి కూడా సౌకర్యాల కల్పనే ప్రధానలక్ష్యంగా విధులు నిర్వర్తించాలన్నారు. ఎట్టి పరిస్థితులలో కూడా విధులలో అలసత్వం ఉండకూడదన్నారు. విధుల నిర్వహణలో జవాబుదారితనం వుండాలన్నారు. దర్శనం ఏర్పాట్లు, మంచినీటి సదుపాయం,అన్నప్రసాదవితరణ,



ఉచిత ప్రసాదవితరణ, శౌచాలయాల నిర్వహణ, పారిశుద్ధ్య నిర్వహణ వంటి మౌలిక వసతులపై భక్తుల నుంచి 90శాతం సానుకూలత స్పందన ఉండాలన్నారు. అందుకనుగుణంగానే ఉద్యోగులు విధులు నిర్వర్తించాల్సి ఉందన్నారు. ఆలయ ప్రాంగణంలో కూడా అవసరమైన చోట్ల చలువపందిర్లు వేయాలన్నారు. ఆలయంలో అభిషేక పూజాసామాగ్రి కేంద్రం నుంచి కల్యాణమండపం మెట్ల వరకు మరియు మనోహరగుండం పైభాగంలో గల మూడు శివాలయాల ప్రదేశంలో చలువపందిర్లు ఉండాలన్నారు. భక్తులు వేచివుండేందుకు వీలుగా అవసరమైనచోట్ల గ్రీన్ మ్యాట్ ఏర్పాటు కూడా ఉండాలన్నారు. సామూహిక అభిషేక సేవాకర్తల సౌకర్యం కోసమై ప్రధాన ధ్వజస్తంభం కుడివైపునుండి త్రిఫల వృక్షం, అమ్మవారి ఆలయం మెట్లమార్గం మీదుగా అక్కమహాదేవి అలంకార మండపం వరకు కూడా చలువపందిర్లు ఉండాలన్నారు. అమ్మవారి ఆలయం వెనుకభాగంనుంచి ఘంటామఠం వరకు, అదేవిధంగా అమ్మవారి ఆలయం వెనుకభాగం నుంచి ప్రసాదాల విక్రయకేంద్రం వరకు మరియు హరిహరరాయ గోపురం నుంచి ఉమారామలింగేశ్వరాలయం వరకు కూడా చలువపందిర్లు వేయాలన్నారు.



అవసరమైనచోట్ల కొబ్బరిపీచు కార్పెట్లను కూడా వేయాలన్నారు. క్యూ కాంప్లెక్సులోనూ, క్యూలైన్లలోనూ, ఆలయ ప్రాంగణంలోనూ నిరంతరం మంచినీటి సరఫరా ఉండాలన్నారు. అవసరమైనచోట్ల త్రాగునీటి కోసం మట్టికుండలను ఏర్పాటు చేయాలన్నారు. పెరుగుతున్న ఎండతీవ్రత కారణంగా భక్తులకు మంచినీటిని కల్పించేందుకు క్షేత్రపరిధిలోని ప్రధాన కూడళ్ళలో ఉచిత చలివేంద్రాలను ఏర్పాటు చేయాలన్నారు. అన్నప్రసాదాలు రుచికరంగా ఉండేవిధంగా సంబంధిత అధికారులు నిరంతరం పర్యవేక్షిస్తుండాలన్నారు. భక్తుల అధికసమయం వేచివుండకుండా త్వరితగతిన అన్నప్రసాదాల అందజేత ఉండాలన్నారు. భక్తుల సౌకర్యార్థం ఉదయం వేళలో క్యూకాంప్లెక్సునందు వేడిపాలను కూడా అందజేయాలన్నారు. అదేవిధంగా క్యూకాంప్లెక్సులో అల్పాహారాన్ని కూడా నిరంతరం అందజేస్తుండాలన్నారు. దేవస్థానం కల్పిస్తున్న సౌకర్యాల పట్ల భక్తులకు అవగాహన కలిగేవిధంగా తగు ప్రచార బోర్డులను ఏర్పాటు చేయాలని ఇంజనీరింగ్ మరియు శ్రీశైలప్రభ విభాగాన్ని ఆదేశించారు. పారిశుద్ధ్య నిర్వహణ పకడ్బందీగా ఉండాలన్నారు. సంబంధిత పర్యవేక్షక సిబ్బంది క్షేత్రపరిధిలోని ప్రతి వీధిలో కూడా పారిశుద్ధ్య పర్యవేక్షణలను చేస్తుండాలన్నారు. దేవస్థానం కల్పిస్తున్న సౌకర్యాల ను ఆలయ ప్రసార వ్యవస్థ ద్వారా ప్రసారం చేస్తుండాలన్నారు. దీని వలన భక్తులు ఆయా సదుపాయాలను వినియోగించుకునే వీలు కలుగుతుందన్నారు. ఈ సమావేశంలో అన్ని శాఖల అధికారులు, వివిధ విభాగాల పర్యవేక్షకులు, సంబంధిత సిబ్బంది పాల్గొన్నారు.

# కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణ ఆత్మ బలి దానాలు చేసుకోవడం కోసం కాదు.

● బిఆర్ఎస్ మండల ఉపాధ్యక్షుడు గుండు ముత్తయ్య గౌడ్.

**యాదాద్రి జిల్లా మన ప్రజావాణి జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 24:** సమ్మె చేస్తున్న ఆర్టీసీ కార్మికులు తీవ్రమైన ఆందోళనతో , ఉద్వేగానికి లోనై ఆత్మహత్య ప్రయత్నాలకు వెళ్ళడం అత్యంత బాధాకరమని భువనగిరి మండల బిఆర్ఎస్ పార్టీ ఉపాధ్యక్షులు గుండు ముత్తయ్య గౌడ్ అన్నారు. తెలంగాణ అమరులు తమ పోరాటాలతో సాధించిన తెలంగాణ , తిరిగి సమస్యలతో ఆత్మ బలి దానాల కోసం కాదు. కార్మిక సోదరులారా , తెలంగాణ బిడ్డలైన మీలో ఎవరు ఇటువంటి దుఃఖానికి గురైనా , తెలంగాణ యావత్



ప్రజానీకం మొత్తం కలతతో బాధపడుతుంది. దయచేసి ఎవ్వరూ ఇటువంటి చర్యలకు పాల్పడవద్దని చేతులెత్తి వేడుకుంటున్నాను. ఆత్మహుతి ప్రయత్నం చేసుకొన్న నర్సంపేట సోదరుడు శంకర్ గౌడ్ చికిత్స పొందుతూ మృతి చెందారు. మృతునికి గౌడ కులస్తుల తరపున జోహార్లు తెలుపుతూ వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియ జేస్తున్నాము. ఆర్టీసీ కార్మికుల సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం నెరవేర్చే వరకు వారు చేస్తున్న సమ్మెకు మద్దతుగా నిలిచి బిఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందన్నారు. ప్రభుత్వం తక్షణమే ఈ సమస్యను పరిష్కరించి, పరిస్థితిని చక్కదిద్దాల్సిన బాధ్యత వహించాలని భువనగిరి బిఆర్ఎస్ పార్టీ మండల ఉపాధ్యక్షుడు గుండు ముత్తయ్య గౌడ్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# ఉపాధి హామీ పథకంలో ఆదర్శంగా నిలిచిన కొలనూర్ ఫీల్డ్ అసిస్టెంట్‌కు నగదు పురస్కారం

● జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

**ప్రజావాణి జిల్లా ప్రతినిధి పెద్దపల్లి, ఏప్రిల్ 24:** కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీ పనుల్లో పారదర్శకత పెంపొందించేందుకు ప్రవేశపెట్టిన ఫేస్ అథెంటికేషన్ యాప్ ద్వారా కూలీల హాజరు నమోదు ప్రక్రియలో విశేష ప్రతిభ కనబరిచిన ఓదెల మండలంలోని కొలనూర్ గ్రామం జిల్లాలో ఆదర్శంగా నిలిచింది. గత వారం రోజులుగా నిరంతరాయంగా రోజుకు గరిష్టంగా 194 మంది కూలీలతో పనులు నిర్వహిస్తూ, జిల్లాలోనే రికార్డు స్థాయిలో హాజరు నమోదు చేయడంలో కొలనూర్ గ్రామం ముందంజలో ఉంది. ఈ కృషికి గాను ఆ గ్రామ ఫీల్డ్ అసిస్టెంట్ మిడిదొడ్డి స్వప్నను జిల్లా యంత్రాంగం అభినందించింది. ఈ సందర్భంగా శుక్రవారం జిల్లా కలెక్టరేట్‌లో నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష స్వప్నకు రూ. 5,000 నగదు పురస్కారం (చెక్ రూపంలో) అందజేసి సత్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్



మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతాల్లో కూలీలకు ఉపాధి కల్పించడంలో కొలనూర్ గ్రామం ఆదర్శంగా నిలిచిందని కొనియాడారు. జిల్లాలోని ఇతర గ్రామ పంచాయతీలు కూడా ఇదే స్ఫూర్తితో కూలీలకు గరిష్ట స్థాయిలో ఉపాధి కల్పించేందుకు కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి కాళిందిని, అదనపు జిల్లా కార్యక్రమ సమన్వయకర్త సత్యనారాయణ, ఇతర శాఖాధికారులు పాల్గొన్నారు.

# శంకర్ గౌడ్ ది ఆత్మహత్య కాదు.. ప్రభుత్వ హత్యే...

- ఆర్టీసీ కార్మికుల పక్షాన బీఆర్ఎస్ పోరాటం...
- బి అర్ ఎస్ పార్టీ నాయకులు తోట ఆగయ్య, జిందం చక్రపాణి

**రాజన్న సిరిసిల్ల /ప్రజావాణి :**ఆర్టీసీ కార్మికుడు శంకర్ గౌడ్ ఆత్మహత్య ఘటనపై బీఆర్ఎస్ నాయకులు తోట ఆగయ్య, జిందం చక్రపాణి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇది ముమ్మాటికీ ప్రభుత్వ హత్యేనని వారు అభివర్ణించారు. సిరిసిల్ల పట్టణంలోని కొత్త బస్టాండ్ లో ఆర్టీసీ కార్మికులు సమ్మె చెప్పట్టగా వారికి బి అర్ ఎస్ పార్టీ మద్దతు తెలపడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.....కార్మికుల సమస్యల పట్ల ప్రభుత్వం చూపుతున్న నిర్లక్ష్యమే ఈ బలిదానానికి కారణమని వారు మండిపడ్డారు.?గత కేసీఆర్ ప్రభుత్వం ఆర్టీసీ కార్మికుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని వారిని ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తిస్తూ చారిత్రాత్మక




జీఓను విడుదల చేసిందని కౌశిక్ రెడ్డి గుర్తు చేశారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ఆ జీఓను అమలు చేయడంలో విఫలమైందని, దీనివల్ల కార్మికుల్లో అభద్రతా భావం పెరిగిందని ఆయన విమర్శించారు.
"కేసీఆర్ హయాంలో ఏటా 1500 కోట్లు కేటాయించి ఆర్టీసీని బలోపేతం చేశాం. కానీ నేడు నిధుల కొరత, ప్రభుత్వ ఉదాసీనత వల్ల సంస్థ ఆర్థికంగా కునారిల్లుతోంది." అని పాడి కౌశిక్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. కార్మికుల పెండింగ్ డిమాండ్లను తక్షణమే పరిష్కరించాలని, ఆర్టీసీ కార్మికులకు పూర్తిస్థాయిలో ఉద్యోగ భద్రత కల్పించాలని, నష్టాల్లో ఉన్న సంస్థను ఆదుకోవడానికి తగినన్ని నిధులు విడుదల చేయాలని డిమాండ్ చేశారు.
కార్మికులకు విజ్ఞప్తి చేస్తూ......
కార్మికులు ఎవరూ అధైర్యపడి ఆత్మహత్యలకు పాల్పడవద్దని ఆయన కోరారు. సమస్యలపై కలిసికట్టుగా పోరాడుదామని, బీఆర్ఎస్ పార్టీ ఎల్లప్పుడూ కార్మికుల పక్షాన ఉండి అండగా నిలుస్తుందని ఆయన హామీ ఇచ్చారు. ప్రభుత్వ మొండి వైఖరిని ఎండగట్టేందుకు సిద్ధంగా ఉన్నామని హెచ్చరించారు.

# ఎంపీటీసీ జడ్పిటిసి స్థానాలను ఎస్టీలకు కేటాయించాలి

- తెలంగాణ గిరిజన శక్తి హుజూర్నగర్ నియోజకవర్గ అధ్యక్షులు గుగులోతు అంజి నాయక్



**గరిడేపల్లి ప్రజావాణి ఏప్రిల్ 24:**రానున్న ఎన్నికల్లో ఎంపిటిసి జడ్పిటిసి రిజర్వేషన్ గరిడేపల్లి మండలానికి ఎంపీపీ జడ్పిటిసి స్థానాలకు ఎస్టీలకు రిజర్వ్ డు కేటాయించాలని తెలంగాణ గిరిజన శక్తి నియోజవర్గ అధ్యక్షుడు గుగులోతు అంజి నాయక్ కోరారు. మండల కేంద్రమైన గరిడేపల్లిలో ఆయన విలేకరుల తో మాట్లాడుతూ గరిడేపల్లి మండలం ఏర్పాటు నుంచి ఎంపీటీసీ, జెడ్పీటీసీ స్థానాలు ఇప్పటిదాకా ఎస్టీలకు కేటాయించలేదని రానున్న ఎన్నికల్లో ఎంపిటిసి జడ్పిటిసి ఈ రెండు స్థానాలకు ఎస్టీలకు కేటాయించాలని కోరారు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించబోతున్న ఎంపిటిసి జడ్పిటిసి ఎలక్షన్ లో ఈసారి గరిడేపల్లి మండలంలో స్థానాల్లో గిరిజనులను కేటాయించాలని కోరారు మండలంలో ఉన్న ఎస్సీ బిసి అన్ని సామాజిక వర్గాల వారు పదవులు పొందాలని కేవలం గిరిజనులకు మాత్రమే ఎంపిటిసి జెడ్పిటిసి రిజర్వేషన్ రాక ఇప్పుడు దాకా అనుభవించలేకపోతున్నారని కనీసం రాష్ట్ర ప్రభుత్వం రిజర్వేషన్ కేటాయించలేదని ఎంపిటిసి జడ్పిటిసి రిజర్వేషన్ ఎస్టిలకు కేటాయించాలని గిరిజనులకు తగ్గిన న్యాయం చేయాలని కోరారు

# గ్రాడ్యుయేషన్ డే లో పాల్గొన్న మున్సిపల్ వైస్ చైర్మన్ ఆకుల సత్యనారాయణ (చిట్టిబాబు)

**మన సమగ్ర ప్రజావాణి ఏప్రిల్ 24 జోగిపేట్** అంగన్వాడీ పిల్లల గ్రాడ్యుయేషన్ డే రెండున్నర సంవత్సరాల నుండి ఐదు సంవత్సరాల వరకు కంప్లీట్ అయిన తర్వాత ప్రభుత్వ బడికి వెళ్లడానికి సిద్ధమైన చిన్నారి పిల్లలకు చిరు సన్మాన కార్యక్రమం వాళ్లకు వాళ్లు కోరుకున్న వస్తువులు చిన్నారి పిల్లలకు అలాగే పిల్లల తల్లులకు విజయ పాల ప్యాకెట్స్ మరియు గుడ్లు ఇతరత్రా వస్తువులను ఆ పిల్లల తల్లులకు అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమం లో ముఖ్య అతిథి గా మున్సిపల్ వైస్ చైర్మన్ ఆకుల సత్యనారాయణ (చిట్టిబాబు) అంగన్వాడీ టీచర్స్ మరియు 5 వార్డులకు సంబదించిన కౌన్సిలర్లు ఈ కార్యక్రమం లో పాల్గొనడం జరిగింది 16 వ వార్డు పట్లోళ్ల శ్రీనివాస్, 17 వ వార్డు నేనావత్ మేఘరాణి సైలన్, 18 వ వార్డు బేగరి శశిరేఖ అనిల్, 1 వ వార్డు గడ్డి అరుణ్ కుమార్ అలాగే అంగన్వాడి టీచర్స్ మరియా, నగ్మా, పుష్పలత, స్వరూప, సరిత, ఆయాలు, మరియు చిన్న పిల్లల





తల్లితండ్రులు మైనార్టీ నాయకుడు అద్దు, బాబా తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# వెలిదండ పాఠశాల అభివృద్ధికి మొదటి రోజే అపూర్వ స్పందన:

**గరిడేపల్లి ప్రజావాణి ఏప్రిల్ 24** గరిడేపల్లి మండలం వెలిదండ గ్రామంలో మన ఊరి బడిని భావితరాలకు దేవాలయంగా తీర్చిదిద్దే లక్ష్యంతో వెలిదండ ప్రభుత్వ పాఠశాల అభివృద్ధి కమిటీ చేపట్టిన విరాళాల సేకరణకు మొదటి రోజే గ్రామస్తుల నుండి విశేష స్పందన లభించింది. పాఠశాలలో అత్యాధునిక వసతుల కల్పన కోసం నిర్వహిస్తున్న "సాంస్కృతిక మేళా" నిధుల సేకరణ కార్యక్రమంలో ప్రతి కుటుంబం స్వచ్ఛందంగా భాగస్వాములవుతున్నారు.కుటుంబ సమేతంగా సహకారం కార్యక్రమం ప్రారంభమైన మొదటి రోజే గ్రామంలో సందడి నెలకొంది. ప్రతి ఇంట్లో ఎంతమంది సభ్యులు ఉంటే అంతమందికి టిక్కెట్లు కొనుగోలు చేస్తూ, తమ పిల్లల చదువుల కోసం గ్రామస్తులు పెద్ద మనసుతో సహకారం అందిస్తున్నారు. గ్రామ ప్రజలు, యువత, ముఖ్యంగా మహిళలు, వృద్ధ మహిళలు సైతం ఉత్సాహంగా ముందుకు వచ్చి తమ వంతు విరాళాలు అందజేయడం విశేషం.గ్రామస్తుల ఆనందంమొదటి రోజే లభించిన ఈ అద్భుతమైన స్పందనను చూసి గ్రామ పెద్దలు, కమిటీ సభ్యులు మరియు గ్రామస్తులు అత్యంత సంతోషంగా ఉన్నారు. మన ఊరి బడి అభివృద్ధి కోసం గ్రామం అంతా ఏకతాటిపైకి వచ్చి చూపిస్తున్న ఈ ఐకమత్యం అందరికీ ఆదర్శంగా నిలుస్తోంది.



# ఆర్టీసీ కార్మికుల సమ్మె కు సంపూర్ణ మద్దతు తెలిపిన బీఎస్పీ పార్టీ నాయకులు

**జమ్మికుంట ఏప్రిల్ 24 (ప్రజావాణి):**గత మూడు రోజులుగా ఆర్టీసీ కార్మికులు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా వారి న్యాయమైన డిమాండ్ల కోసం చేస్తున్న సమ్మెకు హుజురాబాద్ నియోజకవర్గం లోని బహుజన్ సమాజ్ పార్టీ బిఎస్పి నాయకులు ఆర్టీసీ డిపో వద్ద దీక్షలో పాల్గొని సంపూర్ణ మద్దతును ప్రకటించారుఈ సందర్భంగా బీఎస్పీ నాయకులు మాట్లాడుతూరాష్ట్ర ముఖ్యమంత్రి ఎన్నికల మేనిఫెస్టోలో పొందుపరిచిన 32 డిమాండ్లలో ప్రధానంగా మూడు డిమాండ్లు ఆర్టీసీ సంస్థను ప్రభుత్వంలో విలీనం చేయాలని, ఆర్టీసీ కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని, ఆర్టీసీ కార్మికులకు ఇవ్వవలసిన పెండింగ్ వేతనాలను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారుఅదేవిధంగా వరంగల్ జిల్లా నర్సంపేట్ డిపోలో గురువారం అమరుడైన ఆర్టీసీ కార్మికులు శంకర్ గౌడ్ మృతికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. వారి కుటుంబానికి కోటి రూపాయలు ఎక్స్గ్రేషియా కుటుంబంలో ఒకరికి ప్రభుత్వంలో ఉద్యోగం కల్పించాలని డిమాండ్ చేశారుఈ కార్యక్రమంలో బీఎస్పీ కరీంనగర్ పార్లమెంట్ ఇంచార్జ్ దొడ్డే సమ్మయ్య జిల్లా ఉపాధ్యక్షులు గిన్నారపు మహేందర్ హుజురాబాద్




నియోజకవర్గ ఇన్చార్జిలు వేల్పుల మల్లేష్.డాక్టర్ అంబాల ప్రభాకర్ (ప్రభు) నియోజకవర్గ అధ్యక్షులు మంద సమ్మయ్య ఎమ్మెల్యే ఎంపీ కంటెస్టెంట్ అభ్యర్థి మారపల్లి మొగిలయ్య రామ్ శ్రీనివాస్ మొలుగూరి రమేష్ ఆకునూరి అచ్యుత్ మామిండ్ల మల్లయ్య యాదవ్ గంగారపు ప్రవీణ్ మీడియాసోషల్ మీడియా ఇన్చార్జ్ మంద జగన్ తదితరులు పాల్గొన్నారు.





# శ్రీశైలం దేవస్థానంలోని అంకాళమ్మ వారికి విశేష పూజలు



**నంద్యాల జిల్లా శ్రీశైలం ఏప్రిల్ 24 (ప్రజావాణి):** లోకకల్యాణం కోసం శ్రీశైలక్షేత్ర గ్రామదేవత అయిన శ్రీ అంకాళమ్మవారికి ఈ రోజు (24.04.2026) ఉదయం అభిషేకం, విశేష పూజలను నిర్వహించడం జరిగింది.ప్రతీ శుక్రవారం రోజున శ్రీఅంకాళమ్మ వారికి దేవస్థానంసేవగా (సర్కారిసేవగా) ఈ విశేషపూజ జరిపించబడుతోంది.ఇందులో భాగంగా శ్రీఅంకాళమ్మవారికి అభిషేకం, విశేషఅర్చనలు, పుష్పాలంకరణ, కుంకుమార్చనలు జరిపించబడ్డాయి. కాగా శ్రీశైల క్షేత్రానికి గ్రామదేవతగా చెప్పబడుతున్న అంకాళమ్మ ఆలయం, ప్రధాన ఆలయానికి ఎదురుగాగల రహదారికి చివరలో కుడివైపున ఉత్తరముఖంగా ఉంది.ప్రకృతి శక్తుల యొక్క కళలే గ్రామ దేవతలని దేవీభాగవతంలో చెప్పబడింది.కాగా ఈ ప్రకృతి అంతా ఆదిపరాశక్తి స్వరూపమేనని మన ఆర్షవాఙ్మయం చెబుతోంది.చతుర్భుజాలను కలిగిన ఈ దేవి నాలుగు చేతులలో కుడివైపున క్రింది నుండి పైకి వరుసగా కత్తి, సర్పంలో చుట్టబడిన డమరుకం ఉండగా, ఎడమవైపున పానపాత్ర, త్రిశూలం ఉన్నాయి. కిరీట మకుటం గల ఈ దేవి వస్త్రాలంకురాలై కర్ణాభరణాలను, కంఠాభరణాలను కలిగి ఉంటుంది.కాగా కార్యక్రమం నిర్విఘ్నంగా జరిగేందుకు ముందుగా మహాగణపతిపూజ జరిపించబడింది. ఆ తరువాత లోకకల్యాణాన్నికాంక్షిస్తూ అర్చక స్వాములు సంకల్పాన్ని పఠించారు.అనంతరం పంచామృతాభిషేకం, హరిద్రోదకం, కుంకుమోదకం, గంధోదకం, పుష్పోదకం, జలముతో విశేషఅభిషేకం అర్చనలు నిర్వహించబడ్డాయి.

# ఆర్టీసీ కార్మికుల పక్షాన బీఆర్ఎస్ మద్దతు ఆర్టీసీ కార్మికుడు శంకర్ గౌడ్ ఆత్మ హత్య బాధాకరం

- శంకర్ గౌడ్ ది ఆత్మహత్య కాదు అది ప్రభుత్వ హత్య
- ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి

**జమ్మికుంట ఏప్రిల్ 24 (ప్రజావాణి)**ఆర్టీసీ కార్మికులకు బీఆర్ఎస్ పార్టీ సంపూర్ణ మద్దతు ప్రకటించింది ఆర్టీసీ కార్మికుడు శంకర్ గౌడ్ ఆత్మహత్యకు పాల్పడటం ఎంతో బాధాకరమని ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి తెలిపారు. ఈ సంఘటన ప్రభుత్వం కార్మికుల సమస్యలను ఎంతవరకు నిర్లక్ష్యం చేస్తోందో స్పష్టంగా తెలుస్తుంది ఆయన విమర్శించారుఆర్టీసీ కార్మికుల న్యాయమైన డిమాండ్లను వెంటనే నెరవేర్చాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్మికుల సమస్యలను పరిష్కరించకుండా కాలయాపన చేయడం వల్లే ఇటువంటి దురదృష్టకర సంఘటనలు చోటుచేసుకుంటున్నాయని అన్నారుతెలంగాణ రాష్ట్రంలో కెసిఆర్ నాయకత్వంలో బీఆర్ఎస్ ప్రభుత్వం ఆర్టీసీ కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా



గుర్తిస్తూ కీలకమైన జీఓ విడుదల చేసిందని గుర్తుచేశారు. ఆ జీఓను వెంటనే అమలు చేయాలని ప్రస్తుత ప్రభుత్వాన్ని కోరారుఅదే విధంగా బీఆర్ఎస్ ప్రభుత్వ కాలంలో ఆర్టీసీ అభివృద్ధి కోసం ప్రతి సంవత్సరం సుమారు ?1500 కోట్లు విడుదల చేసి సంస్థను బలోపేతం చేసిన విషయాన్ని ఆయన ప్రస్తావించారుకానీ ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం సరైన నిధులు కేటాయించకపోవడం సమస్యలను పట్టించుకోకపోవడం వల్ల ఆర్టీసీ ఆర్థికంగా దెబ్బతింటోందనిఆరోపించారుప్రస్తుత పరిస్థితుల్లో కార్మికులు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారు ఉద్యోగ భద్రత లేకపోవడం వంటి సమస్యలను ఎదుర్కొంటున్నారని తెలిపారు ప్రభుత్వం వెంటనే స్పందించి కార్మికులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారుఆర్టీసీ కార్మికులు ఎట్టి పరిస్థితుల్లోనూ ఆత్మహత్యలకు పాల్పడవద్దని ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. సమస్యల పరిష్కారం కోసం కలిసి పోరాటం చేయాలని, బీఆర్ఎస్ పార్టీ ఎప్పుడూ కార్మికుల పక్షాన నిలుస్తుందని హామీ ఇచ్చారు.

# నిధులు ఉన్న రోడ్లు సున్న.

**దుబ్బపల్లి. మన ప్రజావాణి.** మంతని మండలం దుబ్బ పల్లి గ్రామంలో ఏడవ ఐదవ వార్డు లో రోడ్డు లేక వార్డు ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారని అంటున్నారు ఐటీ మంత్రి దుద్దిల్లశ్రీధర్ బాబు రోడ్లకు డ్రైనేజీలకు 10 లక్షల రూపాయలు నిధులు కేటాయించిన గ్రామంలో రోడ్లు వేయకపోవడం చాలా బాధాకరం రోడ్లు ఎందుకు వేయడం లేదు? పాలకవర్గం పట్టించుకోకపోవడం లేక ఏమైనా లోపాలు ఉన్నాయా పాలకవర్గం సమాధానం చెప్పాలి . ఎందుకంటే వర్షాకాలం వస్తే చాలు ప్రజలు నడవాలంటే బురదలో నుండి నడవడం చాలా కష్టంగా ఉంటుంది ప్రజలు రోజువారి పనులకు వెళ్లాలంటే బురదలో నుండి నడవలేక పోతున్నారు పిల్లలను పాఠశాలలకు తీసుకుపోవాలన్నా చాలా ఇబ్బందులు పడుతున్నారు కాబట్టి ఇప్పటికైనా పాలకవర్గం స్పందించి ఏమైనా స్పర్ధలు ఉంటే రోడ్లపై కాకుండా ఆలోచించుకొని రోడ్లు వేయాలని ప్రజల సౌకర్యార్థం ఆలోచించాలని ప్రజలు అంటున్నారు







# ఏబిఏపి తమిళనాడు ఎన్నికల అధికారిగా జనగామ తిరుపతి

**గోదావరిఖని,మన సమగ్ర ప్రజావాణి ఏప్రిల్ 24 :**అఖిల భారతీయ అయ్యప్ప ధర్మ ప్రచార సభ అంతర్గత ఎన్నికలలో భాగంగా తమిళ నాడు రాష్ట్రంలో ఈ నెల 25, 26 శనివారం,ఆదివారం డిండిగల్,త్రిచ్చి,కరూర్, తిరుప్పూర్ జిల్లాలో జరిగే ఏబిఏపి ఎన్నికలకు గోదావరిఖని సంస్థ నుండి తెలంగాణ రాష్ట్ర పిఆర్ఓ జనగామ తిరుపతి ఎన్నికల అధికారిగా బాధ్యతలు నిర్వర్తించడానికి బయలుదేరి వెళ్లారు.ఈ అవకాశం కల్పించిన అఖిల భారతీయ అయ్యప్ప ధర్మ ప్రచార సభ జాతీయ అధ్యక్షుడు అయ్యప్ప దాస్ కి, ట్రస్ట్ సెక్రెటరీ వెంకటేషన్,వంశీ కృష్ణకి జనగామ తిరుపతి ధన్యవాదములు తెలిపారు. అఖిల భారతీయ అయ్యప్ప ధర్మ ప్రచార సభను తమిళ నాడు రాష్ట్రంలో మరింత పటిష్టపరుచట కోసం పారదర్శకంగ ఎన్నికలు నిర్వహించడం జరుగుతుందని ఆయన తెలిపారు.ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు చల్లా రవీందర్ రెడ్డి,భూతం రాజేశం,అబ్బ గంగాధర్,పర్స రామస్వామి, సర్వేష్,కోట రాజు,వడ్డెపెల్లి దినేష్, కొమురవెల్లి రాకేష్,సిరంగి శ్రీకాంత్,చొప్పరి రమేష్, అరుణ్,శంకర్, పలువురు అఖిల భారతీయ అయ్యప్ప ధర్మ ప్రచార సభ సభ్యులు అయ్యప్ప సేవలో తరిస్తున్న జనగామ తిరుపతికి అభినందనలు తెలిపారు.



# గోదావరిఖని ఆస్పత్రిలో ఆపరేషన్లు పెంచాలి: కలెక్టర్ కోయ శ్రీ హర్ష





**పెద్దపల్లి, ఏప్రిల్ 24:** గోదావరిఖని జనరల్ హాస్పిటల్‌లో ఆపరేషన్ల సంఖ్య పెంచాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ఆదేశించారు.ఆస్పత్రి పనితీరుపై శుక్రవారం నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ఆపరేషన్ థియేటర్‌లో వెంటనే సర్జరీలు ప్రారంభించాలని సూచించారు. క్రిటికల్ కేర్, ఐసీయూ విభాగాల్లో కూడా శస్త్రచికిత్సలకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని తెలిపారు.వైద్య సిబ్బంది కొరతపై ప్రతిపాదనలు పంపాలని, విధులను కచ్చితంగా నిర్వహించాలని అధికారులకు సూచించారు.

# గుడుంబా తయారీస్థావరలపై దాడులు రేగొండ ఎస్సై డి సుధాకర్




**రేగొండ ఏప్రిల్ 24 (ప్రజావాణి):-** జయశంకర్ భూపాలపల్లి రేగొండ మండలం దుమపిల్లపల్లి గ్రామంలో అక్రమ గుడుంబా తయారీ స్థావరాలపై ఆకస్మిక మెరుపు దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో అల్లె సారయ్య నివాసంలో సుమారు 4 లీటర్ల గుడుంబా స్వాధీనం చేసుకున్నారు. స్వాధీనం చేసిన గుడుంబాను నిబంధనల ప్రకారం సీజ్ చేసి, నిందితుడు ఐలు శ్రీనివాస్‌పై సంబంధిత చట్టాల కింద కేసు నమోదు చేసినట్లు రేగొండ ఎస్సై శ్రీ డి. సుధాకర్ తెలిపారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ, గుడుంబా తయారీ, నిల్వ, రవాణా మరియు విక్రయం పూర్తిగా నిషేధితమని, ఇలాంటి అక్రమ కార్యకలాపాలలో పాల్గొనే వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. గుడుంబా వినియోగం ఆరోగ్యానికి తీవ్ర హానికరమని, ప్రజలు ఇటువంటి మద్యాలకు దూరంగా ఉండాలని సూచించారు. అలాగే గ్రామ ప్రజలు చట్టవ్యతిరేక కార్యకలాపాలపై సమాచారం ఉంటే సమీప పోలీస్ స్టేషన్‌కు తెలియజేసి పోలీసులకు సహకరించాలని కోరారు.

# చెత్తరహిత రామగుండం కోసం చర్యలు వేగవంతం





**రామగుండం, ఏప్రిల్ 24:** నగర అభివృద్ధికి అడ్డంకిగా మారిన చెత్తను పూర్తిగా తొలగిస్తామని రామగుండం మేయర్ మహంకాళి స్వామి తెలిపారు. శుక్రవారం 36వ డివిజన్ గాంధీనగర్‌లో కార్పొరేటర్ కల్వల పద్మావతితో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ, చెత్తరహిత రామగుండం లక్ష్యంగా పారిశుధ్య కార్యక్రమాలు కొనసాగుతున్నాయని చెప్పారు. కాలువల్లో పూడికతీత పనులు మున్సిపల్ వాహనాలు, సిబ్బందితో చేపడుతున్నామని తెలిపారు. ప్రజలు చెత్తను కాలువల్లో వేయకుండా ట్రాలీలకు అందించాలని, ఖాళీ స్థలాల్లో చెత్త వేయొద్దని కోరారు. కార్యక్రమంలో అధికారులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# బోయకొండ గంగమ్మకు రాహుకాల అభిషేకం ఘనంగా నిర్వహణ



**మన ప్రజావాణి చౌడేపల్లి ఏప్రిల్ 24** అన్నమయ్య జిల్లా చౌడేపల్లి మండలంలోని ప్రసిద్ధ శక్తి క్షేత్రం బోయకొండ గంగమ్మ ఆలయం లో శుక్రవారం రాహుకాల అభిషేకం భక్తి శ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఆలయ ఈవో ఉప కమిషనర్ జె. ఏకాంబరం ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి పరిసర ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రతీ శుక్రవారం ఆనవాయితీగా నిర్వహించే రాహుకాల అభిషేకానికి ఈసారి విశేష స్పందన లభించింది. ఉదయం నుంచే ఆలయ ప్రాంగణం భక్తులతో కిక్కిరిసిపోయింది. అర్చకులు శాస్త్రోక్తంగా పూజలు నిర్వహించి అమ్మవారికి పంచామృతాభిషేకం, అలంకరణలు చేపట్టారు. ఈ సందర్భంగా భక్తులు కుటుంబ సమేతంగా పాల్గొని తమ మనోకాంక్షలు నెరవేరాలని ప్రార్థించారు. అభిషేకం అనంతరం ఆలయ ప్రాంగణంలో ఉచిత అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. భక్తులకు ప్రసాద వంటకాలను వడ్డించి సేవలందించారు. అన్నదానం కార్యక్రమానికి భక్తులు విశేష స్పందన చూపగా, ఆలయ సిబ్బంది సమర్థవంతంగా నిర్వహణ చేపట్టారు. ఈ సందర్భంగా ఆలయ ఈవో మాట్లాడుతూ, రాహుకాల అభిషేకం సంప్రదాయం కొనసాగుతూనే ఉందని, ప్రతి వారం భక్తులు అధిక సంఖ్యలో హాజరవుతున్నారని తెలిపారు. ఆలయ అభివృద్ధికి భక్తుల సహకారం అభినందనీయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు, సిబ్బంది, స్థానిక ప్రముఖులు మరియు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# అష్టమి సందర్భంగా శ్రీ వైష్ణవి దేవి ఆలయంలో ప్రత్యేక పూజలు



**మన ప్రజావాణి చౌడేపల్లి ఏప్రిల్ 24**చౌడేపల్లి మండలం పుదీపట్ల గ్రామంలో వెలసిన స్వయంభు శ్రీ వైష్ణవి దేవి ఆలయంలో శుక్రవారం అష్టమి సందర్భంగా ప్రత్యేక పూజలు ఘనంగా నిర్వహించారు. ఆలయ అర్చకురాలు శ్రావణి ఉదయాన్నే అమ్మవారికి, అభయాంజనేయ స్వామికి, నాగభైరవ స్వామికి పంచామృతాభిషేకాలు నిర్వహించారు. అనంతరం భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. నాగభైరవ స్వామికి భక్తులు పంచదీపారాధనలు సమర్పించి ప్రార్థనలు చేశారు. చౌడేపల్లి, పుంగనూరు మరియు పరిసర ప్రాంతాల నుండి పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చి అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఉభయదారులుగా అనంతపురం జిల్లాకు చెందిన రామచంద్ర ప్రసాద్ రావు, ఆయన ధర్మపత్ని శ్రీలక్ష్మి సేవలందించారు. ఆలయ ధర్మకర్త వినోద్ కుమార్ భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు.

# జాతీయ పంచాయతీ రాజ్ దినోత్సవం సందర్భంగా ప్రత్యేక గ్రామసభ



**మన ప్రజావాణి చౌడేపల్లి, ఏప్రిల్ 24**జాతీయ పంచాయతీ రాజ్ దినోత్సవం సందర్భంగా చౌడేపల్లి మండలం అమినిగుంట స్వర్ణ గ్రామంలో శుక్రవారం ప్రత్యేక గ్రామసభను ఘనంగా నిర్వహించారు. పంచాయతీ స్పెషల్ ఆఫీసర్ శ్రీ ఎస్.ఏ. గఫూర్ అధ్యక్షతన నిర్వహించిన ఈ సమావేశంలో గ్రామాభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల అమలు, ప్రజా సమస్యల పరిష్కారం వంటి అంశాలపై విస్తృతంగా చర్చించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ గ్రామస్థాయిలో ప్రజాస్వామ్య వ్యవస్థ బలోపేతానికి గ్రామసభలు ముఖ్యమైన వేదికలని తెలిపారు. ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు పారదర్శకంగా ప్రజలకు చేరాలంటే ప్రజల భాగస్వామ్యం అత్యవసరమని పేర్కొన్నారు. గ్రామాభివృద్ధికి సంబంధించిన పనులు, మౌలిక వసతుల కల్పన, పారిశుధ్యం, తాగునీటి సరఫరా, విద్యా, ఆరోగ్య రంగాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. సమావేశంలో గ్రామ ప్రజలు తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. వాటిపై అధికారులు స్పందిస్తూ తక్షణ పరిష్కారం కోసం చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ గ్రామసభకు గ్రామస్థులు, సంబంధిత శాఖల అధికారులు, పంచాయతీ సిబ్బంది పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# గ్రామ అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి సర్పంచ్ లపంగి నర్సింహా





**నల్లగొండ జిల్లా బ్యూరో (ప్రజావాణి )మే 24** మునుగోడు నియోజకవర్గం మర్రిగూడ మండల పరిధిలోని రాంరెడ్డిపల్లి గ్రామపంచాయతీ ఆవరణలో శుక్రవారం జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవ వేడుకలు ఎంతో ఉత్సాహంగా జరిగాయి ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సర్పంచ్ లపంగి నర్సింహా హాజరైన మాట్లాడారు గ్రామాలే దేశానికి పట్టుకొమ్మలు పల్లెలు ప్రగతి పథంలో పయనించినప్పుడే దేశాభివృద్ధి నిజంగా సాధ్యమవుతుందని స్పష్టం చేశారు కేవలం నిధులు ఉంటేనే అభివృద్ధి జరగదని ఆదర్శవంతమైన గ్రామ నిర్మాణం అనేది గ్రామస్తులందరి చైతన్యం సహకారంపైనే ఆధారపడి ఉంటుందని ఆయన పేర్కొన్నారు ప్రజలందరూ కలిసికట్టుగా అడుగులు వేస్తే రాంరెడ్డిపల్లిని రాష్ట్రంలోనే ఒక ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతామని ధీమా వ్యక్తం చేశారు గ్రామ అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని స్వచ్ఛతను కాపాడుకుంటూ పచ్చని వాతావరణాన్ని పెంపొందించుకోవాలని ఆయన పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ పొగాకు పెద్ద సైదులు కార్యదర్శి నజీరా వార్డు సభ్యులు లపంగి మహేందర్ భీమనగోని మల్లమ్మ అంగన్వాడి టీచర్లు రంగినేని శారద మునగాల అరుణ వీబీకే రంగినేని చంద్రకళ గ్రామ శాఖ అధ్యక్షుడు కారింగు నర్సింహా వెన్నమనేని సుధాకర్ రావు పల్లేటీ రవీంద ర్గొండ మహేందర్ యాదయ్య తదితరులు పాల్గొన్నారు

# జాతీయ పంచాయతీ రాజ్ దినోత్సవం సందర్భంగా ప్రత్యేక గ్రామసభ



**గరిడేపల్లి ప్రజావాణి ఏప్రిల్ 24:**జాతీయ పంచాయతీ రాజ్ దినోత్సవం సందర్భంగా గరిడేపల్లి మండలం గరిడేపల్లి సర్పంచ్ మేకపోతుల వెంకటమ్మ అధ్యక్షతన ప్రత్యేక గ్రామ సభ నిర్వహించడం జరిగినది మరియు మండలంలోని 33 గ్రామపంచాయతీ లలో శుక్రవారం ప్రత్యేక గ్రామసభను ఘనంగా నిర్వహించారు. ఈ సమావేశంలో గ్రామాభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల అమలు, ప్రజా సమస్యల పరిష్కారం వంటి అంశాలపై విస్తృతంగా చర్చించారు. ఈ సందర్భంగా సర్పంచులు పంచాయతీ కార్యదర్శులు మాట్లాడుతూ గ్రామస్థాయిలో ప్రజాస్వామ్య వ్యవస్థ బలోపేతాని కి గ్రామసభలు ముఖ్యమైన వేదికలని తెలిపారు. ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు పారదర్శకంగా ప్రజలకు చేరాలంటే ప్రజల భాగస్వామ్యం అత్యవసరమని పేర్కొన్నారు. గ్రామాభివృద్ధికి సంబంధించిన పనులు, మౌలిక వసతుల కల్పన, పారిశుధ్యం, తాగునీటి సరఫరా, విద్యా, ఆరోగ్య రంగాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. సమావేశంలో గ్రామ ప్రజలు తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. వాటిపై అధికారు లు స్పందిస్తూ తక్షణ పరిష్కారం కోసం చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ గ్రామసభకు ఉప సర్పంచులు వార్డు సభ్యులు గ్రామస్థులు, సంబంధిత శాఖల అధికారులు,పంచాయతీ సిబ్బంది పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# మిర్యాలగూడ RTC డిపో-JAC ఆధ్వర్యములో డిపో ముందు నిర్వహించిన ధర్నాలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావు









**ప్రజావాణి మిర్యాలగూడ నియోజకవర్గం ఏప్రిల్ 24:**తెలంగాణ రాష్ట్రంలో జరుగుతున్న RTC సమ్మె సందర్భంగా ప్రాణత్యాగం చేసిన డ్రైవర్ శంకరన్న ఆశయ సాధన కోసం మిర్యాలగూడ RTC డిపో–జేఏసీ ఆధ్వర్యములో డిపో ముందు నిర్వహించిన ధర్నాలో RTC కార్మికులకు మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావు తిప్పన విజయసింహ రెడ్డి సంఘీభావం తెలిపారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, కార్మికుల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని కోరారు. శంకరన్న గారి త్యాగం వృథా కాకూడదని, కార్మికుల సమస్యలను నిర్లక్ష్యం చేయడం సరికాదని పేర్కొన్నారు. RTC కార్మికులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను ప్రభుత్వం గమనించి, తక్షణమే చర్చలు జరిపి పరిష్కారం చూపాలని డిమాండ్ చేశారు ఈ ధర్నాలో పాల్గొన్న కార్మికులకు పూర్తి మద్దతు ఉంటుందని, వారి హక్కుల సాధన వరకు తమ పోరాటం కొనసాగుతుందని తెలిపారు ఈ కార్యక్రమంలోద ఎడవెల్లి శ్రీనివాసరెడ్డి,ధనావత్ చిట్టిబాబు నాయక్, ఎండి మోశినలి, ఎం.డి ఇలియాస్ ఖాన్, ఎం.డి. మగ్దుంపాషా, ఎం.డి. మాజీద్, పద్మశెట్టి కోటేశ్వరరావు, సిపిఐ పార్టీ వస్కుల మట్టయ్య, బంటు వెంకటేశ్వర్లు, గడ్డం దీపిక విజయ్, వింజం శ్రీధర్, లావూరి సుధాకర్, తీరంశెట్టి కోటేశ్వరరావు, గంగుల బిక్షం యాదవ్, సందేశి అంజన్ రాజు, ఎర్రమళ్ళ దినేష్, వడ్డేపల్లి శ్రీనివాస్, దైవ సత్యం, దైద వెంకటేష్, సిరసనగండ్ల ఈశ్వర చారి, కూరపాటి సాంబశివరావు, బంటు నాగయ్య, తిరుపతిరావు, మాలి ధర్మ పాల్ రెడ్డి, ఎక్క మనిదీప్ , ఎండి గాయాజ్,ఆయిల్ శ్రీను, కందగట్ల అశోక్, ఖాజా, మర్రి అంజిబాబు, గౌటే కనకయ్య, పల్నాటి జానకి రెడ్డి, వల్లంపట్ల వినోద్, మాలోతు శ్రీను నాయక్, రమావత్ భీమ్లా నాయక్, మాలావత్ రవీందర్ నాయక్,సాదినేని శ్రీనివాస్,నూనె రవి కుమార్, సైదులు,సలీం, చిమట వెంకట రాములు, చిరుమామిళ్ల వేణుగోపాలరావు, ప్రకాష్ నగర్ శ్రీను, రమావత్ వినోద్ నాయక్, ఎండి అలీమ్, రమేష్, కుర్ర చిన్న నాయక్ , RTC కార్మికులు, స్థానిక నాయకులు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఆర్టీసీ కార్మికుడి ఆత్మహత్యా ఆవేదనకరం వెంటనే ప్రభుత్వం కార్మికుల హామీలు అమలు చేయాలి

- డ్రైవర్ శంకర్ గౌడ్ ఆత్మహత్య ప్రభుత్వ హత్యగానే భావిస్తున్నాం
- బి ఆర్ ఎస్ వి రాష్ట్ర కార్యదర్శి హరీష్ వర్మ అప్పని




**జమ్మికుంట ఏప్రిల్ 24 (ప్రజావాణి):**రాష్ట్రంలో ఆర్టీసీ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యల నేపథ్యంలో జరుగుతున్న ఆత్మ హత్య తీవ్ర ఆందోళన కలిగిస్తున్నాయని బిఆర్ఎస్వి రాష్ట్ర కార్యదర్శి హరీష్ వర్మ అప్పనిఆవేదనవ్యక్తంచేశారుకార్మికుల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం పట్టించుకోకపోవడం వల్లే ఈ పరిస్థితులు ఏర్పడుతున్నాయని విమర్శించారుకాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావడానికి ముందు ఆర్టీసీ కార్మికులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు కార్మికుల సమ్మెకు పూర్తి మద్దతు తెలుపుతున్నామని తెలిపారు బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కూడా కార్మికుల పక్షాన నిలుస్తూ చేసిన ప్రకటనను ఆయన గుర్తుచేశారుఆర్టీసీ కార్మికుల ఆత్మహత్య ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనం వెంటనే హామీలు అమలు చేయాలి. బలిదానాలు కాదు సంఘటిత పోరాటమే సమస్యలకు పరిష్కారం. కార్మికుల న్యాయమైన డిమాండ్లను విస్మరిస్తే ప్రభుత్వం తీవ్ర పరిణామాలను ఎదుర్కోవాల్సి వస్తుందిఈ సందర్భంగా కార్మికులకు విజ్ఞప్తి చేస్తూ, ఆత్మహత్యలతో సమస్యలు పరిష్కారం కావు మన హక్కుల కోసం ధైర్యంగా ఐక్యంగా పోరాడాలి తప్ప ప్రాణత్యాగాల దిశగా వెళ్లకూడదు అని హరీష్ వర్మ అప్పని అన్నారురాష్ట్ర ప్రభుత్వం తక్షణమే స్పందించి ఆర్టీసీ కార్మికులకు ఇచ్చిన హామీలను అమలు చేసి, వారి సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఆయన డిమాండ్ చేశారు.

# ఆన్‌లైన్‌లోనే కుటుంబ వివరాలు నమోదు

- జనగణన-2027 ఏప్రిల్ 26 నుంచి స్వయం గణన కు అవకాశం
- మే 10 వరకు గడువు.. ప్రత్యేక ఐడీ కేటాయింపు

**చెన్నారావుపేట ఏప్రిల్ 24 (ప్రజావాణి)**భారత జనాభా గణన–2027 ప్రక్రియలో భాగంగా ప్రభుత్వం కీలక మార్పులు చేపట్టింది. ప్రజలు తమ వివరాలను తామే నమోదు చేసుకునేలా స్వయం గణన(Self Enumeration) విధానాన్ని ప్రవేశపెట్టింది. ఆదివారం ఏప్రిల్ 26 నుంచి మే 10వ తేదీ వరకు ఈ ప్రక్రియ కొనసాగనుంది.ప్రజలు ప్రతిరోజూ ఉదయం 6 గంటల నుంచి రాత్రి 11 గంటల వరకు https://se.census. gov.in వెబ్‌సైట్ ద్వారా తమ ఇంటి మరియు కుటుంబ సభ్యుల సమాచారాన్ని ఆన్‌లైన్‌లో పొందుపరచవచ్చు. ఒక్కో కుటుంబానికి వివరాల నమోదుకు 15 నిమిషాల సమయం కేటాయించారు. వివరాల నమోదు పూర్తయ్యాక ప్రతి కుటుంబానికి ఒక సెల్ఫ్ ఎన్యుమరేషన్ ఐడీ జనరేట్ అవుతుంది. తదుపరి దశలో గణన అధికారులు ఇంటికి వచ్చినప్పుడు ఈ ఐడీని చూపిస్తే సరిపోతుంది. దీనివల్ల ఎన్యుమరేటర్ల వద్ద ఎక్కువ సమయం గడపాల్సిన అవసరం ఉండదు. డిజిటల్ పద్ధతిలో వివరాలు నమోదు చేయడం వల్ల సమాచారం ఖచ్చితంగా ఉంటుందని, తప్పులకు తావుండదని అధికారులు తెలిపారు. మండల ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకుని గణన ప్రక్రియను విజయవంతం చేయాలని వార్డు అడ్మిన్ అధికారి కోరారు. ఏవైనా సాంకేతిక సమస్యలు ఉంటే సమీప గణన అధికారులను సంప్రదించవచ్చని సూచించారు.

# ప్రజా రవాణాకు ఆటంకం కలిగించవద్దు..

- విధులకు హాజరయ్యే సిబ్బందికి పూర్తి రక్షణ..
- జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా,ఐపిఎస్




**ప్రజా వాణి,వికారాబాద్ జిల్లా,ఏప్రిల్ 24:** టీజీఎస్ఆర్టీసీ సమ్మె నేపథ్యంలో పరిగి పట్టణంలోని బస్ డిపో మరియు బస్ స్టాండ్‌లను జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా,క్షేత్రస్థాయిలో సందర్శించి భద్రతా ఏర్పాట్లను సమీక్షించారు.ఈ సందర్భంగా ఆమె ఆర్టీసీ అధికారులతో చర్చించి,బస్సుల రాకపోకలు మరియు ప్రయాణికుల సౌకర్యార్థం తీసుకుంటున్న చర్యలను అడిగి తెలుసు కున్నారు.అనంతరం బందోబస్తులో ఉన్న అధికారులను ఉద్దేశించి మాట్లాడుతూ.ప్రజలకు రవాణా ఇబ్బందులు కలగకుండా చూడటమే ప్రస్తుత ప్రాధాన్యత అని,ఎక్కడా అవాంఛనీయ సంఘటనలు జరగకుండా నిరంతరం అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు.సమ్మె నేపథ్యంలో విధులకు హాజరయ్యే డ్రైవర్లు, కండక్టర్లు మరియు ఇతర సిబ్బంది ఎటువంటి భయాందోళనలకు గురికావాల్సిన అవసరం లేదని ఎస్పీ ఈ సందర్భంగా భరోసా ఇచ్చారు"విధులకు హాజరయ్యే ప్రతి ఉద్యోగికి పోలీస్ శాఖ తరపున పూర్తిస్థాయిలో రక్షణ కల్పిస్తాము. ఎవరైనా విధులను అడ్డుకోవాలని చూసినా లేదా ప్రభుత్వ ఆస్తులకు,బస్సులకు నష్టం కలిగించాలని ప్రయత్నించినా చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటాము"అని ఆమె స్పష్టం చేశారు.ప్రజాస్వామ్యబద్ధంగా నిరసనలు తెలిపే హక్కు ఉన్నప్పటికీ,అది సామాన్య ప్రజల జీవనానికి, ప్రయాణాలకు ఇబ్బందిగా మారకూడదని తెలియజేయడం జరిగింది.జిల్లాలోని మూడు డిపోలలో ప్రస్తుతం పరిస్థితి ప్రశాంతంగా ఉందని,స్వచ్ఛందంగా విధులకు రావాలనుకునే సిబ్బందికి తగిన భద్రత కల్పిస్తామని ఆమె తెలిపారు.ప్రయాణికులు కూడా ఎటువంటి ఆందోళన చెందకుండా తమ ప్రయాణాలను కొనసాగించవచ్చని,పోలీస్ యంత్రాంగం నిరంతరం అందుబాటులో ఉంటుందని ఎస్పీ పేర్కొన్నారు.శాంతిభద్రతల పరిరక్షణలో ప్రజలు,ఆర్టీసీ సిబ్బంది పోలీసులకు సహకరించాలని ఆమె కోరారు.ఇట్టి కార్యక్రమం లో పరిగి డిఎస్పి శ్రీనివాస్,సి.ఐ శ్రీనివాస్ రెడ్డి,ఆర్టిసి అధికారులు మరియు సిబ్బంది తదితరులు పాల్గొనడం జరిగింది.

# వడదెబ్బ ప్రమాదకరం జాగ్రత్తలతో నివారణ సాధ్యం పోస్టర్ ఆవిష్కరించిన

- మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ దిలీప్



**జమ్మికుంట ఏప్రిల్ 24 (ప్రజావాణి):**జమ్మికుంట మున్సిపల్ కార్యాలయంలో ప్రస్తుత ఎండాకాలం దృశ్య తెలంగాణ ప్రభుత్వం ప్రజల ఆరోగ్య విషయంలో జాగ్రత్తలకు గాను ఏర్పాటు చేసిన వడదెబ్బ ప్రమాదకరం జాగ్రత్తలతో నివారణ సాధ్యం అనే పోస్టర్ ఆవిష్కరించిన మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ దిలీప్ మాట్లాడుతూ ప్రజలందరూ ప్రస్తుత ఎండాకాలం దృశ్య అవసరం ఉంటే కానీ బయటకు రావద్దని ఏదైనా అవసరాల మీద బయటకు వస్తె తగు జాగ్రత్తలు తీసుకోవాలని తలకు చెవులకు ఏదైనా టవల్ లాంటివి కట్టుకోవాలని సమానుకులం దప్పిక తీర్చే నీరు కానీ నిమ్మరసం లాంటివి తగలని తెలిపారు ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ ముంతాజ్ అలీ జావేద్ కౌన్సిలర్స్ ఫిరోజ్ చింతల శ్రీనివాస్.డాక్టర్ గొట్టే శ్రావణ్ కుమార్ డి వై డి ఎం హెచ్ ఓ సదానందం ప్రతాప్ అనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు

# కోరపల్లి శివాలయం కమిటీ ఏర్పాటు నోటిఫికేషన్‌పై చర్యలు తీసుకోవాలని డిప్యూటీ కమిషనర్ కు వినతిపత్రం

- ఇల్లంతకుంట దేవస్థానం చైర్మన్ రామారావు
- ఫిషర్ మెన్ కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి పింగిళి రాకేష్ ముదిరాజ్



**జమ్మికుంట ఏప్రిల్ 24 (ప్రజావాణి)**
జమ్మికుంట మండలం లోని కోరపల్లి గ్రామ శివాలయం కమిటీ ఏర్పాటు నోటిఫికేషన్‌పై చర్యలు తీసుకోవాలని కోరుతూ ఫిషర్ మెన్ కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి పింగిళి రాకేష్ ముదిరాజ్ దేవాదాయ ధర్మాదాయ శాఖ డిప్యూటీ కమిషనర్‌ను కలిసి వినతిపత్రం సమర్పించారుఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కోరపల్లి గ్రామ శివాలయానికి కమిటీ ఏర్పాటు విషయంలో పారదర్శకతతో కూడిన నిర్ణయం తీసుకోవాలని అధికారులను కోరారు. స్థానిక భక్తుల అభిప్రాయాలను పరిగణలోకి తీసుకొని నిబంధనలకు అనుగుణంగా కమిటీని ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో ఇల్లంతకుంట దేవస్థానం చైర్మన్ రామారావు పాల్గొని, ఆలయ అభివృద్ధి కోసం సరైన కమిటీ అవసరమని అభిప్రాయం వ్యక్తం చేశారు. అధికారులు సమస్యను సానుకూలంగా పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు తెలిపారు

# మహిళతో అసభ్యంగా ప్రవర్తించిన వ్యక్తిని రిమాండ్ కి తరలింపు




**ప్రజావాణి శాయంపేట** :మండలంలోని .పెద్దకొడేపాక గ్రామానికి చెందిన బోళ్ల మల్లేష్ మహిళకు లిఫ్ట్ ఇస్తానని తన బైక్ ఎక్కించుకొని అసభ్యంగా ప్రవర్తించి స్పీడ్ గా బైక్ తిప్పడం వాళ్ళ కింద పడి చేతికి మరియు తలకి గాయాలు కాగా సదరు మహిళా శాయంపేట పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు ఇవ్వగా ఎస్సై జక్కుల పరమేశ్వర్ కేసు నమోదు చేసి రిమాండ్ కి పంపడం జరిగింది

# గ్రామ ప్రజలందరికీ పంచాయతీరాజ్ దినోత్సవం సందర్భంగా శుభాకాంక్షలు తెలిపిన సర్పంచ్



**ప్రజావాణి శాయంపేట** :మండలంలోని వసంతపూరు గ్రామం సర్పంచు భాస్కరు మాట్లాడుతూ జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవం సందర్భంగా గ్రామ ప్రజలందరికీ శుభాకాంక్షలు తెలిపారు మన గ్రామంలో పచ్చదనం పరిశుభ్రత అందరూ విధిగా పాటించాలి మన గ్రామంలో 15 రోజులకు ఒకసారి శానిటేషన్ కార్యక్రమం డ్రైనేజీలలో మురుకు నీరు లేకుండా చేయడం పరిశుభ్రంగా ఉంచుకోవడం మన బాధ్యత మన అందరి బాధ్యత అని అన్నారు కార్యక్రమంలో గ్రామ పెద్దలు వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారుద

# కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు ఇబ్బందులు లేకుండా చూడాలి

- సెంటర్ల వద్ద రైతన్నలు జాగ్రత్తలు తీసుకోవాలి -- మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతి రెడ్డి






**మన ప్రజావాణి ప్రతినిధి (చిగురుమామిడి):**ప్రభుత్వం తరపున ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని హుస్నాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతి రెడ్డి అన్నారు. రైతులు తప్పనిసరిగా ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లోనే తమ పంటను విక్రయించి మద్దతు ధర పొందాలని సూచించారు.కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం ములకనూర్ గ్రామంలో హాకా ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని గ్రామ సర్పంచ్ సాంబారి భారతమ్మ, కొమురయ్యలతో కలిసి చైర్మన్ కంది తిరుపతి రెడ్డి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు.
ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కొనుగోలు కేంద్రాల వద్ద ధాన్యం ఆరబెట్టే సమయంలో రైతులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. రైతులు మరియు హమాలీలకు త్రాగునీరు, నీడ వంటి మౌలిక సదుపాయాలు అందుబాటులో ఉండేలా చూడాలని సెంటర్ ఇన్‌చార్జ్‌కు సూచించారు.
అలాగే, కేంద్రంలో రైతులకు ఎలాంటి ఆరోగ్య సమస్యలు వచ్చిన వెంటనే వైద్యుల సలహాలు తీసుకోవాలని చెప్పారు. రైతులు కష్టపడి పండించిన వరి పంటను దళారులకు విక్రయించి మోసపోకుండా, ఓపికతో ప్రభుత్వ మద్దతు ధర రూ. 2389కి విక్రయించుకోవాలని సూచించారు.ఎలాంటి వివాదాలకు తావు లేకుండా కొనుగోలు కేంద్రాన్ని విజయవంతంగా నిర్వహించేందుకు ప్రజాప్రతినిధులు, హమాలీలు, ట్రాక్టర్ యజమానులు సహకరించాలని కోరారు. రైతుల సంక్షేమమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తుందని తెలిపారు. కేంద్రాల్లో ఏమైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకువస్తే, మంత్రి పొన్నం ప్రభాకర్ దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం కల్పిస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో హాకా మేనేజర్ కృష్ణ గౌడ్, మండల వ్యవసాయ అధికారి తాటిపల్లి పున్నం చందర్ రెడ్డి, ఉపసర్పంచ్ పైడిపల్లి వెంకటేష్ గౌడ్, వార్డు సభ్యులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు మరియు గ్రామస్థులు పాల్గొన్నారు.

# ఆర్టీసీ కార్మిక ఉద్యోగులు ఆత్మహత్యలకు పాల్పడవద్దు కళ్ళం సురేందర్ రెడ్డి తెలంగాణ ఉద్యమకారుడు



**నల్లగొండ జిల్లా బ్యూరో ( ప్రజావాణి) ఏప్రిల్ 24** మునుగోడు నియోజకవర్గం చండూరు ఆర్టీసీ కార్మిక ఉద్యోగులు ఆత్మహత్య చేసుకోవద్దని తెలంగాణ ఉద్యమకారులు కళ్ళెం సురేందర్ రెడ్డి విజ్ఞప్తి చేశారు శుక్రవారం చండూరులో ఆయన మాట్లాడుతూ ఆత్మహత్యలు సమస్యలకు పరిష్కారం కాదని కుటుంబాలను అనాదాలను చేయొద్దని కార్మికులు శాంతియుత మార్గంలో నిరసన కార్యక్రమాలు చేసి తమ న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వ దృష్టికి తీసుకు పోవాలని వారు కార్మికులను కోరారు ప్రభుత్వం ఆర్టీసీ ఉద్యోగ కార్మికులను పిలిచి చర్చలు జరిపి వారి న్యాయమైన డిమాండ్లను నెరవేర్చాలని విజ్ఞప్తి చేశారు ఈ కార్యక్రమంలో టిడిపి మండల నాయకులు ఎర్రజల్ల లింగయ్య బిఆర్ఎస్ మండల నాయకులు ఆవుల వెంకన్న చెగాని చంద్రయ్య రమేష్ తదితరులు పాల్గొన్నారు

# జిల్లాలో ఇసుక చెరువులో మట్టి అక్రమ తవ్వకాలపై కఠిన చర్యలు జిల్లా కలెక్టర్ చంద్రశేఖర్




**నల్గొండ జిల్లా బ్యూరో (ప్రజావాణి )ఏప్రిల్ 24:**శుక్రవారం కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్లో జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎస్పీ సంయుక్తంగా ఆర్డిఓలు తహసిల్దారులు డీఎస్పీలు ఎంపీడీవోలు ఎస్ఎస్‌వోలతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఎక్కడైనా పర్మిషన్ లేకుండా ఇసుక తవ్వకాలు నిర్వహిస్తే సంబంధిత వాహనాలను తక్షణమే సీజ్ చేయాలని స్పష్టం చేశారు చెరువుల నుండి మట్టి తీస్తే కూడా అనుమతి లేకుండా చేస్తే వాహనాలను సీజ్ చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రభుత్వ అవసరాల కోసం మట్టి తీసుకోవాలంటే తప్పనిసరిగా అనుమతులు తీసుకోవాలని పేర్కొన్నారు ప్రజలకు అవసరమైన మేరకు ఇసుకను లీగల్‌గా అందుబాటులో ఉంచాలని కొత్తగా అవసరమైన ప్రాంతాల్లో ఇసుక రీచ్‌లను ప్రతిపాదనలు సమర్పించాలని తెలిపారు అనేశ్వరం గుట్ట చెరువు కనగల్లు తిమ్మన్నగూడెం చెరువుల వద్ద అక్రమ తవ్వకాలపై ప్రత్యేక నిఘా ఉంచి కఠిన చర్యలు తీసుకోవాలని హెచ్చరించారు ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి అవసరమైన ఇసుకను ప్రభుత్వ నిబంధనల ప్రకారం రవాణాతో అందించే విధంగా చర్యలు చేపడతామని తెలిపారు అలాగే వేములపల్లి మండలం బొమ్మకల్లు రావులపెంట ప్రాంతాల్లో కొత్తగా రెండు ఇసుక రీచ్‌లను ఏర్పాటు చేయాలని సూచించారు దేవరకొండ లో కూడా ఇసుక రీచ్ అవసరాన్ని పరిశీలించి ఏర్పాటు చేయాలని తెలిపారు జిల్లా ఎస్పీ శరత్చంద్ర పవర్ మాట్లాడుతూ అక్రమ తవ్వకాలను ఎట్టి పరిస్థితుల్లోనూ ప్రోత్సహించవద్దని స్పష్టం చేశారు ఎక్కడైనా అక్రమ ఇసుక రవాణా లేదా మట్టి తవ్వకాలు కనిపిస్తే వెంటనే పోలీసులు కఠిన చర్యలు తీసుకుంటారని హెచ్చరించారు సంబంధిత వాహనాలను సీజ్ చేసి నిబంధనల ప్రకారం కేసులు నమోదు చేస్తామని తెలిపారు డ్రైవర్లతో ప్రత్యేక సమావేశాలు నిర్వహించి లీగల్ విధానాలపై అవగాహన కల్పించాలని అధికారులకు సూచించారు రెండు మూడు రోజుల్లో జిల్లాలో పూర్తిగా అక్రమ తవ్వకాలను నియంత్రించేలా పోలీస్ రెవెన్యూ శాఖలు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు జిల్లా అభివృద్ధి ప్రజల అవసరాల దృష్ట్యా ఇసుక సరఫరా పూర్తిగా చట్టబద్ధంగా జరగేలా కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటామని ఎస్పీ పేర్కొన్నారు ఈ వీడియో కాన్ఫరెన్స్లో రెవిన్యూ అదనపుకలెక్టర్ జె శ్రీనివాస్ స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్ వై అశోక్ రెడ్డి మైనింగ్ జిల్లా అధికారి శ్రీనివాస్ పాల్గొన్నారు

# ఐకేపీ కేంద్రాల్లో ధాన్యం కొనుగోలు పారదర్శకంగా జరగాలి జిల్లా కలెక్టర్ బి చంద్రశేఖర్





**నల్లగొండ జిల్లా బ్యూరో ప్రజావాణి )ఏప్రిల్ 24**శుక్రవారం మునుగోడు నియోజకవర్గం చండూరు మండలంలోని చామలపల్లి ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రాలను శుక్రవారం జిల్లా కలెక్టర్ సందర్శించారు ఈ సందర్భంగా కేంద్రాలలో జరుగుతున్న కొనుగోలు ప్రక్రియను పరిశీలించి రైతులతో నేరుగా మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు కేంద్రాలలో లారీలు కొరత ఉన్నట్లు గుర్తించిన కలెక్టర్ వెంటనే అదనపు లారీలు ఏర్పాటు చేసి ధాన్యం రవాణాను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు ఒకే మిల్లు ద్వారా కొనుగోలు జరుగుతుండటంతో ఆలస్యమవుతోందని గమనించి మరిన్ని మిల్లులను కేటాయించాలని ఎంఆర్ఓకు సూచించారు సమీప మిల్లులకు ధాన్యాన్ని ట్యాగ్ చేసి త్వరగా తరలించేలా చర్యలు తీసుకోవాలని చెప్పారు ప్రతి మిల్లులో ఒక అధికారిని నియమించి కొనుగోలు ప్రక్రియను పర్యవేక్షించాలని రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పారదర్శకంగా కొనుగోలు జరగాలని కలెక్టర్ స్పష్టం చేశారు రైతులకు అవసరమైన మౌలిక వసతులు కల్పించాలన్నారుఈ సందర్భంగా చమలపల్లి గ్రామ సర్పంచ్ ఆంజనేయులు తమ గ్రామంలోని శేషు లేటి ఫీడర్ వాగు సంబంధించిన నష్ట పరిహారంమాకు అందలేదు ల్యాండ్ సర్వే చేశారు కానీ అమౌంట్ ఇవ్వలేదు ప్రాజెక్టును త్వరగా పూర్తిచేయాలని సర్పంచ్ కోరారు స్పందించిన కలెక్టర్ వాటిని వెంటనే పరిష్కరిస్తామని ఆయన హామీ ఇచ్చారు కలెక్టర్ స్పందనపై రైతులు సంతృప్తి వ్యక్తం చేశారు ఈ కేంద్రంలో చండూరు ఆర్డీవో శ్రీదేవి తహసిల్దార్ రవికాంత్ వర్మ ఎంపీడీవో బి యాదగిరి సర్పంచ్ ఆంజనేయులు ఉపసర్పంచ్ వెంకన్న సెంట్రల్ . నిర్వాహకులు జ్వాలా వెంకన్న ఏవో చరిత్ర ఏ ఈ ఓ శోభ ఆర్ ఐ లక్ష్మి తదితరులు కలెక్టరు వెంట ఉన్నారూ

# ఘనంగా పంచాయతీరాజ్ దినోత్సవం.

- సర్పంచ్ దండవేణి సంధ్య బానేష్.

**గుంజపడుగు. మన ప్రజావాణి.** మంథని మండలం గుంజపడుగు గ్రామంలో ఈరోజు పంచాయతీరాజ్ దినోత్సవం సందర్భంగా గ్రామ సభ నిర్వహించి తదనంతరం కేక్ కట్ చేసి పంచాయతీరాజ్ దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్న గుంజపడుగు పాలకవర్గశీ ఈ సందర్భంగా సర్పంచ్ దండవేన సంధ్య బానేష్ మాట్లాడుతూ 1993లో 1973 రాజ్యాంగ సవరణ చట్టం అమల్లోకి వచ్చిన సందర్భంగా పంచాయతీరాజ్ దినోత్సవం జరుపుకుంటామని ప్రతి సంవత్సరం ఏప్రిల్ 24 న ఈ కార్యక్రమాన్ని జరుపుకుంటామని గ్రామ అభివృద్ధి జరిగినప్పుడే దేశాభివృద్ధి జరుగుతుందని సర్పంచ్ అన్నారు ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ ఎలుక సదానందం మరియు పాలక వర్గం పాల్గొన్నారు



మన ప్రజావాణి

తెలుగు డైలీ



## సిద్దిపేటలో నేడే ఉద్యోగ మిత్ర జాబ్ మేళా..


● నిరుద్యోగ యువతి యువకులకు పోలీసుల అండ..



**రాయపోల్: ఏప్రిల్24( ప్రజావాణి):**సిద్దిపేట పోలీస్ కన్వెన్షన్ సెంటర్ ఇందూర్ ఇంజనీరింగ్ కళాశాల సమీపంలో ఉదయం 9 గంటల నుండి నిర్వహిస్తున్నట్లు తెలిపారు.. 10వ తరగతి, ఇంటర్మీడియట్, డిగ్రీ, బీటెక్, ఇతర విద్య కోర్సులు పూర్తి చేసిన వారు అర్హులు, ఈ మెగా జాబ్ మేళాలో అనేక ఐటి, ఫార్మసీ, ఇండస్ట్రీ, వివిధ, కంపెనీలు పాల్గొని అభ్యర్థులను ఎంపిక చేస్తారని..రాయపోల్ ఎస్సై మానస పేర్కొన్నారు ఆసక్తి గల అభ్యర్థులు రిజిస్ట్రేషన్ చేసుకున్న అభ్యర్థులు తమ వెంట స్టడీ సర్టిఫికెట్స్ ఐదు సెట్స్, రెజ్యూమ్, కాపీస్, జిరాక్స్ లు వారి విద్య హార్వత ధ్రువీకరణ పత్రాలు, పాస్ ఫోటోస్, తీసుకొని హాజరు కాగలరని ఈ అవకాశాన్ని సద్వినియోగ పరుచుకోగలరని పేర్కొన్నారు.

## ముల్కనూర్ సర్పంచ్ సాంబారి భారతమ్మకు గెజిట్ గుర్తింపు...

● 'సాంబారీ భారతమ్మ కొమురయ్య'గా అధికారిక పేరు మార్పు ఖరారు!



ZETTE EXTRAORDINARY [Part-II

I, DODLA DEVI W/o DODLA RAVINDER REDDY Late, Household, shall henceforth be known as DODLA DEVENDRA.

I, SAMBARI BHARATHAMMA W/o KOMURAIAH, Sarpanch, shall henceforth be known as SAMBARI BHARATHAMMA KOMURAIAH.
Chigurumamidi, 24-03-2026. SAMBARI BHARATHAMMA

I, K. RAVINDER @ KADAVATH RAVIMDER S/o KISHAN NAIK, S.S.C., Private Employee, shall henceforth be known as KADAVATH RAVINDER S/o KADAVATH KISHAN for the purpose of correction of wrong entries occured in school records due to parental mistake.
Nizampet, 24-03-2026. K. RAVINDER @ KADAVATH RAVIMDER

I, SILIVARU VENKATA KRISHNA SAI KUMAR S/o SILIVARU MUNI RAMULU, MBA., IT Employee, shall henceforth be known as SIRUVERU VENKATA KRISHNA SAI KUMAR S/o



**మన ప్రజావాణి ప్రతినిధి (చిగురుమామిడి):** కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం ముల్కనూర్ గ్రామ సర్పంచ్ సాంబారి భారతమ్మ తన పేరును అధికారికంగా మార్చుకుంటూ తెలంగాణ ప్రభుత్వ గెజిట్ ఉత్తర్వులను పొందారు. ఇకపై ఆమె పేరు 'సాంబారి భారతమ్మ కొమురయ్య'గా చట్టబద్ధంగా అమలులోకి వచ్చింది. తెలంగాణ ప్రభుత్వ అధికారిక గెజిట్ (నెం. 262, తేదీ: ఏప్రిల్ 2, 2026) ద్వారా ఈ పేరు మార్పును ప్రభుత్వం ధృవీకరించింది. చట్టపరమైన అన్ని ప్రక్రియలను పూర్తి చేసి, సంబంధిత అధికారుల ఆమోదంతో ఈ మార్పును నమోదు చేయించారు. ఈ సందర్భంగా సర్పంచ్ సాంబారి భారతమ్మ కొమురయ్య మాట్లాడుతూ, తన వ్యక్తిగత మరియు అధికారిక అవసరాల దృష్ట్యా ఈ పేరు మార్పు చేపట్టినట్లు తెలిపారు. ఇకపై అన్ని ప్రభుత్వ మరియు ప్రైవేట్ రికార్డులు మరియు ఇతర అధికారిక పత్రాలలో పాత పేరు స్థానంలో కొత్తగా మారిన 'సాంబారి భారతమ్మ కొమురయ్య' పేరునే నమోదు చేయాలని సంబంధిత శాఖల అధికారులకు విజ్ఞప్తి చేశారు. గ్రామ ప్రజలు, స్థానిక నాయకులు ఆమెకు అభినందనలు తెలియజేస్తూ, భవిష్యత్తులో కూడా గ్రామ అభివృద్ధికి మరింత కృషి చేయాలని ఆకాంక్షించారు.

## అంగన్వాడీలో అక్షరాభ్యాసం



**రాయికల్:ఏప్రిల్ 24 (ప్రజావాణి):** రాయికల్ మండలం మంత్యానాయక్ తండా గ్రామపంచాయతీ పరిధిలోని శుక్రవారం అంగన్వాడీ కేంద్రంలో పోషణ పక్షం కార్యక్రమంలో భాగంగా అన్నప్రసన, అక్షరాభ్యాస కార్యక్రమాలను నిర్వహించారు .గ్రామ సర్పంచ్ ఎం.తిరుపతి చిన్నారులతో అక్షరాభ్యాసం చేయించారు. ఈ కార్యక్రమంలో ఒడ్డేలింగాపూర్ సర్పంచ్ మానస, నాయకులు సాయిరాజ్,ఉప సర్పంచ్ సూర్యానాయక్,పంచాయతీ కార్యదర్శులు టీ.రాకేశ్,జి.సాయి, అంగన్వాడీ సూపర్వైజర్ పద్మావతి,సిబ్బంది రమాదేవి,జల,ఆశ కార్యకర్త సుమలత తదితరులు పాల్గొన్నారు.

## కన్నాల వెంకటేశ్వర స్వామి దేవాలయానికి సౌండ్ సిస్టం బహుమతి.

● సర్పంచ్ గుడిసె గట్టయ్య యాదవ్.



**కన్నాల. మన ప్రజావాణి. మంథని** మండలం కన్నాల గ్రామంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయానికి కన్నాల గ్రామానికి చెందిన కీర్తిశేషులు ముసుకుల రాఘవ రెడ్డి గారి జ్ఞాపకార్థం వారి మనుమడు అమెరికాలో ఉంటున్న రమేష్ రెడ్డి గారు సౌండ్ సిస్టం విరాళంగా అందజేశారు 50 వేల రూపాయలు విలువచేసే సౌండ్ సిస్టం ఇచ్చారని గ్రామ సర్పంచ్ గుడిసె గట్టయ్య యాదవ్ అన్నారు ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ గాదె దివ్యా సంజీవరెడ్డి గ్రామపంచాయతీ వార్డు సభ్యులు రమేష్ రెడ్డి గారి కుటుంబంపై వెంకటేశ్వర స్వామి దీవెనలు ఎల్లకాలం ఉండాలని కోరుకుంటున్నాము అన్నారు

## గౌడ అన్నదాన సత్రానికి విరాళాల సేకరణ



**గరిడేపల్లి ప్రజావాణి ఏప్రిల్ 24** 30-4-2026 గురువారం రాత్రి మట్టపల్లి లక్ష్మీనరసింహస్వామి క్షేత్రం నందు గౌడ కులస్తుకు చెందిన అన్నదాన సత్రంలో గాను వల్లపు దాసు వీర నాగయ్య ధర్మపత్ని విజయ గార్లు అన్నదాన కార్యక్రమానికి 50 కేజీల బియ్యం ఇవ్వడం జరిగింది వారికి వారి కుటుంబానికి ఆయురారోగ్యాలు అష్టైశ్వర్యాలు కలగాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ శ్రీ లక్ష్మీనరసింహ స్వామి నీ గౌడ కులస్తులందరూ కోరుకుంటూ మట్టపల్లి లో జరగబోయే శ్రీ శ్రీ లక్ష్మీనరసింహస్వామి కళ్యాణం సందర్భంగా కౌండిన్య వారసులంతా విధిగా విరాళాలు అందజేస్తూ అన్నదానానికి అన్నదాన కార్యక్రమానికి సహకరించాలని కోరుచున్నారు ఇట్టి కార్యక్రమంలో గౌడ అన్నదాన సత్రం చైర్మన్ దొంత గాని రాములు గౌడ్ ప్రధాన కార్యదర్శి గుండు గురవయ్య గౌడ్ కార్యదర్శి అంజయ్య గౌడ్ దాతలు తదితరులు పాల్గొన్నారు

# ఆర్టీసీ కార్మికుల సమ్మెకు మద్దతుగా సోషల్ రిఫార్మేషన్ ఫౌండేషన్

● ఆత్మహత్యలు కాదు.. పోరాటంతో హక్కులు సాధించాలి.

● సోషల్ రిఫార్మేషన్ ఫౌండేషన్ అధ్యక్షురాలు మహమ్మద్ సుల్తాన ఉమర్.



**రాయపోల్ ఏప్రిల్24( ప్రజావాణి)**టీజీఎస్ఆర్టీసీ కార్మికులు డిమాండ్ల సాధన కోసం చేపట్టిన రాష్ట వ్యాప్త సమ్మెకు సోషల్ రిఫార్మేషన్ ఫౌండేషన్ అధ్యక్షురాలు, సామాజిక ప్రజా సేవకురాలు మహమ్మద్ సుల్తాన ఉమర్ మద్దతు ప్రకటించారు. కార్మికుల సమస్యలు దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉండటం విచారకరమని, ప్రభుత్వం వెంటనే స్పందించి పరిష్కారం చూపాలని ఆమె డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆర్టీసీ జేఏసీ ప్రకటించిన డిమాండ్లు న్యాయమైనవేనని ఆమె పేర్కొన్నారు. ఆర్టీసీ జేఏసీ ప్రకటించిన డిమాండ్లు న్యాయమైనవేనని ఆమె పేర్కొన్నారు. ముఖ్యంగా ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయడం, వేతన సవరణలు (పీఆర్‌సీ) అమలు, పెండింగ్ బకాయిల చెల్లింపు, పెన్షన్ సదుపాయాలు కల్పించడం వంటి అంశాలు ఉద్యోగుల జీవనోపాధికి కీలకమని తెలిపారు. సమాన పనికి సమాన వేతనం, విధుల్లో భద్రత, మహిళా ఉద్యోగులకు ప్రత్యేక సదుపాయాలు వంటి అంశాలను కూడా ప్రభుత్వం ప్రాధాన్యతగా పరిగణించాలని సూచించారు. ప్రజలకు సేవలందిస్తున్న ఆర్టీసీ కార్మికులు ఇబ్బందులు పడటం సమంజసం కాదని, వారి సమస్యలను వెంటనే పరిష్కరించి, సమ్మెకు దారితీసిన పరిస్థితులను నివారించాలని ఆమె అన్నారు. సమ్మె వల్ల సాధారణ ప్రజలకు ఇబ్బందులు కలగకుండా ప్రభుత్వం, కార్మిక సంఘాలు పరస్పర చర్చల ద్వారా పరిష్కారం కనుగొనాలని కోరారు. ఈ సందర్భంగా ఆర్టీసీ ఉద్యోగులకు ఆమె విజ్ఞప్తి చేశారు. ఎట్టి పరిస్థితుల్లోనూ ఆత్మహత్యల వైపు వెళ్లకండి. మీ హక్కులు న్యాయమైనవే,వాటిని చట్టబద్ధంగా, ఐక్యంగా పోరాడి సాధించుకోవాలని పిలుపునిచ్చారు. సమస్యలతో మానసిక ఒత్తిడికి లోనవుతున్న ఉద్యోగులకు కుటుంబ సభ్యులు, సహచరులు అండగా ఉండాలని సూచించారు. పోరాటాల ద్వారా సాధించుకున్న రాష్ట్రంలో మళ్లీ ఆత్మహత్యలు చేసుకునే దుస్థితి రాకూడదని, మళ్లీ ఉద్యోగులు నిరాశకు గురై ప్రాణాలు తీసుకునే పరిస్థితులు ఏర్పడకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ఆమె అన్నారు. కార్మికుల ఆవేదనను అర్థం చేసుకుని తక్షణ చర్చలు జరిపి పరిష్కారం కనుగొనాలని ప్రభుత్వాన్ని కోరారు.

# గిడ్డంగులలో ధాన్యాన్ని నిల్వ చేసుకున్నట్లయితే రైతుల కు అధిక లాభాలు

● జాతీయ మొక్కల ఆరోగ్య పరిరక్షణ సంస్థ జాయింట్ డైరెక్టర్ డా ॥ ఏ మరియాదాస్.



**గరిడేపల్లి ప్రజావాణి ఏప్రిల్ 24:**కృషి విజ్ఞాన కేంద్రం గడ్డిపల్లి లో శుక్రవారం నాడు WDRA (వేర్ హౌజ్ డెవలప్మెంట్ రెగ్యులేటరీ యాక్ట్) & NWR (నెగోషియబుల్ వేర్ హౌస్) పై రైతులు, వ్యాపారులు మరియు పప్పు మిల్ యజమానులకు ఒకరోజు అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారని కేవీకే సస్య రక్షణ శాస్త్రవేత్త డి ఆదర్శ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా జాతీయ మొక్కల ఆరోగ్య పరిరక్షణ సంస్థ (చీఫ్ఎన్వీ) నుండి జాయింట్ డైరెక్టర్ డా ॥ ఏ మరియాదాస్ ముఖ్య అతిథిగా పాల్గొని నెగోషియబుల్ వేర్ హౌస్ రిసిప్ట్ అంటే ఏమిటి, దాని ద్వారా రైతులు ఎలా లబ్ది పొందొచ్చు అనే విషయాలను తెలియచేశారు మరియు పొలంలో ఎలుకల యాజమాన్యం గురించి క్లుప్తంగా తెలియచేశారు. రైతులు ధాన్యం నిల్వలో తగు జాగ్రత్తలు తీసుకున్నట్లయితే ఆహార ధాన్యాలను కాపాడుకోవచ్చు నని లేకుంటే 10 నుండి 30 శాతం దాన్యం చీడ పురుగులు, ఎలుకల వల్ల నష్టం వాటిల్లుతుందని అన్నారు. ధాన్యం నిల్వ పై ప్రతి ఒక్కరూ సరైన అవగాహన కలిగి వుండాలి అని, నిల్వ సమయంలో ఉపయోగించే హెర్మటిక్ బ్యాగ్ ల ఉపయోగాల గురించి తెలియచేశారు. ఈ కార్యక్రమంలో డి ఆదర్శ్, కేవీకే సస్య రక్షణ శాస్త్రవేత్త మాట్లాడుతూ ఎలక్ట్రానిక్ నేగోషియబుల్ వేర్ హౌస్ రిసిప్ట్ తీసుకునే విధానాన్ని మరియు ఆ రిసిప్ట్ ద్వారా గోదాములో నిలువ చేసుకోవడమే కాకుండా నిలువచేసిన ధాన్యానికి లోన్ తీసుకునే అవకాశం రైతులకు ఉంటుందని తెలియజేశారు. ఈ రిసిప్ట్ ద్వారా ఆన్లైన్ (E-NAM) లో కూడా రైతులు తమ ధాన్యాన్ని అమ్మకం చేసుకోవచ్చు అనే విషయాలను రైతులకు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో కేవీకే శాస్త్రవేత్తలు డి ఆదర్శ్, ఏ కిరణ్, పి అక్షిత్ సాయి, ఎన్ సుగంధి మరియు వివిధ గ్రామాల కు చెందిన 50 మంది రైతులు పాల్గొన్నారు. శిక్షణ కార్యక్రమంలో రైతులను ఉద్దేశించి మాట్లాడుతున్న జాతీయ మొక్కల ఆరోగ్య పరిరక్షణ సంస్థ జాయింట్ డైరెక్టర్ డా ॥ ఏ మరియాదాస్.

# పలాస జంట పట్టణాల్లోనీ మందులు షాపుల్లో అక్రమాలు ?

■ లైసెన్స్ ఒకరిది.. నిర్వహణ మరొకరిది..

■ ఫార్మాసిస్ట అనుమతి లేకుండా మందులు అమ్మకాలు ?

■ అడ్డదారిలో అనుమతులు

■ ఇస్తాను సారంగా మెడికల్ దందా?










**పలాస ప్రజావాణి ప్రతినిధి** శ్రీకాకుళం జిల్లాలో నీ పలాస డివిజన్ కేంద్రము.అయినా పలాస లో నీ. మెడికల్ షాపుల్లో అవినీతి జరిగేందుకు ఆస్కారం ఉందని పలువురు అభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నారు..నిజానికి మందులు అమ్మేందుకు వీలుగా సర్కార్ అనుమతులు లేకుండా ఇక్కడి మెడికల్ షాపుల్లో మందులు అమ్మకాలు సాగుతున్నాయి. ఫార్మాస్టి అనుమతి లేకుండా ఇక్కడ మందులు అమ్మకాలు చేస్తున్నా వారిపై అధికారులు చర్యలు తీసుకోవాలని ఇక్కడ ప్రజలు కోరుతున్నారు. ముఖ్యంగా కొన్న.మందులకు బిల్లులు ఇవ్వడం లేదు వినియోగ దారులు ఆగ్రహము వ్యక్తము చేస్తున్నారు జిల్లాలో వీటిపై నియంత్రణ కరువైంది. పేదల అవసరం ఆసరా చేసుకుని మెడికల్ షాపుల యజమానులు డాక్టర్లలా సలహాలు ఇస్తూ అడ్డగోలుగా మందులు విక్రయిస్తున్నారు. అంతేకాకుండా యథేచ్ఛగా నకిలీ మందుల దందా సాగుతోందనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. పలాస జంట పట్టణాల్లో పదులు కు పైగా మెడికల్ షాపులు ఉండగా వీటిలో చాలా వరకు ఫార్మాసిస్టులు లేకుండానే విక్రయాలు చేస్తున్నారు. రోగి మెడికల్ షాపులకు వెళ్లి జబ్బు పేరు చెబితే ఇంటర్మీడియట్ కూడా చదవని వారు మనకు మందులు ఇస్తున్నారు. కనీసం డాక్టర్ ప్రిస్క్రిప్షన్ కూడా అవసరం లేదు. ఏ మందులు ఎన్ని రోజులు వాడాలో మెడికల్ షాపుల నిర్వహకులే చెబుతారు. ఈ విధంగా ఇక్కడ మందులు షాపుల్లో జరుగుతుంది మెడికల్ షాపుల నిర్వాహకులు అడ్డగోలుగా తమ బిజినెస్ చేస్తున్నారు. దీంతో ప్రజల ప్రాణాలు గాల్లో దీపంలా మారాయి. చర్యలు తీసుకోవాల్సిన అధికారులు చూసీచూడనట్లు వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. ఇప్పటి కైన ఉన్నత అధికారులు జోక్యం చేసుకొని పలాస జంట పట్టణాల్లో నీ మెడికల్ షాపుల్లో నీ మందులు అమ్మకాలు పై నిజాలను వెలుగులోకి తేవాలని ఇక్కడి ప్రజలు కోరుతున్నారు.

# మైనార్టీ సంక్షేమ వసతి గృహాల నైపుణ్య శిక్షణ

● నైపుణ్యాభివృద్ధితోనే భవిష్యత్ అడిషనల్ కలెక్టర్ పాండు





**మన సమగ్ర ప్రజావాణి ఏప్రిల్ 24 సంగారెడ్డి**ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా నిర్వహిస్తున్న సంక్షేమ వారోత్సవాల్లో భాగంగా, కలెక్టరేట్ సమావేశ ప్రాంగణంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ సంక్షేమ వసతి గృహాల విద్యార్థులకు నైపుణ్య అభివృద్ధి శిక్షణ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ పాండు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా అడిషనల్ కలెక్టర్ మాట్లాడుతూ, ప్రతి విద్యార్థి జీవితంలో ముందుగా తన లక్ష్యాన్ని స్పష్టంగా నిర్ణయించు కోవడం అత్యంత కీలకమని తెలిపారు. "మీరు ఏం కావాలనుకుంటున్నారు, ఏ రంగంలో రాణించాలనుకుంటున్నారు అనే ప్రశ్నలకు సమాధానం తెలుసుకుని, ఆ దిశగా క్రమశిక్షణతో పయనిస్తే విజయాన్ని అందుకోవడం సులభమవుతుందని సూచించారు. ప్రస్తుతం పోటీ ప్రపంచంలో కేవలం పాఠ్యపుస్తకాల జ్ఞానం సరిపోదని, నైపుణ్యాల అభివృద్ధి ఎంతో అవసరమని ఆయన పేర్కొన్నారు. కమ్యూనికేషన్ స్కిల్స్, టెక్నికల్ నైపుణ్యాలు, సమస్యలను పరిష్కరించే సామర్థ్యం వంటి అంశాలు విద్యార్థులను మరింత ముందుకు తీసుకెళ్తాయని చెప్పారు. ప్రభుత్వం అందిస్తున్న ఈ తరహా శిక్షణ కార్యక్రమా లను సద్వినియోగం చేసుకుని, తమ భవిష్యత్తుకు బాటలుగా విద్యార్థులను ప్రోత్సహించారు. విజయం ఒక్కరోజులో సాధ్యంకాదని నిరంతర శ్రమ పట్టుదల, క్రమశిక్షణ ఉంటే ఏ లక్ష్యాన్నైనా చేరుకోవచ్చు అన్నారు. వైఫల్యాలను భయపడకుండా వాటిని పాఠాలుగా తీసుకుని మరింత ధైర్యంగా ముందుకు సాగాలని విద్యార్థులకు సూచించారు. అలాగే, తమ సామాజిక నేపథ్యాన్ని అడ్డంకిగా కాకుండా, అవకాశంగా మలుచుకుని ఉన్నత స్థాయికి ఎదగాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు, శిక్షణ కార్యక్రమాలు అందరికీ అందుబాటులో ఉన్నాయని, వాటిని సద్వినియోగం చేసుకోవడమే విజయానికి మొదటి అడుగని అన్నారు. ఈ కార్యక్రమంలో డీడీ సోషల్ వెల్ఫేర్ ఆఫీసర్ అకిలేష్ రెడ్డి, ఎస్సీ కార్పొరేషన్ ఈడి రామాచారి, జిల్లా బీసీ సంక్షేమ అధికారి జగదీష్, ఆర్ ఎస్ ఈ టి డైరెక్టర్ రాజేశ్ కుమార్, ట్రైనర్ అరవింద, స్కిల్ డెవలప్మెంట్ ట్రైనర్ కె. కృష్ణ కుమార్, మోటివేటర్ శ్రీ కూన వేణు, రాజు,రాథోడ్ బీసీ, ఎస్సీ, ఎస్టీ హాస్టళ్లలోని డిగ్రీ విద్యార్థులు, వివిధ సంక్షేమ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.


Printed, Published and Owned by RAYINIPATLA KUMARASWAMY, Printed at RAMANI WEB OFFSET PRINTERS, Auto Nagar, Bommakal, Karimnagar, Editor : RAYINIPATLA KUMARASWAMY, MANAPRAJAVAANI BROAD CASTING AND PUBLICATIONS, Ankireddypally, Thanggellapally, Rajanna Sircilla, TELANGANA-505405. RNI NO:TGTEL/25/A5443 Contact No : 9440032006. MAIL ID : Kumaraswamyrayinipatla@gmail.com

# సిటిజన్ ఫ్రెండ్లీ పోలీసింగ్ అమలు చేస్తాం..

- ట్రాఫిక్ నియమాలు ప్రతి ఒక్కరూ పాటించాలి
- వేములవాడలో ట్రాఫిక్, మహిళా పోలీస్ స్టేషన్, భీమారంలో పోలీస్ స్టేషన్ మంజూరుకు కృషి
- డీజీపీ బీ శివధర్ రెడ్డి.
- రుద్రంగిలో నూతన పోలీస్ స్టేషన్ భవన నిర్మాణానికి డీజీపీ,
- ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ తో కలిసి శంకుస్థాపన
- జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్, ఎస్పీ మహేష్ బి గితే





**రాజన్న సిరిసిల్ల/ప్రజావాణి :** రాష్ట్రంలో సిటిజన్ ఫ్రెండ్లీ పోలీసింగ్ అమలు చేస్తామని డీజీపీ బీ శివధర్ రెడ్డి తెలిపారు. రుద్రంగి మండల కేంద్రంలో రూ.2 కోట్ల 50 లక్షలతో ఎకరం స్థలంలో ఆధునిక హంగులతో నూతన పోలీస్ స్టేషన్ నిర్మాణానికి డీజీపీ బీ శివధర్ రెడ్డి, ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్, ఎస్పీ మహేష్ బి గితేతో కలిసి శుక్రవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా డీజీపీ బీ శివధర్ రెడ్డి మాట్లాడుతూ.. మావోయిజం అంతమైందని స్పష్టం చేశారు. రాష్ట్ర పోలీసింగ్ లో నూతన మార్పులు తీసుకువస్తామని వెల్లడించారు. ప్రజల కేంద్రగానే సేవలు అందించేలా పోలీసులకు శిక్షణ ఇస్తామని, అదే స్థాయిలో విస్తృత సేవలు అందిస్తామని తెలిపారు. ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నియమాలు పాటించాలని, ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, కార్లలో ప్రయాణించేవారు సీటు బెల్ట్ పెట్టుకోవాలని సూచించారు. ప్రతి ద్విచక్ర వాహనదారుడు తమ కోసం.. తమ కుటుంబ సంక్షేమం కోసం హెల్మెట్ ధరించాలని పేర్కొన్నారు. హత్యలు, ఇతర కారణాలతో రాష్ట్రంలో ఎక్కువ మరణాలు జరగడంలేదని, రోడ్డు ప్రమాదాల్లోనే వేలాది మంది ప్రాణాలు కోల్పోతున్నారని వివరించారు. ద్విచక్ర వాహనదారులు ఇంటి నుంచి బయటకు వచ్చిన తర్వాత తప్పకుండా హెల్మెట్ ధరించాలని సూచించారు. పౌరులు బాగుంటే రాష్ట్రం.. దేశ అభివృద్ధి సాధ్యమని, ఇందులో భాగంగానే అరైవ్.. అలైవ్ కార్యక్రమాన్ని అమలు చేస్తున్నామని వెల్లడించారు. వేములవాడ పట్టణంలో శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయం ఉన్న నేపథ్యంలో వేములవాడలో ట్రాఫిక్ పోలీస్ స్టేషన్, మహిళా పోలీస్ స్టేషన్, భీమారంలో పోలీస్ స్టేషన్ మంజూరుకు కృషిచేస్తానని, రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్తున్నానని తెలిపారు. వేములవాడ నియోజకవర్గ అభివృద్ధికి ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ విశేష కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. నిత్యం ప్రజల మధ్య ఉంటూ అండగా ఉంటున్నారని చెప్పారు. ప్రజల సంరక్షణలో పోలీసుల సేవలు ఎంతో కీలకం

ప్రజల సంరక్షణలో పోలీసుల సేవలు ఎంతో కీలకమైనవి ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ తెలిపారు. అన్ని సెలవుల్లో విధులు నిర్వర్తిస్తారని పేర్కొన్నారు ట్రాఫిక్ నియమాలు పాటించేలా పోలీసులు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని కొనియాడారు. సీఎం రేవంత్ రెడ్డి హోమ్ శాఖ తాను నిర్వహిస్తూ.. శాంతి భద్రతల పరిరక్షణకు కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. డ్రగ్స్ నిర్మూలనకు దాడులు చేస్తున్నారని, రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో డీ అడిక్షన్ కౌన్సెలింగ్ కేంద్రం ఇటీవల ప్రారంభించామని గుర్తు చేశారు. అరైవ్.. అలైవ్ కింద అవగాహన కార్యక్రమాలు నిర్వహించారని తెలిపారు. తాను కోరిన వెంటనే రుద్రంగికి సీఎం రేవంత్ రెడ్డి పోలీస్ స్టేషన్ మంజూరు చేశారని వెల్లడించారు. వేములవాడ శ్రీ రాజరాజేశ్వర ఆలయ విస్తరణ పనులు రూ.150 కోట్లతో కొనసాగుతున్నాయని, మూడో బ్రిడ్జి పనులు చేయిస్తున్నామని, రుద్రంగికి అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్ మంజూరు అయిందని, కలికోట సూరమ్మ ప్రాజెక్టు పనులు శరవేగంగా జరుగుతున్నాయని తెలిపారు. వేములవాడ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్, మహిళా పోలీస్ స్టేషన్ ఇవ్వాలని, భీమారంలో పోలీస్ స్టేషన్ ఇవ్వాలని, వేములవాడలో ఆలయ భద్రత సిబ్బంది సంఖ్యను పెంచాలని డీజీపీని కోరారు. రుద్రంగి, భీమారంలో రెవెన్యూ, మండల పరిషత్ భవనాలు ఇస్తానని మినిస్టర్ పొంగులేటి శ్రీనివాసరెడ్డి హామీ ఇచ్చారని తెలిపారు. రాజన్న ఆలయ అభివృద్ధిలో తాను భాగస్వామి కావడం అదృష్టమని పేర్కొన్నారు.

**నూతన పోలీస్ స్టేషన్ ఎంతో కీలకం**

జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. ప్రజలకు భద్రత.. మెరుగైన సేవలు అందించేందుకు నూతన పోలీస్ స్టేషన్ ఎంతో కీలకమని స్పష్టం చేశారు. పోలీస్ స్టేషన్ నిర్మాణానికి ఎకరం స్థలం కేటాయించామని తెలిపారు. జిల్లా పోలీస్ శాఖ, అధికార యంత్రాంగంతో కలిసి ఇటీవల జిల్లాలో గ్రామ పంచాయతీ, మున్సిపల్ ఎన్నికలు, మహా శివరాత్రి జాతర వేడుకలు ప్రశాంతంగా నిర్వహించామని గుర్తు చేశారు. అరైవ్.. అలైవ్ కార్యక్రమంలో భాగంగా జిల్లాలో జనవరిలో జాతీయ భద్రతా మాసోత్సవాలు నిర్వహించామని తెలిపారు.

**రోడ్డు భద్రత అందరి బాధ్యత**

జిల్లాలోని రుద్రంగి మండలం చిన్నదని, రుద్రంగి పోలీస్ స్టేషన్ పరిధిలో క్రైమ్ రేట్ తక్కువగా ఉందని జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే



తెలిపారు. మండల ప్రజల సహకారంతో మండల కేంద్రంలో నేరాల నియంత్రణ కోసం ఇటీవల హై క్వాలిటీ నంబర్ ప్లేట్ రికగ్నిషన్ (ANPR) సీసీ కెమెరాలు ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. ఆధునిక సౌకర్యాలతో నిర్మితమయ్యే ఈ పోలీస్ స్టేషన్ ద్వారా మండల ప్రజలకు వేగవంతమైన, పారదర్శక సేవలు అందించడమే కాకుండా, ప్రజల్లో భద్రతాభావాన్ని మరింత పెంపొందించడంలో ఇది కీలక పాత్ర పోషించనుందన్నారు.. ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా జిల్లాలో ఇటీవల అరైవ్.. అలైవ్ కింద జిల్లాలో నో హెల్మెట్.. నో ఎంట్రీ అమలు చేస్తున్నామని, ఇప్పటికే అన్ని గ్రామాల సేఫ్టీ కమిటీలకు తెలిపామని, ఆర్టీసీ, ప్రైవేట్ స్కూల్ బస్, ఆటో మున్సిపల్ వాహనాల డ్రైవర్లకు కంటి పరీక్షలు చేయించామని, సీపీఆర్, ప్రాథమిక ఆరోగ్య చికిత్స పై అవగాహన కల్పించామని వెల్లడించారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా ముందుకు వెళ్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో రాష్ట్ర కో ఆపరేటివ్ యూనియన్ లిమిటెడ్ చైర్మన్ మోహన్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ చెలుకల తిరుపతి, ఏఎస్పీ చంద్రయ్య, ఆర్డీఓ రాధాభాయ్, డీఎస్పీ శ్రీనివాసులు, తహసీల్దార్లు పుష్పలత, జయంత్ కుమార్, సీఐ వెంకటేశ్వర్లు, సీఐ లు, ఎస్ఐలు, పోలీస్ హౌసింగ్ బోర్డ్ అధికారులు సుందర్, రాజశేఖర్, వినేయ్ , సుదర్శన్, సర్పంచ్ లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# ఎన్ఎంఎంఎస్ స్కాలర్‌షిప్‌కు చెన్నారావుపేట విద్యార్థిని ఎంపిక

- గుర్రాల వర్షితను సన్మానించిన తహసీల్దార్, ప్రిన్సిపల్
- ఏడాదికి 12,000 నాలుగేళ్ల పాటు మొత్తం 48 వేల రూపాయలు స్కాలర్‌షిప్ అందనుంది



**చెన్నారావుపేట ఏప్రిల్ 24 (ప్రజావాణి):** మండలంలోని మోడల్ స్కూల్ విద్యార్థిని గుర్రాల వర్షిత జాతీయ స్థాయిలో సత్తా చాటింది. కేంద్ర ప్రభుత్వం నిర్వహించిన నేషనల్ మీన్స్ కమ్ మెరిట్ స్కాలర్‌షిప్ ఎన్ఎంఎంఎస్ పరీక్షలో ఉత్తమ ప్రతిభ కనబరిచి ఉపకార వేతనానికి ఎంపికైంది. ఈ సందర్భంగా వర్షితను మరియు ఆమె తల్లిని మండల తహసీల్దార్ అబిద్ అలీ, పాఠశాల ప్రిన్సిపల్ చిట్ట జ్యోతి సన్మానించారు. ఈ పరీక్షలో ఎంపికైనందుకు గాను వర్షితకు కేంద్ర ప్రభుత్వం నుంచి ఆమె విద్యా అవసరాల కోసం ఏడాదికి 12,000 రూపాయల చొప్పున, వరుసగా నాలుగేళ్ల పాటు మొత్తం 48,000 రూపాయల స్కాలర్‌షిప్ అందనుంది. విద్యార్థిని సాధించిన ఈ విజయం పట్ల తహసీల్దార్ ప్రత్యేక అభినందనలు తెలిపారు. కష్టపడి చదివి భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని, గ్రామీణ ప్రాంత విద్యార్థులకు ఆదర్శంగా నిలవాలని ఆయన ఆశీర్వదించారు. ప్రిన్సిపల్ చిట్ట జ్యోతి మాట్లాడుతూ.. పాఠశాల ఉపాధ్యాయుల కృషి, విద్యార్థిని పట్టుదల వల్లే ఈ విజయం సాధ్యమైందని కొనియాడారు. ప్రభుత్వ పాఠశాలల్లోని ప్రతిభావంతులకు ఈ స్కాలర్‌షిప్ ఎంతో తోడ్పాటునందిస్తుం దని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఐ రషీద్, ఉపాధ్యాయ బృందం, విద్యార్థిని కుటుంబ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# రేడియం స్టిక్కర్ అంటిద్దాం యాక్సిడెంట్స్ నివారిద్దాం

**రేగొండ ఏప్రిల్ 24 (ప్రజావాణి):-** రేగొండ మండల ట్రాక్టర్ యజమానులకు రేగొండ ఎస్సై సుధాకర్ దాసరి తెలుపునది ఏమనగా ప్రతి ట్రాక్టర్ ముందు భాగంలో, మడిగారు రేకులకు, అండ్ ట్రాలీ వెనకాల మరియు పక్కలకు రేడియం స్టిక్కర్స్ అతికించడం ద్వారా వాహనం వెనకాల వచ్చే వారికి, ఎదురుగా వచ్చే వారికి జాగరుకులను చేయడం ద్వారా అనుకోకుండా జరుగు రోడ్డు ప్రమాదాలను నివారించవచ్చని సూచించడం జరిగింది, ప్రతి వాహనం తప్పకుండా లైటింగ్ ప్రాపర్ గా కలిగి ఉండాలని, అలాగే ప్రతి ఒక్క వాహనదారుడు లైసెన్స్ ఇన్సూరెన్స్ తప్పకుండా కలిగి ఉండాలని మైనర్లకు వాహనాలు ఇవ్వకూడదని హెచ్చరించడం జరిగింది.





# ప్రజా ప్రభుత్వంతోనే రైతు సంక్షేమం..

- గత పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో మోసపోయి గోసపడ్డ రైతులు..
- ప్రభుత్వ విప్ విజయరామణారావు





**ప్రజావాణి జిల్లా ప్రతినిధి పెద్దపల్లి ఏప్రిల్ 24** సన్న రకం పండించిన రైతుకు గతేడాది 88 కోట్ల బోనస్..కాళేశ్వరం విషయంలో సీబీఐ విచారణకు బీజేపీ ప్రభుత్వం కాలయాపన చేస్తుంది..ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రైతులకు ఎన్నో సంక్షేమ పథకాల ఫలాలు అందుతున్నాయని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే విజయరమణ రావు అన్నారు. పెద్దపల్లి పట్టణంలోని చందపల్లి మరియు మండలంలోని తుర్కల మద్దుకుంట, నిట్టూరు, నిమ్మనపల్లి, పెద్దకలవల, పెద్దబొంకూరు, కొత్తపల్లి, మూలసాల, బోజన్నపేట, మారేడుగొండ మరియు గుర్రంపల్లి గ్రామాల్లో స్థానిక నాయకులతో కలిసి వడ్ల కొనుగోలు కేంద్రాలను గౌరవ ప్రభుత్వ విప్, పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు ప్రారంభించారు. అనంతరం పెద్దకలువల గ్రామంలో శుక్రవారం ఆయన విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే విజయరమణ రావు మాట్లాడుతూ .రైతాంగానికి అన్ని విధాల అండగా ఉండేందుకు ప్రభుత్వం అనేక పథకాలను చేపట్టి అమలు చేస్తుందన్నారు. సన్న రకం వరి ధాన్యం పండించిన రైతుకు క్వింటాలుకు రూ.500 బోనస్ అందించిన ఘనత తమ ప్రభుత్వాన్ని దేని అన్నారు. పెద్దపల్లి నియోజకవర్గ రైతన్నలకు రూ.88 కోట్ల బోనస్ అందించామని పేర్కొన్నారు. వ్యవసాయ అధికారులు శాస్త్రవేత్తలు చెప్పిన ప్రకారం పంట మార్పిడి విధానాన్ని పాటించిన రైతులకు ఈసారి మోతాదును మించి అధికమైన వరి ధాన్యం, మొక్కజొన్న దిగుబడు లు అందుతున్నాయని వివరించారు. రైతులు పప్పు దినుసులు, ఆయిల్ ఫామ్ సాగు వైపు దృష్టి సారించాలని కోరారు. గత పదేండ్ల బిఆర్ఎస్ పాలనలో రైతులు మోసపోయి గోస పడ్డారని పేర్కొన్నారు. రుణ మాఫీ చేస్తామని రైతులను నమ్మించి బ్యాంకుల్లో డిఫాల్టర్లుగా చేసిన ఘనత టిఆర్ఎస్ పాలకులదే అన్నారు. రైతులు పండించిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల్లో అమ్ముకుందామని వస్తే కోతల పేరిట టిఆర్ఎస్ నేతలు కోట్లాది రూపాయల రైతుల శ్రమను దోచుకున్నారని ఆరోపించారు. బిఆర్ఎస్ నేతల అధికారం పోయిందన్న అక్కసుతో మాజీ సీఎం కేసీఆర్ సహా ఆ పార్టీ నాయకులు మరియు వారి అనుచర గణం అసత్య ప్రచారాలు చేస్తూ ప్రజలను మభ్య పెట్టేందుకు ప్రయత్నిస్తున్నారని అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్ట్ నిర్మాణంలో జరిగిన లోటుపాట్లను కప్పిపుచ్చేందుకు టిఆర్ఎస్ నాయకులు పడరాని పాట్లు పడుతున్నారని పేర్కొన్నారు. సీఎం రేవంత్ రెడ్డి కాళేశ్వరం ప్రాజెక్టులో జరిగిన అవకతవకలు అక్రమాలపై సిబిఐ విచారణకు అసెంబ్లీ సాక్షిగా తీర్మానం చేస్తే కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం బిఆర్ఎస్ నాయకులను కాపాడేందుకు విచారణ విషయంలో కాలయాపన చేస్తుందని విమర్శించారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి పాలకులు టిఆర్ఎస్ నేతల తప్పిదాలను కాపాడుతున్నారని, ప్రజలు అన్ని విషయాలను గమనిస్తున్నారన్నారు. మహిళా బిల్లు ముసుగులో నియోజకవర్గాల పునర్విభజన బిల్లును ఆమోదింప చేసుకునేందుకు ప్రధాని నరేంద్ర మోడీ చేసిన కుయుక్తులు సాగలేదన్నారు. విద్యావంతులైన నిరుద్యోగ యువతకు సైతం ఉద్యోగుల కల్పనలో కేంద్ర ప్రభుత్వం విఫలమైందన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు విషయంలో కోర్టు ఇచ్చిన తీర్పుతో బిఆర్ఎస్ నాయకులు జబ్బలు చేర్చుకుంటున్నారని కోర్టు తీర్పులో కమిటీ వేయడంలో ప్రభుత్వం తప్పు లేదని కమిటీ రిపోర్టు వాస్తవాలు, అవాస్తవాలు గ్రహించామని కేసీఆర్, హరీష్ రావు లను ఇప్పుడే అరెస్టు చేయకండి అని తీర్పు ఇచ్చిందని అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టులో బాగంగా మేడిగడ్డ, సుందిల్ల, అన్నారం బ్యారేజీలు కడితే వాటిలో బుంగలు పడ్డవి నిజం కాదా అని ఎమ్మెల్యే విజయరమణ రావు అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు కృంగిన విషయంలో అక్కడికి ఆ కాలంలో ఎవ్వరిని అనుమతించకుండా ప్యారా మిలటరీ దళాలను పెట్టింది నిజం కాద అని విమర్శించారు. కాళేశ్వరం నుండి ఒక్క చుక్క నీరు కూడా ఉపయోగించలేదని కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే నిరూపించిందని గతంలో కాంగ్రెస్ సర్కార్ నిర్మించిన ఎస్సారెస్పీ ప్రాజెక్టు నుంచే సాగునీరు అందిందని గుర్తు చేశారు. బిఆర్ఎస్ మరియు బీజేపీ పార్టీలు రెండు ఒకటేనని వారిరువురు పరస్పరం రాజకీయంగా సహాయం చేసుకుంటారని అన్నారు. నేషనల్ డ్యాం సేఫ్టీ అథారిటీ అధికారి కాళేశ్వరాన్ని సందర్శిస్తే కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ వారు ఎందుకు సందర్శించారని అనడం విడ్డూరంగా ఉందని తెలిపారు. కిషన్ రెడ్డి, బండి సంజయ్ లు ఇష్టానుసారంగా మాలాడుతున్నారని వారికి చిత్తశుద్ధి లేదని వారి మాటలు వింటుంటేనే బిఆర్ఎస్ మరియు బీజేపీ పార్టీలు రెండు ఒకటేనని తెలుస్తుందని అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు కుంగిపోయింది నిజం కాదా దీనికి కిషన్ రెడ్డి, బండి సంజయ్ మరియు బీజేపీ నాయకులు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. రైతుల పట్ల బీజేపీ పార్టీ వారికి ఎలాంటి చిత్తశుద్ధి లేదని కేవలం సెంటిమెంటు రగిలిస్తూ బీజేపీ కేంద్రంలో అధికారం చేపడుతుందని రాష్ట్రంలో కేసీఆర్ కూడా తెలంగాణ సెంటిమెంట్ తో పది సంవత్సరాలు పరిపాలన చేశారని విమర్శించారు. ఎలాంటి సెంటిమెంటు ఎన్ని రోజులు ఉండవని కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావడం పక్కా అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి మున్సిపల్ చైర్మన్, నుగుల్లా మల్లయ్య, వ్యవసాయ మార్కెట్ చైర్మన్, కూర మల్లారెడ్డి, కట్కూరి సుధాకర్ రెడ్డి, అర్కుటు సంతోష్, నర్సింహా రెడ్డి, బండారు రామూర్తి, ముత్యాలు నరేష్, డైరెక్టర్లు, పలు గ్రామాల సర్పంచులు, ఉప సర్పంచులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు మరియు తదితరులు పాల్గొన్నారు.

# ఆరోగ్యంపై అవగాహన తప్పనిసరిగా ఉండాలి





**రాయికల్: ఏప్రిల్ 24 (ప్రజావాణి):** ఆరోగ్యమే మహాభాగ్యం అనే అవగాహనతోనే మానసిక ఆరోగ్యం పెంపొందుతుందని అరుణి హాస్పిటల్ డాక్టర్ ఆగంతం నరేష్ పేర్కొన్నారు. శుక్రవారం రాయికల్ పట్టణ కేంద్రంలోని విశ్వశాంతి పాఠశాలలో వార్షికోత్సవ, రిజల్ట్ డే కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. స్పోర్ట్స్ మీట్ లో గెలుపొందిన విద్యార్థినీవిద్యార్థులకు మెడల్స్ ప్రదానం చేశారు. జరిగింది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ... అవగాహనతోనే సంపూర్ణ ఆరోగ్యం, మానసిక ఆరోగ్యం కలుగుతుందని అన్నారు. పిల్లలు ఎటువంటి ఆహారం తీసుకోవాలి వారు ఎంత బరువు ఉండాలి వయస్సు కి తగిన ఎత్తు, బరువు ఉన్నారా అనేటువంటి విషయాలను తల్లితండ్రుల దగ్గర నుండి తెలుసుకున్నారు తర్వాత వారికి తగు సూచనలు చేశారు. ఆరోగ్య అవగాహన కార్యక్రమానికి వచ్చిన తల్లిదండ్రులకు హెల్త్ కార్డులు అందజేశారు. అనంతరం పాఠశాల ప్రిన్సిపాల్ మచ్చ గంగాధర్ మాట్లాడుతూ ఈ హెల్త్ అవేర్నెస్ ప్రోగ్రాం అనేది విద్యార్థినీవిద్యార్థులకు, తల్లిదండ్రులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు మచ్చ లలిత, విద్యాన్వేష్, ఉపాధ్యాయులు మహేష్, రంజిత్, అప్సర్ వెంకటేష్, రజిత, సంజన, మంజుల, శ్రీజ, స్రవంతి, సౌజన్య, కవిత, సాయి, హర్ష తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేద కుటుంబానికి నిత్యవసర సరుకుల పంపిణీ

**రాయికల్;ఏప్రిల్ 24(ప్రజావాణి):** రాయికల్ పట్టణంలోని అమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో స్థానిక రాయికల్ మున్సిపాలిటీ 3వ వార్డు కౌన్సిలర్ భూక్య రాకేష్ నాయక్ పుట్టినరోజు వేడుక సందర్భంగా పట్టణంలోని నిరుపేద కుటుంబమైన బొల్లపెల్లి ప్రసాద్ కు శుక్రవారం నిత్యవసర సరుకులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఫౌండేషన్ నిర్వాహకులు మహేష్ మాట్లాడుతూ. .నిరుపేదలు, చిన్నతనంలో తల్లిదండ్రులను కోల్పోయిన చిన్నారులు ఎక్కడ ఉన్నా కుల, మత, ప్రాంతీయ విభేదం లేకుండా మా వంతు సహాయ సహకారాలు అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఐదవ వార్డు కౌన్సిలర్ కూనారపు భూమేష్, మాజీ కౌన్సిలర్ వల్లకొండ మహేష్ గౌడ్, మోర శైలజ చంద్ర తదితరులున్నారు.



# ఘనంగా లిటిల్ పెబ్ల్ స్కూల్ గ్రాడ్యుయేషన్ డే వేడుకలు

**రామగిరి,మన సమగ్ర ప్రజావాణి ఏప్రిల్ 24:** పెద్దపల్లి జిల్లా రామగిరి మండలం కల్వచర్ల గ్రామంలోని లిటిల్ పెబ్ల్ ఇంటర్నేషనల్ స్కూల్‌లో గ్రాడ్యుయేషన్ డే మరియు వార్షికోత్సవ కార్యక్రమాలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమానికి స్కూల్ మేనేజింగ్ డైరెక్టర్, ప్రిన్సిపల్ పద్మావతి చైతన్య కృష్ణ అధ్యక్షత వహించారు. మండల విద్యా అధికారి ఎంఈఓ కొమరయ్య ,మాజీ జెడ్పిటిసి గంట రమణారెడ్డి, విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు ఇజ్జగిరి సాకేత్ హాజరై విద్యార్థులను అభినందించారు. ఈ సందర్భంగా అతిథులు మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకుని ఉన్నత స్థాయికి చేరాలని ఆకాంక్షించారు. విద్యతోనే భవిష్యత్తు నిర్మాణం సాధ్యమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక ప్రదర్శనలు అందరినీ ఆకట్టుకున్నాయి. తల్లిదండ్రులు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.






శనివారం, ఏప్రిల్ 25, 2026
మన సమాచారం ప్రజావాణి తెలుగు డైలీ



# శంకర్ గౌడ్ మృతికి ప్రభుత్వం బాధ్యత వహించాలి

- కోటి రూపాయల ఎక్స్‌గ్రేషియా కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలి
- ఆర్టీసీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలి
- ఎంసీపీఐ(యు) మండల కార్యదర్శి జన్ను రమేష్ డిమాండ్



**చెన్నారావుపేట ఏప్రిల్ 24 ప్రజావాణి** ఆర్టీసీ డ్రైవర్ శంకర్ గౌడ్ ఆత్మహత్యకు రాష్ట్ర ప్రభుత్వమే బాధ్యత వహించాలని ఎంసీపీఐ (యు) చెన్నారావుపేట మండల కార్యదర్శి జన్ను రమేష్ డిమాండ్ చేశారు. శుక్రవారం చెన్నారావుపేట మండల కేంద్రంలో పార్టీ ఆధ్వర్యంలో శంకర్ గౌడ్ మృతికి సంతాపం వ్యక్తం చేశారు.అనంతరం జన్ను రమేష్ మాట్లాడుతూ.. ఆర్టీసీ కార్మికుల పట్ల ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరిని వీడాలని ఆగ్రహం వ్యక్తం చేశారు. శంకర్ గౌడ్ కుటుంబానికి ప్రభుత్వం తక్షణమే కోటి రూపాయల ఎక్స్‌గ్రేషియా ప్రకటించాలని, కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలని డిమాండ్ చేశారు.ఎన్నికల ముందు కాంగ్రెస్ ప్రభుత్వం ఆర్టీసీ కార్మికులకు ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలనీ,ఆర్టీసీని ప్రైవేటుపరం చేయకుండా ప్రభుత్వ సంస్థగానే కొనసాగించాలనీ ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేసి ఉద్యోగ భద్రత కల్పించాలి,కార్మికులకు ప్రతి నెలా సరైన సమయానికి జీతాలు చెల్లించాలి. అవుట్ సోర్సింగ్, కాంట్రాక్ట్ కార్మికులను క్రమబద్ధీకరించాలి.ఈహెచ్ఎస్ మెడికల్ సౌకర్యాలను మెరుగుపరచాలి.రిటైర్డ్ ఉద్యోగులకు రావాల్సిన పెన్షన్ ప్రయోజనాలను సకాలంలో అందజేయాలి.ఆర్టీసీ కార్మికులు ఎదుర్కొంటున్న 32 డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని, లేనిపక్షంలో పోరాటాలను ఉధృతం చేస్తామని ఆయన హెచ్చరించారు. ఆత్మహత్యలకు పాల్పడుతున్న కార్మికుల కుటుంబాలను ఆదుకోవడంలో ప్రభుత్వం వైఫల్యం చెందిందని విమర్శించారు. ఆర్టీసీ కార్మికుల న్యాయపోరాటానికి ఎంసీపీఐ(యు) పార్టీ సంపూర్ణ మద్దతు తెలుపుతుందని రమేష్ స్పష్టం చేశారు.

# చిన్నారి ప్రాణాలు మీ చేతుల్లో

- దాతలు స్పందిస్తే ప్రాణాలు నిలబడతాయి
- చిన్న వయసులో పెద్ద కష్టం
- క్యాన్సర్ తో పోరాడుతున్న రిషికేశ్వర్





**మందమర్రి, (మన సమాజం) ఏప్రిల్ 24:**ఉన్నంతలో సర్దుకుంటూ తమ పిల్లలను ప్రయోజకులను చేయాలని ఆ తల్లిదండ్రులు కోరుకున్నారు. ఈ క్రమంలో ఎదురైన ఒక్కో కష్టాన్ని దాటుకుంటూ ముందుకు సాగారు. అయినా కూడా ఆ దేవుడు వారిపై దయ చూపలేదు. బడికి వెళ్లి చదువుకుంటూ తోటి పిల్లలతో ఆడుకునే వయసులోనే మాయరోగం వెంటాడింది. ఫలితంగా ఒక్కసారిగా ఆ కుటుంబం అప్పుల ఊబిలో చిక్కుకుని ఆపన్న హస్తం కోసం ఎదురు చూస్తున్న మానవీయ కథనం.మందమర్రి రెండో జోన్ లో నివాసం ఉంటున్న వేనవంక నారాయణ- శ్రీలత దంపతులకు కూతురు మనస్విత, కొడుకు రిషికేశ్వర్ సంతానం. ఈ దంపతులు ప్రైవేట్ ఉపాధ్యాయులుగా పనిచేస్తూ తమ పిల్లలకు ఏ లోటు రాకుండా మంచిగా చూసుకుంటున్నారు. కొడుకు రిషికేశ్వర్ మందమర్రి మాంటిస్సోరి పాఠశాలలో 4 వ తరగతి, కూతురు మనస్విత మోడల్ పాఠశాలలో 8 వ తరగతి పూర్తి చేశారు. చిన్నతనం నుంచి చదువులో చురుకుగా ఉండే రిషికేశ్వర్ తల్లిదండ్రులు, తోటి వారి పట్ల బాధ్యతగా,మంచిగా ఉండేవారు. నాలుగు నెలల క్రితం రిషికేశ్వర్ తోటి పిల్లలతో ఆడుకుంటూఒక్కసారిగా అస్వస్థతకు గురైయ్యారు .దీంతో ఆందోళన చెందిన కుటుంబ సభ్యులు మంచిర్యాల, కరీంనగర్, వరంగల్ ఆసుపత్రుల్లో హైదరాబాద్ చూపించిన నయం కాలేదు. దీంతో హైదరాబాద్ లోని ప్రైవేట్ ఆసుపత్రికి తరలించి వైద్య పరీక్షలు చేయగా క్యాన్సర్ (బ్లడ్ క్యాన్సర్, ఏఎంఎల్)గా వైద్యులు నిర్ధారించడంతో ఒక్కసారిగా తల్లిదండ్రులకు గుండె ఆగినంత పని అయింది. అభం శుభం తెలియని ఈ వయస్సులో కొడుకు ప్రాణంతకమైన జబ్బు రావడం ఏంటి దేవుడా అని? నిద్రలేని రాత్రుళ్ళు గడిపారు. షాక్ నుంచి కొలుకోవడానికి చాలా రోజుల సమయం పట్టింది. ఆడిపాడే వయస్సులో కొడుకు దయనీయ పరిస్థితి చూసి మౌనంగా రోదిస్తున్న తీరు అందరిని కలిచివేసింది. రూ.35 లక్షల అప్పు మరో రూ.20 లక్షలు కావాలి.పదేళ్ల వయసు ఉన్న కొడుకును కాపాడుకు నేందుకు ఆ తల్లిదండ్రులు ఎక్కని గడప లేదు. మొక్కని దేవుడు లేదంటే అతిశయోక్తికాదు. దొరికిన చోటల్లా స్తోమతకు మించి రూ. 35 లక్షలు అప్పు చేసి మరి నాలుగు నెలలుగా కొడుకు వైద్య చేయిస్తు న్నారు. తమ్ముడిని రక్షించుకునేందుకు అక్క మనస్విత సైతం తన బోన్ మ్యార్'. ఇచ్చిందంటే ఆ కుటుంబంలో ప్రేమ అప్యాయతలు ఎలా ఉన్నాయో అర్థం చేసుకోవచ్చు. ప్రస్తుతం పూర్తి వైద్యం అందించి బాబు బ్రతికి బయటకు రావాలంటే మరో రూ.20 లక్షల అవసరం ఉందని వైద్యులు తెలిపారు.ఇప్పటికే అప్పు కోసం తిరిగి తిరిగి మానసికంగా,శారీరకంగా అలసిపోయిన తల్లితండ్రు లు ఎవరైన దాతలు వచ్చిఆదుకోబోతారా అని దయనీయ స్థితిలో ఎదురు చూస్తున్నారు.మనసున్న దాతలు ముందుకు వచ్చి ఆదుకోవాలని కుటుంబ సభ్యులు విజ్ఞప్తి చేస్తున్నారు.దాతలు ఎవరైన రిషికేశ్వర్‌కు వైద్యం కోసం డబ్బులు ఇవ్వాలనుకుంటే గూగుల్ పే,ఫోన్పే నెంబర్: 9949156031 (వేనవంక నారాయణ శ్రీలత)కు పంపించాలని వేడుకుంటున్నారు. మీరు చేసేది చిన్ని సహాయమై నా ఒక చిన్నారి బతుకుకు వెలుగునిస్తుంది. మానవత్వం తో ఆలోచించి ఆదుకోండి.

# 141వ మే డేని జయప్రదం చేయండి ఏఐటీయూసీ

- 4 లేబర్ కోడ్‌లను రద్దు చేయాలి
- వాల్ పోస్టర్ ఆవిష్కరణలో రాష్ట్ర సమితి సభ్యులు గుంపెల్లి మునిశ్వర్



**చెన్నారావుపేట ఏప్రిల్ 24 (ప్రజావాణి):**కార్మికుల హక్కులను కాలరాసే నాలుగు లేబర్ కోడ్ చట్టాలను తక్షణమే రద్దు చేయాలని ప్రతి కార్మికునికి రక్షణ చట్టాలు కల్పించాలని ఏఐటీయూసీ రాష్ట్ర సమితి సభ్యులు గుంపెల్లి మునిశ్వర్ డిమాండ్ చేశారు.శుక్రవారం చెన్నారావుపేట మండల కేంద్రంలోని సొసైటీ కార్యాలయం ముందు 141వ మే డే పోస్టర్‌ను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా మునిశ్వర్ మాట్లాడుతూ.. 1886 మే 1న అమెరికాలోని చికాగో నగరంలో కార్మికులు తమ హక్కుల కోసం జరిపిన పోరాటం ప్రపంచ కార్మిక చరిత్రలో నిలిచిపోయిందన్నారు. పోలీసుల కాల్పుల్లో ఎనిమిది మంది కార్మికులు ప్రాణాలర్పించి సాధించుకున్న ఎనిమిది గంటల పనిదినం, ఇతర కార్మిక చట్టాలను నేటి పాలకులు నిర్వీర్యం చేస్తున్నారని విమర్శించారు.ప్రపంచ కార్మికుల రక్షణ కోసం పుట్టిన మే డే స్ఫూర్తితో కార్మికులం దరూ ఏకం కావాలని పిలుపునిచ్చారు.?సీపీఐ మండల కార్యదర్శి అక్కపెల్లి రమేష్ మాట్లాడుతూ.. మేడే వేడుకలను కార్మికులు బాధ్యతగా నిర్వహించి విజయవంతం చేయాలని కోరారు. శాంతియుత మార్గంలో కార్మిక చట్టాల పరిరక్షణ కోసం పోరాటాలు కొనసాగించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నాయకులు ఎదురబోయిన సాంబయ్య, అరిగాల రాజు, లక్క కొమరస్వామి, చేర్రబోయిన మల్లయ్య, కందికొండ సాంబయ్య, సీపీఐ మండల కమిటీ సభ్యులు నర్సింహా, మండలా నర్సయ్య, బొంత కొమురయ్య, ఆడుప సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

# విలీనం అంటే జీతాలే కాదు -- హక్కులు కూడా

- ఆర్టీసీని అప్పుల ఊబి నుండి రక్షించాలి
- ఆర్ టి సి విలీన చట్టం-2023ను పూర్తిస్థాయిలో అమలు చేయాలి
- ఆత్మహత్య చేసుకున్న కార్మికుని కుటుంబానికి 50 లక్షల ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలి
- తెలంగాణ ప్రజా ఫ్రంట్ (టి పి ఎఫ్ ), పెద్దపల్లి జిల్లా కమిటీ డిమాండ్



**ప్రజావాణి జిల్లా ప్రతినిధి పెద్దపల్లి, ఏప్రిల్ 24:**ఆర్ టి సి కార్మికుల సమస్యల పరిష్కారం, వారి న్యాయమైన హక్కుల సాధన కోసం కొనసాగుతున్న పోరాటానికి తెలంగాణ ప్రజా ఫ్రంట్ (టీపీఫ్ ) పెద్దపల్లి జిల్లా కమిటీ సంపూర్ణ మద్దతు ప్రకటించింది.ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు గుమ్మడి కొమురయ్య మాట్లాడుతూ, ఆర్ టి సి విలీనం కేవలం జీతాల పెంపుకే పరిమితం కాకుండా ఉద్యోగుల పూర్తి హక్కులు, భద్రత, గౌరవం కల్పించేలా ఉండాలని అన్నారు.ప్రభుత్వం తీసుకొచ్చిన ఆర్ టి సి విలీన చట్టం–2023ను పూర్తిస్థాయిలో అమలు చేయడంతో పాటు, సంస్థను ఆర్థికంగా బలోపేతం చేయాలని డిమాండ్ చేశారు. వెంటనే కొత్త సర్వీస్ రూల్స్ విడుదల చేసి, ఉద్యోగులందరినీ పూర్తి స్థాయి ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి పర్మినెంట్ హోదా కల్పించాలని కోరారు. గత పదేళ్లలో ఖాళీ అయిన సుమారు 20,000 పోస్టులను వెంటనే భర్తీ చేయాలని అన్నారు.రాష్ట్ర కార్యదర్శి గాండ్ల మల్లేశం మాట్లాడుతూ, ఉద్యోగులపై పని ఒత్తిడి తగ్గించి భద్రత పెంచాలని, 2021--2025 వేతన సవరణలను వెంటనే ప్రకటించి సరైన ఫిట్మెంట్‌తో అమలు చేయాలని అన్నారు.

అలాగే ఆర్ టి సి ఆర్థిక పరిరక్షణ కోసం మహాలక్ష్మి పథకం, విద్యార్థుల రాయితీల బకాయిలను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని కోరారు. ?3,500 కోట్ల పి ఎఫ్ బకాయిలపై స్పష్టత ఇవ్వడంతో పాటు, యాజమాన్యం వినియోగించిన ?1,200 కోట్ల పి ఎఫ్ ఒ సి సి ఎస్ నిధులను కార్మికుల ఖాతాల్లో జమ చేయాలని డిమాండ్ చేశారు. సంస్థపై ఉన్న సుమారు ?9,500 కోట్ల అప్పులను ప్రభుత్వం స్వీకరించి ఆర్ టి సి ను ఆర్థికంగా బలోపేతం చేయాలని అన్నారు.ఇటీవల ఆత్మహత్య చేసుకున్న ఆర్ టి సి కార్మికుడు శంకర్ కుటుంబానికి ?50 లక్షల ఎక్స్‌గ్రేషియా అందించడంతో పాటు కుటుంబంలో ఒకరికి ఉద్యోగం కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఆర్ టి సి కార్మికుల న్యాయమైన పోరాటానికి ప్రజలు, ప్రజాస్వామ్యవాదులు, మేధావులు, ప్రజాసంఘాలు, ప్రజాప్రతినిధులు మద్దతు తెలపాలని విజ్ఞప్తి చేశారు.గాండ్ల మల్లేశంరాష్ట్ర కార్యదర్శి, తెలంగాణ ప్రజా ఫ్రంట్ గుమ్మడి కొమురయ్యజిల్లా అధ్యక్షుడు, పెద్దపల్లి పులిపాక రవీందర్ జిల్లా ప్రధాన కార్యదర్శి కమిటీ సభ్యులు: కే. రాజన్న, కాంపల్లి అంజయ్య, భూపాల సుధాకర్ స్థలం: పెద్దపల్లి జిల్లా కేంద్రం సమయం: మధ్యాహ్నం 3:22 గంటలు

# ఆరోగ్యవంతులైన పౌరులే దేశానికి అసలైన సంపద

- జిల్లా అడిషనల్ కలెక్టర్ విద్యాచందన
- జిల్లాలో ఘనంగా "పోషణ పక్వాడ" ముగింపు కార్యక్రమం







**భద్రాద్రి జిల్లా బ్యూరో/మన ప్రజావాణి (ఏప్రిల్ 24):** స్థానిక సమీకృత కలెక్టరేట్ భవన సముదాయ సందుగల మీటింగ్ హాల్లో శు క్రవారం రోజు జిల్లా మహిళా శిశు, దివ్యాంగుల, వయోవృద్ధుల సంక్షేమ శాఖ జిల్లా అధికారిణి జె.స్వర్ణలత లెనీనా ఆధ్వర్యంలో జిల్లా స్థాయి పోషణ పక్వాడ ముగింపు కార్యక్రమము, అంగన్వాడీ కేంద్రాలలో విద్యను అభ్యసించిన విద్యార్థులకు గ్రాడ్యుయేషన్ డే, అక్షరభ్యాసం, అన్నప్రసనా, గర్భిణీలకు శ్రీమంతాలు, జిల్లా స్థాయిలో "పోషణ, పక్వాడ" కార్యక్రమంలో అత్యున్నత ప్రతిభ కనబరిచిన జిల్లా స్థాయి సిడిపివోలకు, సూపర్వైజర్లకు, పోషణ అభియాన్ సిబ్బందికి, అంగనవాడి టీచర్లకు మేమేంటో, ప్రశంసా పత్రాలు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా అదనపు కలెక్టర్ విద్యచందన మాట్లాడుతూ ఆరోగ్యవంతులైనా పౌరులే దేశానికి అసలైన సంపద అని మనం తీసుకునే ప్రతి ముద్ద మన ఆరోగ్యానికి పెట్టుబడి కావాలన్నారు. ఈ పోషణ పక్వాడా స్పూర్తిని ఈ 15 రోజులే కాకుండా, ఏడాది పొడవునా కొనసాగించే విధంగా మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యచరణ రూపొందించి, అంగన్వాడి కేంద్రాలలో నమోదైన లబ్ధిదారులకు నాణ్యమైన పౌష్టికాహారం అందజేయాలని కోరారు. 2026 పూర్తి అయ్యే నాటికి మన జిల్లా "పోషకాహార లోప రహిత" జిల్లాగా నిర్మించుకోవాలనే లక్ష్యంగా పెట్టుకొని, క్షేత్రస్థాయిలో సిబ్బంది పని చేయాలని, కేవలం ఆహారం తినడం వేరు, శరీరానికి కావలసిన విటమిన్లు, ఖనిజాలు అందేలా 'పోషక విలువలు' ఉన్న ఆహారం తీసుకోవడం వేరు అని అన్నారు. ఈ సందర్భంగా జిల్లా సంక్షేమ అధికారిణి జె.స్వర్ణలత లేనినా మాట్లాడుతూ పోషణ పక్వాడ 2026 కార్యక్రమంలో భాగంగా జిల్లాలో ఉన్న 2061 అంగనవాడి కేంద్రాలలో నమోదైన లబ్ధిదారులతో పాటు, ప్రజలలో కూడా పౌష్టికాహార విలువలపై అవగాహన పెంపొందించామని తెలిపారు. ఒక బిడ్డ ఆరోగ్యం తల్లి గర్భంలో ఉన్నప్పటి నుండే మొదలవుతుందని, గర్భిణీ స్త్రీలు ఐరన్, ఫోలిక్ యాసిడ్ టాబ్లెట్లతో పాటు, ఆకుకూరలు, పాలు, గుడ్లు వంటి బలమైన ఆహారం తీసుకోవాలన్నారు. పుట్టిన బిడ్డకు మొదటి ఆరు నెలలు తల్లి పాలు మాత్రమే ఇవ్వడం వల్ల ఆ బిడ్డకు జీవితాంతం అవసరమైన రోగనిరోధక శక్తి లభిస్తుంది అన్నారు, జిల్లాలో ఉన్న అన్ని అంగన్వాడి కేంద్రాలలో కాలానుగుణంగా సామూహిక వేడుకలైన అన్నప్రాసన్న, అక్షరాభ్యాసం, శ్రీమంతాలు నిర్వహించినట్లయితే,పౌష్టికాహార విలువలపై ఆరు సంవత్సరాల లోపు పిల్లల ఎదుగుదలపై మరింత అవగాహన కల్పించినట్లయితే ఆరోగ్య తెలంగాణ నిర్మాణానికి భాగస్వామ్యులవుతారని తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా అంగనవాడి కేంద్రాలలో పూర్వ ప్రాథమిక విద్యాభ్యసించిన పిల్లలకు గ్రాడ్యుయేషన్ డే నిర్వహించడంతోపాటు,అన్న ప్రాసన్న,అక్షరాభ్యాసం, శ్రీమంతాలు, పోషణ పక్వాడ కార్యక్రమంలో భాగంగా అత్యున్నత ప్రతిభ కనబరిచిన వారికి మెమెంటోలు, సర్టిఫికెట్లు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా బీసీ డెవలప్మెంట్ ఆఫీసర్ విజయలక్ష్మి, జిల్లా ఎస్సీ డెవలప్మెంట్ ఆఫీసర్ శ్రీలత, వైద్య విద్య శాఖ అధికారులు సతీష్, డాక్టర్ రాకేష్, జిల్లాలోని సిడిపివోలు, సూపర్వైజర్లు, అంగనవాడి టీచర్లు, పోషణ అభియాన్ సిబ్బంది, జిల్లా మహిళా సాధికారిత సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# వేసవిలో త్రాగునీటి సరఫరా నిరంతరంగా ఉండేలా చర్యలు తీసుకోవాలి..

- రైతులకు ఇబ్బందులు లేకుండా కొనుగోలు కేంద్రాల్లో పూర్తి సదుపాయాలు కల్పించాలి.
- 99 రోజుల కార్యాచరణలో భాగంగా 'సే నో టు డ్రగ్స్' కార్యక్రమాలను విజయవంతం చేయాలి.
- భద్రాద్రి జిల్లా కలెక్టర్ అంకిత్





**భద్రాద్రి జిల్లా బ్యూరో/మన ప్రజావాణి (ఏప్రిల్ 24):** జిల్లా వ్యాప్తంగా ధాన్యం కొనుగోలు, త్రాగునీటి సమస్యలపై వ్యవసాయ శాఖ, పౌరసరఫరాల శాఖ, పంచాయతీ రాజ్ ఒ గ్రామీణ అభివృద్ధి తదితర సంబంధిత శాఖల అధికారులతో జిల్లా కలెక్టర్ అంకిత్, భద్రాచలం సబ్ కలెక్టర్ మృనాల్ శ్రేష్టతో కలిసి శుక్రవారం రోజు ఐడీఓసీ కార్యాలయం సమావేశ మందిరంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా ధాన్యం కొనుగోలు వివరాలు, కొనుగోలు ప్రక్రియలో తలెత్తుతున్న సమస్యలపై అధికారుల నుండి వివరణ తీసుకున్నారు. ప్రతి ధాన్యం కొనుగోలు కేంద్రంలో రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా తాగునీరు, షెడ్లు, తూకం యంత్రాలు, రవాణా సదుపాయాలు వంటి అన్ని మౌలిక సదుపాయాలు సమకూర్చాలని ఆదేశించారు. మండల ప్రత్యేక అధికారులు తమ పరిధిలోని కొనుగోలు కేంద్రాలను నిరంతరం పర్యవేక్షిస్తూ, ఎలాంటి సమస్యలు తలెత్తినా వెంటనే పరిష్కరించి కొనుగోలు ప్రక్రియలో ఆటంకాలు రాకుండా చూడాలని సూచించారు.వేసవికాలాన్ని దృష్టిలో ఉంచుకుని జిల్లా వ్యాప్తంగా త్రాగునీటి సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు. ఎక్కడైనా నీటి సరఫరాలో అంతరాయం కలిగితే తక్షణమే పరిష్కారం చూపడం లేదా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసి నిరంతరంగా తాగునీరు అందేలా చూడాలని సూచించారు. టేకులపల్లి ప్రాంతంలో త్రాగునీటి సమస్య తమ దృష్టికి వచ్చిందని, వెంటనే సమస్యను పరిష్కరించి సరఫరా పునరుద్ధరించాలని అధికారులను ఆదేశించారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా 99 రోజుల కార్యాచరణ కింద సోమవారం నుండి మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించనున్న చైల్డ్ సేఫ్టీ, ప్రొటెక్షన్, "సే నో టు డ్రగ్స్" కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహించాలని కలెక్టర్ సూచించారు. మత్తు పదార్థాల వినియోగం వల్ల కలిగే దుష్ప్రభావాలపై గ్రామ, వార్డు స్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు.అంగన్‌వాడీ కేంద్రాలలో పిల్లల భద్రతపై ప్రత్యేక దృష్టి సారిస్తూ నిరంతర పర్యవేక్షణ చేయాలని, యువతను డ్రగ్స్ బారిన పడకుండా కాపాడేందుకు, మాదకద్రవ్యాల అక్రమ రవాణాను అడ్డుకునేందుకు, కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అలాగే విద్యార్థులు, గర్భిణీలు, చిన్నారుల కోసం ఆరోగ్య శిబిరాలు నిర్వహించడం, సీజనల్ వ్యాధుల నివారణకు ఫాగింగ్, పరిసరాల పరిశుభ్రత పనులు చేపట్టడం, పెండింగ్ ఫైళ్లను త్వరితగతిన పరిష్కరించడం వంటి కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేయాలని సూచించారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, జడ్పీ సీఈవో నాగలక్ష్మి, సిపిఓ సంజీవరావు, వ్యవసాయ శాఖ అధికారి బాబురావు, పౌరసరఫరాల శాఖ అధికారి ప్రేమ్ కుమార్, మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారి స్వర్ణలత లెనినా, పంచాయతీ అధికారి సుధీర్, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# 12 లక్షల అంచనా వ్యయంతో వాకింగ్ ట్రాక్ ప్రారంభం

- మందమర్రి సింగరేణి ఉన్నత పాఠశాల మైదానంలో



**మందమర్రి, (మన ప్రజావాణి) ఏప్రిల్ 24:**మందమర్రి ఏరియాలోని సింగరేణి ఉన్నత పాఠశాల మైదానంలో నూతనంగా నిర్మించిన వాకింగ్ ట్రాక్‌ను శుక్రవారం ఘనంగా ప్రారంభించారు. సుమారు రూ. 12 లక్షల అంచనా వ్యయంతో నిర్మించిన ఈ ట్రాక్‌ను సింగరేణి డైరెక్టర్ ప్లానింగ్ అండ్ ప్రాజెక్ట్స్ కె.వెంకటేశ్వర్లు సతీమణి కె. విజయలక్ష్మి వెంకటేశ్వర్లు, ప్రారంభించారు.వారి తో పాటుసింగరేణి సేవా సమితి అధ్యక్షురాలు ఎన్. శ్రీవాణి రాధాకృష్ణ, మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్ ఎన్. రాధాకృష్ణ పాల్గొన్నారు.ఈ సందర్భంగా డైరెక్టర్ ప్లానింగ్ అండ్ ప్రాజెక్ట్స్ కే. వెంకటేశ్వర్లు సతీమణి విజయలక్ష్మి మాట్లాడుతూ పట్టణ ప్రజలకు ఈ వాకింగ్ ట్రాక్ ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని హర్షం వ్యక్తం చేశారు.జి.ఎం మాట్లాడుతూ ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులు, స్థానిక ప్రజల ఆరోగ్య సంరక్షణ కోసం సింగరేణి యాజమాన్యం ఈ సదుపాయాన్ని కల్పించిందని తెలిపారు. వ్యాయామం, నడక ద్వారా మానసిక ప్రశాంతతతో పాటు శారీరక దృఢత్వం లభిస్తుందని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఓ టు జి ఎం జి.ఎల్ ప్రసాద్, ఏఐటీయూసీ మందమర్రి బ్రాంచ్ సెక్రటరీ సలేంద్ర సత్యనారాయణ, అశోక్ డీజీఎం (పర్సనల్),ఎస్. శ్రీధర్ సూపర్ ఇంటెండెంట్ ఇంజనీర్ (సివిల్) , సీనియర్ పర్సనల్ ఆఫీసర్ సత్యనారాయణ ఇతర సింగరేణి అధికారులు, సిబ్బంది, పాల్గొన్నారు.

# ప్లే ఆఫ్స్ రేసులోకి దూసుకొచ్చిన సన్ రైజర్స్



ఇండియన్ ప్రీమియర్ లీగ్ 2026 సగం దశను పూర్తి చేసుకుంది. రెండో దశ మ్యాచ్‌లు ఆరంభం కానున్నాయి. దాంతో లీగ్ మరింత రసవత్తరంగా మారనుంది. వారం వారం గడిచే కొద్ది ప్లే ఆఫ్స్ సమీకరణాలు ఆసక్తికరంగా మారడం ఖాయం. ప్రస్తుతానికి ప్లే ఆఫ్స్ రేసు అయితే ఆసక్తికరంగా మారింది. పంజాబ్ కింగ్స్ ఆడిన 6 మ్యాచ్‌ల్లో 5 విజయాలు.. ఒక రద్దుతో 11 పాయింట్లతో లీగ్ టేబుల్లో టాప్ ప్లేస్‌లో ఉంది. ఇక రాజస్థాన్ రాయల్స్ 7 మ్యాచ్‌ల్లో 5 విజయాలు.. రెండు ఓటములతో 10 పాయింట్లతో రెండో స్థానంలో.. ఆర్సీబీ 6 మ్యాచ్‌ల్లో 4 విజయాలు.. రెండు ఓటములతో 8 పాయింట్లతో మూడో స్థానంలో.. సన్ రైజర్స్ హైదరాబాద్ 7 మ్యాచ్‌ల్లో 4 విజయాలు.. 3 ఓటములతో 8 పాయింట్లతో నాలుగో స్థానంలో ఉన్నాయి. అయితే ఈ నాలుగు జట్లే ప్లే ఆఫ్స్‌కు చేరతాయనే గ్యారెంటీ లేదు. ప్రస్తుతానికి 10 జట్లకు కూడా ప్లే ఆఫ్స్ అవకాశాలు ఉన్నాయి. అయితే కేకేఆర్, లక్నో సూపర్ జెయింట్స్, ముంబై ఇండియన్స్ జట్లు ప్లే ఆఫ్స్ చేరాలంటే మిగిలిన 7 మ్యాచ్‌ల్లో కనీసం 6 గెలవాలి. ప్రస్తుతానికి ఈ మూడు జట్లు ప్లే ఆఫ్స్ చేరడం చాలా కష్టం. ఇక పంజాబ్ కింగ్స్ మిగిలి ఉన్న 8 మ్యాచ్‌ల్లో 3 మ్యాచ్‌ల్లో గెలిచినా ప్లే ఆఫ్స్ చేరుతుంది. ఇక సన్ రైజర్స్ హైదరాబాద్ విషయానికి వస్తే ప్లే ఆఫ్స్ ఊరిస్తోంది. ఆరంభంలో ఓటములతో సీజన్‌ను ఆరంభించినా.. హ్యాట్రిక్ విజయాలతో ప్లే ఆఫ్స్ రేసులోకి దూసుకొచ్చింది. సన్ రైజర్స్ హైదరాబాద్ ప్రస్తుతానికి 7 మ్యాచ్‌ల్లో 4 విజయాలు.. 3 పరాజయాలతో 8 పాయింట్లతో లీగ్ టేబుల్లో 4వ స్థానంలో ఉంది. ఢిల్లీ క్యాపిటల్స్, చెన్నై సూపర్ కింగ్స్, గుజరాత్ టైటాన్స్‌లతో ప్లే ఆఫ్స్‌కు గట్టి పోటీ ఉంది. పంజాబ్ కింగ్స్, రాజస్తాన్ రాయల్స్, ఆర్సీబీ జట్లు టాప్3లో వెళ్లినా.. నాలుగో స్థానం కోసం సన్ రైజర్స్, చెన్నై, గుజరాత్, ఢిల్లీ జట్ల మధ్య గట్టి పోటీ అయితే ఉంది. ఇతర జట్లపై ఆధారపడకుండా నేరుగా ప్లే ఆఫ్స్ చేరాలంటే సన్ రైజర్స్ హైదరాబాద్ కనీసం 16 పాయింట్లు సాధించాల్సి ఉంటుంది. అంటే మరో 8 పాయింట్లు కావాలి. అంటే నాలుగు విజయాలు. మిగిలి ఉన్న 7 మ్యాచ్‌ల్లో కనీసం 4 మ్యాచ్‌ల్లో నెగ్గితేనే ప్లే ఆఫ్స్‌కు చేరుతుంది. 5 లేదా అంతకంటే ఎక్కువ మ్యాచ్‌ల్లో గెలిస్తే టాప్ 2లో నిలుస్తుంది. అలా కాకుండా 7 మ్యాచ్‌ల్లో మూడింటిలో నెగ్గితే మాత్రం అప్పుడు ఇతర జట్ల ఫలితాలపై ఆధారపడాల్సి ఉంటుంది. 14 పాయింట్లతో ప్లే ఆఫ్స్ చేరాలంటే టాప్ 2లో నిలిచిన జట్లు డామినేషన్ చూపించాలి. అదే సమయంలో సన్ రైజర్స్ హైదరాబాద్ నెట్ రన్ రేట్ కూడా బాగుండాలి. కానీ, ఇది చాలా కష్టం. సన్ రైజర్స్ హైదరాబాద్ ప్లే ఆఫ్స్ చేరాలంటే 4 మ్యాచ్‌ల్లో తప్పక గెలవాలి. ఇక సన్ రైజర్స్ హైదరాబాద్ తన తదుపరి మ్యాచ్‌ల్లో రాజస్థాన్ రాయల్స్ (ఏప్రిల్ 26న), ముంబై ఇండియన్స్ (ఏప్రిల్ 29న), కేకేఆర్ (మే 3న), పంజాబ్ కింగ్స్ (మే 6న), గుజరాత్ టైటాన్స్ (మే 12న), చెన్నై సూపర్ కింగ్స్ (మే 18న), ఆర్సీబీ (మే 22న) ఆడనుంది. కేకేఆర్, పంజాబ్ కింగ్స్, ఆర్సీబీలతో జరిగే మ్యాచ్‌లను ఉప్పల్ వేదికగా ఆడనుంది.

# కమలం గూటికి మాజీ క్రికెటర్ హర్భజన్ సింగ్!



ఆమ్ ఆద్మీ పార్టీకి బిగ్ షాక్ తగిలింది. ఆ పార్టీకి చెందిన రాజ్యసభ ఎంపీలు సామూహికంగా పార్టీని వీడుతుండటం రాజకీయ వర్గాల్లో కలకలం రేపుతోంది. టీమిండియా మాజీ స్పిన్నర్ హర్భజన్ సింగ్, రాఘవ్ చద్దాతో సహా మొత్తం ఏడుగురు ఎంపీలు బీజేపీలో చేరాలని నిర్ణయించుకున్నారు. ఈ పరిణామంతో దేశ రాజధాని రాజకీయాలు ఒక్కసారిగా వేడెక్కాయి. ఆమ్ ఆద్మీ పార్టీకి రాజ్యసభలో ఉన్న 10 మంది ఎంపీలలో ఏడుగురు ఇప్పుడు బీజేపీ తీర్థం పుచ్చుకోవడానికి సిద్ధమయ్యారు. రాఘవ్ చద్దా నేతృత్వంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఈ విషయాన్ని అధికారికంగా ప్రకటించారు. రాఘవ్ చద్దా, సందీప్ పాఠక్, అశోక్ మిట్టల్ ఇప్పటికే బీజేపీ ప్రధాన కార్యాలయంలో ఆ పార్టీ ముఖ్య నేతలను కలిసి సభ్యత్వం తీసుకోగా.. హర్భజన్ సింగ్ సహా మిగిలిన నలుగురు ఎంపీలు త్వరలోనే కాషాయ కండువా కప్పుకోనున్నారు. గత కొంతకాలంగా ఆమ్ ఆద్మీ పార్టీ అగ్ర నాయకత్వంతో రాఘవ్ చద్దాకు విభేదాలు నడుస్తున్నట్లు వార్తలు వస్తున్నాయి. తాజాగా ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ఆప్ ఎంపీలైన సందీప్ పాఠక్, అశోక్ మిట్టల్, హర్భజన్ సింగ్, రాజేంద్ర గుప్తా, స్వాతి మలివాల్, విక్రమ్‌జీత్ సాహ్ని అందరూ తమ దారిని మార్చుకున్నట్లు స్పష్టం చేశారు. పార్టీలో అంతర్గత పరిస్థితులు సరిగ్గా లేకపోవడమే ఈ నిర్ణయానికి కారణమని తెలుస్తోంది. భారత మాజీ క్రికెటర్ హర్భజన్ సింగ్ 2022 మార్చిలో ఆమ్ ఆద్మీ పార్టీలో చేరారు. అప్పట్లో పంజాబ్ నుంచి ఆ పార్టీ హర్భజన్ సింగ్‌ను రాజ్యసభకు పంపింది. అయితే గత కొంతకాలంగా హర్భజన్ సింగ్ రాజకీయ కార్యకలాపాలకు దూరంగా ఉంటూ.. ప్రస్తుతం ఐపీఎల్ 2026లో వ్యాఖ్యాతగా బిజీగా ఉన్నారు. పార్టీ మార్పుపై ఆయన సోషల్ మీడియాలో ఎలాంటి ప్రకటన చేయనప్పటికీ.. పంజాబ్ ముఖ్యమంత్రి భగవంత్ మాన్ స్పందిస్తూ.. భజ్జీ తన ఫోన్ కాల్స్‌కు స్పందించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ పరిణామంతో రాజ్యసభలో ఆమ్ ఆద్మీ పార్టీ బలం గణనీయంగా పడిపోనుంది. 10 మంది సభ్యుల నుంచి కేవలం ముగ్గురు సభ్యులకు ఆ పార్టీ పరిమితం కానుంది. మరోవైపు దేశవ్యాప్తంగా విస్తరించాలని చూస్తున్న ఆప్‌కు ఇది కోలుకోలేని దెబ్బ అని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. ఈ ఏడుగురు ఎంపీల రాకతో ఎగువ సభలో బీజేపీ బలం మరింత పెరగనుంది.

# చెన్నైకి శాపంగా మారిన రుతురాజ్ గైక్వాడ్



చెన్నై సూపర్ కింగ్స్ జట్టు ముంబై ఇండియన్స్‌ను 103 పరుగుల భారీ తేడాతో చిత్తు చేసింది. జట్టు మొత్తం సమష్టిగా రాణించినా, కెప్టెన్ రుతురాజ్ గైక్వాడ్ మాత్రం కేవలం 14 బంతుల్లో 22 పరుగులు చేసి వెనుదిరిగాడు. అల్లా గజన్‌ఫర్ బౌలింగ్‌లో తిలక్ వర్మకు క్యాచ్ ఇచ్చి అవుట్ కావడంతో, ఒక స్టార్ ఓపెనర్‌గా ఆయన బాధ్యతాయుతమైన ఇన్నింగ్స్ ఆడలేకపోయారనే విమర్శలు వినిపిస్తున్నాయి. గైక్వాడ్ వైఫల్యం జట్టు బ్యాటింగ్ ఆరంభాన్ని బలహీనపరుస్తోంది. ప్రస్తుత సీజన్‌లో రుతురాజ్ గైక్వాడ్ గణాంకాలు చూస్తే ఎవరైనా విస్తుపోవాల్సిందే. ఈ ఏడాది ఆడిన 7 ఇన్నింగ్స్‌ల్లో ఆయన వరుసగా 6, 28, 7, 15, 7, 19, 22 పరుగులు మాత్రమే చేశారు. అంటే మొత్తం 7 మ్యాచ్‌ల్లో కలిపి కేవలం 104 పరుగులు మాత్రమే సాధించాడు. ఆయన సగటు కేవలం 14.86గా ఉండటం విశేషం. కనీసం ఐదు ఇన్నింగ్స్‌లు ఆడిన ఓపెనర్లలో అత్యంత తక్కువ సగటు కలిగిన ఆటగాడిగా గైక్వాడ్ అప్రతిష్టను మూటగట్టుకున్నాడు. ఆయన స్ట్రైక్ రేట్ కూడా 120 లోపే ఉండటం గమనార్హం. ఒకవైపు గైక్వాడ్ ఫామ్ కోల్పోయి ఇబ్బంది పడుతుంటే, అదే జట్టులో సంజూ శామ్సన్ పరుగుల విధ్వంసం సృష్టిస్తున్నాడు. శామ్సన్ ఇప్పటివరకు ఆడిన 7 మ్యాచ్‌ల్లో 58.60 సగటుతో ఏకంగా 293 పరుగులు చేశాడు. ఇందులో రెండు మెరుపు శతకాలు కూడా ఉండటం విశేషం. శామ్సన్ అద్భుతమైన ఫామ్‌లో ఉండటంతో, వచ్చే సీజన్ నాటికి చెన్నై జట్టు నాయకత్వ బాధ్యతలను ఆయనకు అప్పగించే అవకాశాలు ఉన్నాయని విశ్లేషకులు భావిస్తున్నాడు. 31 ఏళ్ల శామ్సన్ నాయకత్వ లక్షణాలు కూడా గైక్వాడ్ స్థానానికి ఎసరు పెట్టేలా ఉన్నాయి. రుతురాజ్ గైక్వాడ్ గతంలో అద్భుతమైన ప్రదర్శన చేసినప్పటికీ, ప్రస్తుత ఫామ్ ఆయన కెప్టెన్సీని ప్రశ్నార్థకం చేస్తోంది.

# తల్లి మరణించిన బాధలోనూ మ్యాచ్ ఆడిన ముకేశ్



ముంబయి ఇండియన్స్‌పై చెన్నై సూపర్ కింగ్స్ భారీ విజయం సాధించింది. వాంఖడే వేదికగా జరిగిన ఈ మ్యాచ్‌లో 103 పరుగుల తేడాతో సీఎస్కే నెగ్గింది. అయితే ఈ మ్యాచ్‌లో సెంచరీ బాదిన సంజు శాంసన్‌తోపాటు బౌలర్ ముకేశ్ చౌదరి డెడికేషన్ పట్ల ప్రశంసలు కురుస్తున్నాయి. తన తల్లి మరణించిన రెండు రోజులకే బరిలోకి దిగడంపై ముకేశ్‌ను విశ్లేషకులు మెచ్చుకుంటున్నారు. దీంతో మ్యాచ్‌లో ముకేశ్ స్పెషల్ అట్రాక్షన్‌గా మారాడు. ఈ మంగళవారం ముకేశ్ చౌదరి తల్లి దీర్ఘకాలిక అనారోగ్యంతో కన్నుమూశారు. ఆ సమయంలో అతడు హైదరాబాద్‌లో సన్‌రైజర్స్‌తో మ్యాచ్ ఆడుతున్నాడు. ఈ వార్త అందగానే ముకేశ్ మ్యాచ్ అనంతరం హుటాహుటిన తన సొంత గ్రామం రాజస్థాన్‌లోని భిల్వారాకు వెళ్లాడు. అక్కడ బుధవారం తల్లి అంత్యక్రియల కార్యక్రమాలు పూర్తి చేసుకొని అదే రోజు ముంబయితో మ్యాచ్‌కు ముందు చెన్నై జట్టుతో కలిశాడు. తల్లి మరణించిన బాధలోనూ జట్టు అవసరాల కోసం వెంటనే బరిలోకి దిగడం అందర్నీ కలచివేసింది. ముకేశ్‌కు ముంబయితో మ్యాచ్‌లో తుదిజట్టులో చోటు దక్కింది. ఇక దుఃఖంలో ఉన్న ముకేశ్ చౌదరి ఆ ప్రభావాన్ని తన ఆటపై పడనివ్వలేదు. తొలుత బ్యాటింగ్‌లో 7 పరుగులు చేశాడు. అనంతరం బౌలింగ్‌లో సత్తా చాటాడు. తన తొలి ఓవర్ ఐదో బంతికే ప్రమాదకరమైన క్వింటన్ డికాక్ వికెట్ పడగొట్టాడు. ఈ వికెట్ తీసినప్పుడు ముకేశ్ ఎలాంటి సంబరాలు చేసుకోలేదు. ఆ సమయంలో అతడు కాస్త ఎమోషనల్ అయ్యాడు. నిశ్శబ్దంగా మైదానంలోనే నిలబడ్డాడు. ఆకాశం వైపునకు వేలు చూపిస్తూ 'అమ్మా, ఇది నీ కోసమే' అన్నట్లుగా ఈ వికెట్‌ను తన తల్లికి అంకితం ఇచ్చాడు. మ్యాచ్ అనంతరం చెన్నై కెప్టెన్ రుతురాజ్ వ్యాఖ్యలు అందర్నీ ఆకట్టుకున్నాయి. ఈ విజయం ముకేశ్‌కు అంకితం ఇస్తున్నట్లు చెప్పాడు. అటు సీఎస్కే ప్లేయర్లు కూడా ముకేశ్ తల్లికి నివాళిగా ఈ మ్యాచ్‌లో నల్ల ఆర్మ్ బ్యాండ్‌లు ధరించి బరిలోకి దిగారు. మాజీ క్రికెటర్ అశ్విన్ దీనిపై స్పందించాడు. తల్లి లేని లోటు ఎప్పటికీ మనకు తెలుస్తుందని, తల్లిదండ్రుల ప్రేమను ఈ ప్రపంచంలో మరెవరూ భర్తీ చేయలేరని అన్నాడు. తన ఓ పాడ్‌కాస్ట్‌లో మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశాడు. 'ముకేశ్ తన తల్లిని కోల్పోయాడు. ఆ దుఃఖం నుంచి కోలుకోవడానికి అతనికి కొంత సమయం కావాలి. అయితే ఇలాంటివి జరిగిన తర్వాత కొన్ని రోజులు ఇంట్లోనే ఉండాలని కొందరు అంటారు. మరికొందరు బయటకు వెళ్లి ఆడాలని చెబుతారు. జనాలు ఎప్పుడూ ఏదో ఒకటి అంటూనే ఉంటారు' 'మన సమాజం ఏ స్థాయికి దిగజారిందో నాకు అర్థం కావడం లేదు. అయితే ఇవన్నీ ఉన్నప్పటికీ, అతను మ్యాచ్ ఆడాలని నిర్ణయించుకున్నాడు. ఈ పరిస్థితుల్లో అతడు మ్యాచ్ ఆడాలనే తన తండ్రి, బంధువులు కోరుకుని ఉంటారని నేను కచ్చితంగా చెప్పగలను. ఎందుకంటే అవకాశాలు మళ్లీ ఎప్పుడు వస్తాయో ఎవరికీ తెలియదు. ఈ రోజు అతను ఆడిన తీరు, బౌలింగ్ చేసిన విధానం, అతడు చూపించిన స్ఫూర్తిని ప్రశంసిస్తున్నా. నాలుగు ఓవర్లలో 30 పరుగులిచ్చి ఒక వికెట్ పడగొట్టాడు' 'అయితే నిజంగా ముకేశ్ ఈ మ్యాచ్‌లో మరిన్ని వికెట్లు తీయాలని నేను దేవుడిని ప్రార్థించాను. మనం ఏ వయసులో ఉన్నా అమ్మ అమ్మనే. ఆమె లేని లోటు ఎప్పటికీ మనకు తెలుస్తుంది. తల్లిదండ్రుల ప్రేమను ఈ ప్రపంచంలో మరెవరూ భర్తీ చేయలేరు' అని అశ్విని అన్నాడు.

# రిటైర్మెంట్‌తో షాకిచ్చిన సమిత్ పటేల్



ఇంగ్లాండ్ వెటరన్ క్రికెటర్ సమిత్ పటేల్ తన సుదీర్ఘమైన కౌంటీ క్రికెట్ ప్రయాణానికి వీడ్కోలు పలికాడు. గోవాలో జరిగిన వరల్డ్ లెజెండ్స్ ప్రో టీ20 లీగ్‌లో పాల్గొనడమే ఆయన కెరీర్‌కు శాపంగా మారింది. ఇంగ్లాండ్ అండ్ వేల్స్ క్రికెట్ బోర్డు (ఈసీబీ) నిబంధనల ప్రకారం, అనుమతి లేని లీగ్‌లలో ఆడే ఆటగాళ్లు ఏడాది పాటు ఇంగ్లీష్ దేశీయ క్రికెట్‌కు అనర్హులు. ఈ నిబంధన కారణంగా సమిత్ పటేల్‌పై 12 నెలల నిషేధం విధించడంతో, ఆయన ఇక ఆడే అవకాశం లేక రిటైర్మెంట్ ప్రకటించక తప్పలేదు. సమిత్ పటేల్ 2008 నుంచి 2015 మధ్య కాలంలో ఇంగ్లాండ్ తరపున 60 అంతర్జాతీయ మ్యాచ్‌లు ఆడాడు. అంతర్జాతీయ స్థాయిలో కంటే కౌంటీ క్రికెట్‌లో ఆయన ఒక దిగ్గజంగా ఎదిగాడు. నాటింగ్‌హామ్‌షైర్ క్లబ్ తరపున దాదాపు 22 ఏళ్ల పాటు సేవలందించాడు. తన కెరీర్‌లో అన్ని ఫార్మాట్లు కలిపి 25,000 పైగా పరుగులు సాధించడమే కాకుండా, 800 పైగా వికెట్లు తీసి అత్యుత్తమ ఆల్ రౌండర్‌గా నిలిచాడు. ది హండ్రెడ్ వంటి ప్రతిష్టాత్మక లీగ్‌లలో కూడా ఆయన తన ముద్ర వేశాడు. తన రిటైర్మెంట్ గురించి సమిత్ పటేల్ మాట్లాడుతూ, లీగ్‌లో ఆడితే ఎదురయ్యే పరిణామాల గురించి స్పష్టత ఉంటే తాను ఆ నిర్ణయం తీసుకునేవాడిని కాదని పేర్కొన్నాడు. వచ్చే సీజన్ కోసం కొన్ని కౌంటీ జట్లతో చర్చలు జరుగుతున్నాయని, కానీ ఈ నిషేధం తన అవకాశాలను దెబ్బతీసిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశాడు. అయితే, కేవలం ఇంగ్లాండ్ దేశీయ క్రికెట్‌కు మాత్రమే స్వస్తి పలుకుతున్నానని, ప్రపంచవ్యాప్తంగా జరిగే ఇతర ఫ్రాంచైజీ లీగ్‌లలో ఆటగాడిగా కొనసాగుతానని ఆయన స్పష్టం చేశాడు. సమిత్ పటేల్ వీడ్కోలు సందర్భంగా నాటింగ్‌హామ్‌షైర్ క్లబ్ ఆయనకు ఘనంగా నివాళులర్పించింది. క్లబ్ డైరెక్టర్ మిక్ నెవెల్ మాట్లాడుతూ, పటేల్ కేవలం ఒక ఆటగాడు మాత్రమే కాదని, క్లబ్ చరిత్రలో ఒక చెరగని ముద్ర వేసిన యోధుడని కొనియాడాడు.

# కెప్టెన్ ప్యాట్ కమిన్స్ అందుబాటులోకి..

సన్‌రైజర్స్ హైదరాబాద్ అభిమానులకు శుభవార్త. ఐపీఎల్ 2026లో రాజస్థాన్ రాయల్స్‌తో కీలక పోరుకు ముందు సన్‌రైజర్స్ హైదరాబాద్‌కు కెప్టెన్ ప్యాట్ కమిన్స్ అందుబాటులోకి రావడం నిజంగా గుడ్ న్యూసే. రేపు(ఏప్రిల్ 25) రాజస్థాన్ రాయల్స్ జట్టుతో జరగబోయే మ్యాచ్ లో తాను బరిలోకి దిగుతున్నానని స్వయంగా ప్యాట్ కమిన్స్ ప్రకటించడం గమనార్హం. ఈ మేరకు కమిన్ ఇన్ స్టాలో పోస్ట్ పెట్టాడు. కమిన్స్ తన ఇన్ స్టాలో పూర్తిస్థాయిలో బౌలింగ్ చేస్తూ కనిపించిన చిత్రాలను పంచుకుంటూ, "చాలా కాలం తర్వాత వస్తున్నాను, రేపు మళ్లీ మైదానంలోకి దిగడానికి ఆతృతగా ఉన్నాను," అని రాశాడు. సన్‌రైజర్స్ హైదరాబాద్ ఫ్రాంచైజీ కూడా 'వస్తున్నాడు' అంటూ ఎక్స్ వేదికగా కమిన్స్ ఫోటోను షేర్ చేసింది. ఈ సీజన్‌లో తొలి ఏడు మ్యాచ్‌లకు దూరమయ్యాక అతని ఈ ఉత్సాహం స్పష్టమైంది. అతని జట్టు సహచరుడు ట్రావిస్ హెడ్ "ఈ ఏఐ చిత్రాలు రోజురోజుకూ మెరుగుపడుతున్నాయి" అని సరదాగా వ్యాఖ్యానించాడు. కమిన్స్ లేకపోవడంతో ఇషాన్ కిషన్ సన్‌రైజర్స్‌కు ఐపీఎల్ కెప్టెన్‌గా నాయకత్వం వహించాడు. కాగా, గతేడాది జులై నుంచి వెన్ను గాయంతో బాధపడుతున్న ఈ ఆస్ట్రేలియా ఆటగాడు టీ20 ప్రపంచ కప్‌కు దూరమయ్యాడు. ఆ తర్వాత డిసెంబర్‌లో ఒకే యాషెస్ టెస్టులో మాత్రమే కనిపించాడు. ప్యాట్ కమిన్స్ పేస్ బౌలింగ్, నాయకత్వ సామర్థ్యాలకు ఉన్న ప్రాముఖ్యత దృష్ట్యా, ఈ సుదీర్ఘ విరామం జాతీయ జట్టుకూ, ఫ్రాంచైజీకి ఆందోళన కలిగించింది. మార్చి 27న జట్టుతో చేరినప్పటికీ.. ఏప్రిల్ 4న కోల్‌కతా నైట్ రైడర్స్‌తో మ్యాచ్ తర్వాత చివరి వైద్య పరీక్షల కోసం స్వదేశం వెళ్ళాడు. ఆస్ట్రేలియాలో ఫిట్‌నెస్ పరీక్షను పూర్తి చేసుకుని, ఇప్పుడు సన్‌రైజర్స్ తరపున తిరిగి రంగప్రవేశం చేస్తున్నాడు. సన్‌రైజర్స్ ప్రారంభంలో మొదటి 4 మ్యాచ్‌లలో మూడు ఓడిపోయి.. అనంతరం వరుసగా 3 విజయాలతో పుంజుకున్నారు. అంటే 7 మ్యాచ్ లలో 4 గెలిచి 8 పాయింట్లు, ం0.820 నెట్ రన్ రేట్‌తో పాయింట్ల పట్టికలో టాప్ ఫోర్‌లోకి దూసుకెళ్లారు. ఢిల్లీ క్యాపిటల్స్‌పై సాధించిన 47 పరుగుల తేడాతో విజయం తర్వాత సన్‌రైజర్స్ ఈ మ్యాచ్‌లోకి వస్తోంది. ఆ మ్యాచ్‌లో హైదరాబాద్‌లోని రాజీవ్ గాంధీ అంతర్జాతీయ స్టేడియంలో అభిషేక్ శర్మ అజేయంగా 135 పరుగులు చేసి అద్భుత ప్రదర్శన కనబరిచాడు. ఈ విజయ ఉత్సాహంలో వారు రియాన్ పరాగ్ నాయకత్వంలోని రాజస్థాన్ రాయల్స్‌ను ఎదుర్కోనున్నారు.



# అభిమానులతో సచిన్ బర్త్ డే సెలబ్రేషన్స్

భారత క్రికెట్ దిగ్గజం సచిన్ తెందుల్కర్ శుక్రవారం (ఏప్రిల్ 24) 53వ పుట్టినరోజు జరుపుకుంటున్నాడు. ఈ నేపథ్యంలో ముంబయిలోని ఆయన నివాసం వద్దకు పెద్ద ఎత్తున అభిమానులు చేరుకున్నారు. సచిన్‌కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం అభిమానుల సమక్షంలో సచిన్ సచిన్ కేక్ కట్ చేశాడు. ఈ వేడుకలో ఆయన సతీమణి అంజలి కూడా పాల్గొన్నారు. ఈ నేపథ్యంలో సచిన్ వీరాభిమాని సుధీర్ కూడా హాజరయ్యారు. మరోవైపు, సోషల్ మీడియాలో సచిన్‌కు బర్త్ విషెస్ వెల్లువెత్తాయి. ప్రముఖులు, సెలబ్రిటీలు, ప్రస్తుత, మాజీ క్రికెటర్లు శుభాకాంక్షలు తెలుపుతున్నారు. సచిన్ కుమారుడు అర్జున్ తెందుల్కర్ తన తండ్రికి శుభాకాంక్షలు చెప్పాడు. అయితే ప్రస్తుతం అర్జున్ ఐపీఎల్ ఆడుతున్నాడు. అతడు లఖ్‌నవూ సూపర్ జెయింట్స్ జట్టుతో ఉన్నాడు. దీంతో తండ్రిని స్వయంగా కలువలేకపోయాడు. అందుకే ఆన్‌లైన్‌లోనే తండ్రికి శుభాకాంక్షలు చెప్పాడు. ఈ వీడియోను లఖ్‌నవూ సూపర్ జెయింట్స్ తమ ఎక్స్ అకౌంట్‌లో షేర్ చేసింది.

మన సమస్యల ప్రజావాణి తెలుగు డైలీ



## టేకాఫ్ కాదు... టేకోవరే

### 'గాయపడ్డ సింహం' చిత్రంపై మేకర్స్ ధీమా




విలక్షణ నటులు తరుణ్ భాస్కర్, జేడీ చక్రవర్తి ప్రధాన పాత్రల్లో నటిస్తున్న కొత్త చిత్రం 'గాయపడ్డ సింహం' (జీపీఎస్) విడుదలకు సిద్ధమైంది. ఈ సినిమాను మే 1న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో విడుదల చేయనున్నట్లు చిత్రబృందం అధికారికంగా ప్రకటించింది. ఈ సందర్భంగా, విడుదలకు కేవలం ఏడు రోజులు మాత్రమే మిగిలి ఉందంటూ ఒక ఆసక్తికరమైన కొత్త పోస్టర్‌ను విడుదల చేసింది."7 రోజుల్లో.. టేకాఫ్ కాదు టేకోవర్... గుర్తుందిగా... థియేటర్లలో మాత్రమే" అనే టీజింగ్ క్యాప్షన్‌తో రిలీజ్ చేసిన ఈ పోస్టర్ సోషల్ మీడియాలో ప్రేక్షకులను ఆకట్టుకుంటోంది. ఈ సినిమా ప్రమోషన్లలో భాగంగా వస్తున్న పోస్టర్లు, ట్యాగ్‌లైన్లు సినిమాపై అంచనాలను పెంచుతున్నాయి. ముఖ్యంగా, "నవ్వకండి! ఇది సీరియస్ మ్యాటర్!" అనే మరో ట్యాగ్‌లైన్ కూడా క్యూరియాసిటీని రేకెత్తిస్తోంది. కశ్యప్ శ్రీనివాస్ రచన, దర్శకత్వంలో ఈ చిత్రం తెరకెక్కుతోంది. సప్త అశ్వ, జీ స్టూడియోస్ బ్యానర్లపై కల్యాణ చక్రవర్తి మంతెన, భాను కిరణ్ ప్రతాప, విజయ్ కృష్ణ లింగమనేని, ఉమేష్ కుమార్ బన్సల్ సంయుక్తంగా నిర్మిస్తున్నారు. విభిన్నమైన కథాంశంతో వస్తున్న ఈ సినిమా కోసం ప్రేక్షకులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.

## నితిన్ కొత్త సినిమా ఫిక్స్

### సితార బ్యానర్‌లో 'మిరాయ్' బ్యూటీతో జోడీ!





వరుస పరాజయాలతో సతమతమవుతున్న యంగ్ హీరో నితిన్, ఈసారి పక్కా కమర్షియల్ హిట్ కొట్టాలనే పట్టుదలతో ఉన్నాడు. చాలా కథలను తిరస్కరించిన తర్వాత, నితిన్ ఒక కొత్త దర్శకుడి ఫ్యామిలీ డ్రామాకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చాడు. సితార ఎంటర్టైన్మెంట్స్ ఈ సినిమాను నిర్మించనుంది. ఈ నెలాఖరులో ఈ చిత్రం పూజా కార్యక్రమాలతో ఘనంగా ప్రారంభం కానుంది. 'అశోకవనంలో అర్జున కల్యాణం', 'మిరాయ్' చిత్రాలతో ఆకట్టుకున్న రితికా నాయక్ ను ఈ సినిమాలో కథానాయికగా ఎంపిక చేసినట్టు సమాచారం. వరుణ్ తేజ్ సినిమాలతో బిజీగా ఉన్న ఆమెకు నితిన్ సినిమా మరో క్రేజీ ఆఫర్ అని చెప్పొచ్చు. ఇది ఒక స్వచ్ఛమైన ఫ్యామిలీ డ్రామా అని సమాచారం. నితిన్ గతంలో 'అ ఆ' వంటి ఫ్యామిలీ ఎంటర్టైనర్లతో భారీ విజయాలు అందుకున్న నేపథ్యంలో, ఈ సినిమాపై అంచనాలు పెరిగాయి.

## 15 ఏళ్ల తర్వాత రీఎంట్రీ ఇస్తున్న సమీరా రెడ్డి



టాలీవుడ్‌లో 'జై చిరంజీవ', 'అశోక్' తదితర సినిమాలతో భారీ క్రేజ్ సంపాదించుకున్న అందాల భామ సమీరా రెడ్డి... బాలీవుడ్ లో కూడా పలు చిత్రాల్లో మెరిసింది. అయితే, పెళ్లి తర్వాత తన కుటుంబం కోసం ఆమె సినిమాలకు దూరమైంది. ఇప్పుడు ఆమె సెకండ్ ఇన్నింగ్స్ కు సిద్ధమైంది. సుమారు 15 ఏళ్ల సుదీర్ఘ విరామం తర్వాత వెండితెరపైకి రీఎంట్రీ ఇస్తుండటం విశేషం. 2014లో వివాహం తర్వాత సినిమాలకు దూరమైన సమీరా రెడ్డి, ఇప్పుడు సంజయ్ దత్ ప్రధాన పాత్రలో నటిస్తున్న 'ఆఖ్రీ సవాల్' చిత్రంతో సెకండ్ ఇన్నింగ్స్ ప్రారంభిస్తున్నారు. జాతీయ అవార్డు గ్రహీత అభిజీత్ మోహన్ వారంగ్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ మూవీలో ఆమె ఒక పవర్‌ఫుల్ పాత్రలో కనిపిస్తారు. ఇకపై రొటీన్ కమర్షియల్ పాత్రల కంటే నటనకు ఆస్కారం ఉన్న అర్థవంతమైన పాత్రలే చేస్తానని ఆమె స్పష్టం చేశారు. ఆర్ఎస్ఎస్ శతాబ్ది ప్రయాణం నేపథ్యంలో రూపొందుతున్న ఈ చిత్రం మే 8న విడుదల కానుంది. ఇందులో సంజయ్ దత్ ప్రొఫెసర్‌గా నటిస్తుండగా, మిథున్ చక్రవర్తి కుమారుడు నమాశి చక్రవర్తి ఒక విద్యార్థి పాత్రను పోషిస్తున్నాడు. ఇందిరా గాంధీ హత్య తర్వాతి పరిణామాలు, బాబ్రీ మసీదు కూల్చివేత వంటి కీలక చారిత్రక అంశాలను చూపించనున్నారు.



## రామ్ చరణ్ ను కలిసిన 'వాళా 2' టీమ్

గ్లోబల్ స్టార్ రామ్ చరణ్, మలయాళంలో భారీ విజయం సాధించిన 'వాళా 2' చిత్ర బృందానికి తన శుభాకాంక్షలు తెలియజేశారు. మలయాళంలో బ్లాక్‌బస్టర్‌గా నిలిచిన ఈ సినిమాను రేపు (ఏప్రిల్ 24) తెలుగులోనూ విడుదల చేస్తుండటంతో, చిత్ర బృందానికి ఆయన మద్దతు ప్రకటించారు. ఈ విషయాన్ని రామ్ చరణ్ సోషల్ మీడియా ద్వారా వెల్లడించారు. ఇవాళ 'వాళా 2' టీమ్ పెద్ది సెట్స్ పై రామ్ చరణ్ ను కలిసింది. దీనిపై రామ్ చరణ్ స్పందిస్తూ, ""వాళా 2' టీమ్‌ను కలవడం చాలా ఆనందంగా ఉంది. మలయాళంలో భారీ విజయం సాధించిన ఈ చిత్రం ఇప్పుడు తెలుగు ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. ఈ సినిమాను తెలుగు వారికి అందిస్తున్న నిర్మాతలు సాహు గారపాటి, అర్చనలకు నా అభినందనలు" అని పేర్కొన్నారు. మంచి కంటెంట్ ఉన్న సినిమాను విస్తృత ప్రేక్షకులకు పరిచయం చేయడం సంతోషంగా ఉందని తెలిపారు.
ఈ ప్రాజెక్టు వెనుక కీలక శక్తిగా ఉన్న దర్శకుడు విపిన్ దాస్, మరో దర్శకుడు సావిన్ ఎస్ఏతో పాటు, షైన్ స్క్రీన్స్ బ్యానర్‌కు, యువ చిత్ర బృందానికి రామ్ చరణ్ ఆల్ ది బెస్ట్ చెప్పారు.

## విడుదలకు సిద్ధమవుతున్న ఎస్వీ కృష్ణారెడ్డి 'వేదవ్యాస్'



ప్రముఖ సీనియర్ దర్శకుడు ఎస్వీ కృష్ణారెడ్డి డైరెక్షన్ లో తెరకెక్కుతున్న 'వేదవ్యాస్' చిత్రం శరవేగంగా షూటింగ్ పూర్తి చేసుకుని నిర్మాణ కార్యక్రమాల్లో చివరి దశకు చేరుకుంది. కె. అచ్చిరెడ్డి సమర్పణలో, మాజీ శాసనసభ్యుడు కొమ్మూరి ప్రతాపరెడ్డి ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. హైందవ ధర్మ విశిష్టతను శాస్త్రీయ దృక్పథంతో వివరిస్తూ సాగే ఈ సకుటుంబ కథాచిత్రంపై ప్రేక్షకుల్లో ఆసక్తి నెలకొంది. ఈ నేపథ్యంలో చిత్ర నిర్మాత కొమ్మూరి ప్రతాపరెడ్డి తన కొత్త నిర్మాణ సంస్థ 'సాయి ప్రగతి ఫిలిమ్స్' బ్యానర్‌ను ఫిలిం నగర్‌లోని సాయిబాబా ఆలయంలో శాస్త్రోక్తంగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి దర్శకుడు ఎస్వీ కృష్ణారెడ్డి, సమర్పకులు అచ్చిరెడ్డితో కలిసి ఆయన పంచకట్టులో హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ చిత్రంతో పిడుగు విశ్వనాథ్ హీరోగా తెలుగు తెరకు పరిచయం అవుతున్నారు. కొరియన్ నటి జూన్ హ్యూంజీ, మంగోలియన్ నటుడు షరన్ బోల్డ్ సెగ్మంట్ కీలక పాత్రల్లో నటిస్తుండటం ఈ సినిమాకు ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తోంది. వీరితో పాటు సాయికుమార్, సుమన్, బాబు మోహన్, అలీ, రఘుబాబు, అజయ్ ఘోష్ వంటి ప్రముఖ తారాగణం ముఖ్యపాత్రలు పోషిస్తున్నారు.
ఎప్పటిలాగే ఈ చిత్రానికి కూడా కథ, స్క్రీన్‌ప్లే, సంభాషణలు, సంగీతం, దర్శకత్వం అనే ఐదు ప్రధాన బాధ్యతలను ఎస్వీ కృష్ణారెడ్డి స్వయంగా నిర్వర్తిస్తున్నారు. ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ కార్యక్రమాలు జరుపుకుంటున్న ఈ చిత్రాన్ని త్వరలోనే ప్రేక్షకుల ముందుకు తీసుకువచ్చేందుకు నిర్మాతలు సన్నాహాలు చేస్తున్నారు.

## గ్లామర్ డోస్ పెంచేసిన కృతి సనన్..



సూర్య భగవానుడి భగభగ మంటలకు ప్రజలు అల్లాడిపోతుంటే .. హీరోయిన్లు కూడా ఆ వేడిని మరింత పెంచడానికి సెగలు పుట్టించేలా ఔట్ ఫిట్స్ ధరిస్తూ సోషల్ మీడియా వేదికగా అందాలు ఆరబోస్తున్నారు. ఒకరు కాదు ఇద్దరు కాదు.. ఒకరి తర్వాత ఒకరు.. ఒకరితో ఒకరు పోటీపడుతూ గ్లామర్ విందు వడ్డిస్తూ అభిమానులను ఉక్కిరిబిక్కిరి చేస్తున్నారు . ఇక సోషల్ మీడియా వాడకం ఎప్పుడైతే పెరిగిపోయిందో అటు చిన్న పిల్లల్ని మొదలుకొని పెద్దవాళ్ల వరకు ప్రతి ఒక్కరు మొబైల్ ఫోన్ లేనిదే గడవని రోజులు . అలాంటి ఈ సమయంలో హీరోయిన్స్ కూడా తమ అందాలను ఎరగా వేసి క్యాష్ చేసుకుంటున్నారు అనే వార్తలు ఎప్పటికప్పుడు వ్యక్తం అవుతూనే ఉన్నాయి. ఈ క్రమంలోనే అలా అందాలతో మరింత హీట్ పెంచుతూ బ్లాక్ అవుట్ ఫిట్ లో సెగలు పుట్టించే ప్రయత్నం చేసింది కృతి సనన్. విభిన్నమైన ఫోజులు ఇస్తూ సెగలు పుట్టించేలా ఫోటోలకు పంచుకుంది. బ్లాక్ అవుట్ ఫిట్ లో కృతి షేర్ చేసిన ఈ ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్ గా మారుతున్నాయి. లెదర్ మెటీరియల్ ను తలపించేలా బ్లాక్ డ్రెస్ ధరించిన ఈమె తన అవుట్ ఫిట్ ను మరింత అందంగా మార్చుకుంది. హుందాగా ఫోటోలకు ఫోజులిస్తూ మెస్మరైజ్ చేసింది. మరికొన్ని ఫోటోలలో రొమాంటిక్ గా ఫోజులిస్తూ నెటిజన్స్ ను ఆకట్టుకునే ప్రయత్నం చేసింది. అలా మొత్తానికైతే కృతి తాజాగా షేర్ చేసిన ఈ లేటెస్ట్ ఫోటోషూట్ అభిమానులను విపరీతంగా ఆకట్టుకుంటుంది. ఇండస్ట్రీలోకి రాకముందు పెద్ద పెద్ద కంపెనీల కమర్షియల్ యాడ్స్ లలో నటించిన ఈమె.. తొలిసారి తెలుగులో మహేష్ బాబు హీరోగా వచ్చిన 1: నేనొక్కడినే అనే సినిమాతో సినీ రంగ ప్రవేశం చేసింది. ప్రముఖ డైరెక్టర్ సుకుమార్ దర్శకత్వం వహించిన ఈ సినిమాను 14 రీల్స్ ఎంటర్టైన్మెంట్ పతాకంపై రామ్ ఆచంట, గోపి ఆచంట నిర్మించారు. దేవిశ్రీప్రసాద్ సంగీతాన్ని అందించారు. ఇక ఈ సినిమాతో తెలుగు ప్రేక్షకులను తన అందం , హైట్ తో అందర్నీ ఆకట్టుకున్న కృతి సనన్.. హిందీలో జాకీ ష్రాఫ్ వారసుడు టైగర్ ష్రాఫ్ తో హీరోపంతి సినిమాలో నటించి హిందీ రంగ ప్రవేశం చేసిం.ది ఇక తర్వాత ఆది పురుష్ సినిమాలో సీత పాత్ర పోషించి.. ఇటు తెలుగు ప్రేక్షకులను మరోసారి పలకరించింది కృతి సనన్.




Printed, Published and Owned by RAYINIPATLA KUMARASWAMY, Printed at RAMANI WEB OFFSET PRINTERS, Auto Nagar, Bommakal, Karimnagar, Editor : RAYINIPATLA KUMARASWAMY, MANAPRAJAVAANI BROAD CASTING AND PUBLICATIONS, Ankireddypally, Thanggellapally, Rajanna Sircilla, TELANGANA-505405. RNI NO:TGTEL/25/A5443 Contact No : 9440032006. MAIL ID : Kumaraswamyrayinipatla@gmail.com